మన సమగ్ర
# ప్రజావాణి
RNI NO:TGTEL/25/A5443
తెలుగు డైలీ
MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY



Wanted Reporters
తెలుగు రాష్ట్రాలలో దిగ్విజయంగా నడుపబడుతున్న
ప్రజావాణి దిన పత్రిక మరియు మన ప్రజావాణి NEWS TV చానల్
నందు పనిచేయుటకు జిల్లాలు మరియు మండలాల వారీగా
విలేఖరులు కావలెను
( కొత్తవారికి అవకాశం, అనుభవం కల వారికి ప్రాధాన్యత )
Ph: 9440032006



| రాజన్న సిరిసిల్ల | ఆదివారం | 02.08.2026 | సంపుటి : 01 | సంచిక : 211 | పేజీలు : 12 | వెల : 2/- |
| --- | --- | --- | --- | --- | --- | --- |
| RAJANNA SIRICILLA | SUNDAY | 02.08.2026 | Volume : 01 | Issue : 211 | Pages : 12 | Cost : 2/- |


### భోగాపురం ఎయిర్ పోర్టు.. ఉత్తరాంధ్ర అభివృద్ధికి

# కొత్త రన్‌వే

- స్వర్ణాంధ్ర విజన్-2047 సాకారానికి కీలకమైన రోజు
- నూతన ప్రాజెక్టులు ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తాయి
- చంద్రబాబు విజన్‌తో ఏపి అభివృద్ధిలో పరుగెడుతోంది
- 12 ఏళ్లలో దేశంలో కొత్తగా 166 విమానాశ్రయాలు నిర్మించాం
- విమానం ఎక్కాలన్న పేదల కల సాకారం చేస్తున్నాం
- భోగాపురం ఎయిర్‌పోర్టును ప్రారంభించిన మోడీ
- పలు అభివృద్ధి పనులకు ప్రధాని మోడీ శ్రీకారం






**విజయనగరం,ఆగస్టు 1 :** స్వర్ణాంధ్ర విజన్-2047 సాకారానికి నేడు కీలకమైన రోజు అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. రూ.18 వేల కోట్లతో శనివారం అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తాయని ఆయన చెప్పుకొచ్చారు. భోగాపురం అంతర్జాతీయ విమానా శ్రయాన్ని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కలిసి ప్రధాని మోదీ ప్రారంభించారు. అనంతరం జరిగిన భారీ బహిరంగ సభలో మోదీ మాట్లాడుతూ.. 'ఈ నూతన ప్రాజెక్టులు ఏపీని మరింత ముందుకు తీసుకెళ్తాయ న్నారు. కొత్త ప్రాజెక్టులు ఎయిర్, రోడ్ కనెక్టివిటీని పెంపొందిస్తాయి. సింహాచలం అప్పన్న, పైడితల్లి అమ్మవారికి ప్రణామాలు చేస్తున్నా.

మిగతా2లో...

## నల్ల చెరువు పునరుజ్జీవంలో

# హైడ్రా అహర్నిశలు కృషి

### అత్యుత్తమ పనితీరును ప్రదర్శిస్తోన్న రాష్ట్రం..సీఎం రేవంత్‌రెడ్డి ట్వీట్



**హైదరాబాద్,ఆగస్టు 1 :** ఉప్పల్ నల్ల చెరువు పునరుజ్జీవానికి హైడ్రా అహర్నిశలు శ్రమించిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా హైడ్రా అధికారులకు, సిబ్బందికి ఆయన హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈమేరకు శనివారం ట్వీట్ చేశారు. చెరువుల పునరుజ్జీవంతో రూపురేఖలు మారుతున్న హైదరాబాద్‌ను చూడటం తనకు ఎంతో సంతృప్తినిచ్చిందని పేర్కొన్నారు. క్యూర్ పరిధిని క్యూర్ చేసుకుంటూ... మన చెరువులకు జీవం పోస్తూ... జీవంతో నిండిన భవిష్యత్తును భావి తరాలకు హైడ్రా అంకితం చేస్తోందని తెలిపారు. చెరువులను పరిరక్షించడం అంటే కేవలం నీటి వనరులను కాపాడటం మాత్రమే కాదనీ, భావి తరాల భవిష్యత్తును భద్రపరచడం కూడా అని పేర్కొన్నారు. ప్రతి చెరువును కాపాడుతూ... ప్రజల ఆస్తిని సంరక్షిస్తూ ముందుకు సాగుతామని ఆయన భరోసా ఇచ్చారు. కొత్త శిఖరాలను అధిరోహిస్తున్న తెలంగాణరాష్ట్రంలో తమ పార్టీ

మిగతా2లో...

## గోదావరి జలాలపై తెలంగాణకు నష్టం

- నీళ్లు మళ్లించే ఏపి కుట్రలు వేగమయ్యాయి
- టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆరోపణ



2లో

# సోషల్ మీడియాతో పాత్ర మరువలేనిది

- వాట్సాప్ అంకుల్స్ వర్సెస్ ఇన్‌స్టాగ్రామ్ పిల్లలకు మధ్య పోరాటం..
- బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్



**హైదరాబాద్,ఆగస్టు 1 :** యువతరం కొత్త తరహాలో దిల్లీలో కదం తొక్కిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ప్రధాని మోదీ ఎవరితో పెట్టుకోవద్దో వారితోనే పెట్టుకున్నారని చెప్పారు. వాట్సాప్ అంకుల్స్.. ఇన్‌స్టా పిల్లల్లో ఎవరు గెలిచారో చూశాం. అర్ధరాత్రి ప్రధాని మోదీ ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో పోస్టు చేశారు. సోషల్ మీడియా లేకపోతే జవాబుదారీతనం వచ్చేది కాదు. వచ్చే ఎన్నికల్లో 50 శాతంపైగా జెన్‌జీలు ఓట్లు వేయబోతున్నారు. 18 నుంచి 24 ఏళ్ల మధ్య పిల్లలు పేపర్లు, టీవీలు

మిగతా2లో...



# ధరణి అక్రమాలపై ఉక్కుపాదం

- అక్రమాల బట్టబయలుకు ఫాస్ట్‌ట్రాక్ విచారణ
- కేంద్రం నిధులు ఇవ్వకపోయినా ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లిస్తాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,ఆగస్టు 1 :** ధరణి అక్రమాలపై ఉక్కుపాదం మోపుతున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ధరణి నుంచి భూభారతి వరకు లావాదేవీలపై విచారణ జరుపుతున్నట్లు

మిగతా2లో...

### ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ తెలంగాణ

# రాష్ట్రానికే గర్వకారణం

- గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఉత్తమ్ పర్యటన
- పూడికతీత పనులను అధ్యయనం చేస్తున్నట్లు వెల్లడి



**హైదరాబాద్,ఆగస్టు 1 :** తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ (ఎస్సారెస్పీ) ప్రాజెక్టును సందర్శించి, గోదావరి పరివాహక ప్రాంతాల్లోని ప్రాజెక్టుల పరిస్థితులను సమీక్షించారు. ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణమని, సుమారు 56 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ ప్రాజెక్ట్ ఆయకట్టు రైతులకు జీవనాడిగా నిలిచిందని ఆయన పేర్కొన్నారు.ఎస్సారెస్పీ ప్రాజెక్ట్‌లో పూడిక వల్ల నీటి నిల్వ సామర్థ్యం తగ్గుతుండడాన్ని గుర్తించి, ప్రాజెక్ట్ పూడికతీతకు సంబంధించి ప్రత్యేక

మిగతా2లో...

## భద్రాచలం వద్ద నిలకడగా గోదావరి

- 56 అడుగులకు చేరిన నీటిమట్టం
- భద్రాచలం చుట్టుపక్కల చేరిన వరదనీరు
- అధికారులను అప్రమత్తం చేసిన మంత్రి తుమ్మల



2లో

### ఒక్కరోజులో రెండు లక్షలు దాటిన

# మీసేవ లావాదేవీలు

- తొలిసారి రికార్డు స్థాయిలో మీసేవ కార్యకలాపాలు
- దేశంలోనే నెంబర్ వన్‌గా మీసేవ ఆన్‌లైన్ ప్లాట్ ఫార్మ్
- మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**హైదరాబాద్,ఆగస్టు 1 :** ప్రభుత్వ సేవలు, లావాదేవీలను ఆలనైన్ లో ఒకే వేదిక మీద అందిస్తోన్న మీసేవ మరొక రికార్డును నమోదు చేసింది. శుక్రవారం ఒక్క రోజే 2,20,172 లావాదేవీలు నమోదు అయ్యాయి. ఇలా ఒకే రోజు రికార్డు స్థాయిలో మీసేవ కార్యకలాపాలు జరిగాయని ఐటిశాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు వెల్లడించారు. మీసేవ డిజిటల్ ఎ÷-లాట్ ఫామ్ ను మరింతగా అభివృద్ధి చేయటం, సేవలను విస్తృత పరచటం, ఆమేరకు ప్రజల వాడకాన్ని ప్రోత్సహించటంలో ప్రజాప్రభుత్వం చొరవచూపిస్తోంది. దీంతో కొత్త రికార్డులు నమోదవుతున్నాయి. రాష్ట్ర పౌరులకు వేగంగా, పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలను అందించేందుకు

మిగతా2లో...




# రెచ్చగొట్టే వ్యాఖ్యలు, క్రైం బిల్లుపై సెలక్ట్ కమిటీ చర్చ

### విద్వేషపూరిత ప్రసంగాలపై అసెంబ్లీలో బిల్లు: పొన్నం

**హైదరాబాద్,ఆగస్టు 1 :** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఛాంబర్లో సెలక్ట్ కమిటీ సమావేశం శనివారం జరిగింది. సెలక్ట్ కమిటీ చైర్మన్ మంత్రి పొన్నం ప్రభాకర్ అధ్యక్షతన ఈ భేటీ నిర్వహించారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. రెచ్చగొట్టే వ్యాఖ్యలు, క్రైం బిల్లుపై సెలక్ట్ కమిటీ చర్చించింది.

మిగతా2లో...

# భోగాపురం ఎయిర్ పోర్టు.. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త రన్‌వే

(మొదటి పేజీ తరువాయి)

13 వేల మంది గిరిజన మహిళల నృత్యం అద్భుతంగా ఉంది. అభివృద్ధితోపాటు థింసా నృత్యంలోనూ సరికొత్త చరిత్ర సృష్టించారు. ఇది చంద్రబాబు విజన్‌కు మరో సాక్ష్యం' అని పేర్కొన్నారు. విమానాశ్రయాన్ని ప్రారంభించి జాతికి అంకితం చేశారు. గిరిజన సంప్రదాయ నృత్యం థింసాను చూసి మధురానుభూతికి లోనయ్యా. అభివృద్ధిలో రికార్డులతో పాటు థింసా నృత్యం కూడా రికార్డు సృష్టించింది. ఒకేసారి 13వేల మంది గిరిజన మహిళల నృత్యం నిజంగా అద్భుతం. చంద్రబాబు విజన్‌కు హృదయపూర్వక అభినందనలు. భోగాపురం ఎయిర్ పోర్టు.. ఉత్తరాంధ్ర అభివృద్ధికి కొత్త రన్‌వేగా పనిచేస్తుంది. ఈ ఎయిర్‌పోర్టు.. ఆంధ్రా యువత ఉజ్వల భవిష్యత్తుకు కొత్త లాంచ్‌పాడ్‌లా పనిచేస్తుంది. గతంలో ఎక్కడ విమానాశ్రయం నిర్మించినా ఒక్క కుటుంబం పేర్లే ఉండేవి. అయోధ్యలో ఎయిర్‌పోర్టుకు వాల్మీకి పేరు, పంజాబ్‌లో సంత్ రవిదాస్ పేరు పెట్టాం. భోగాపురం ఎయిర్‌పోర్టుకు అల్లూరి సీతారామరాజు పేరు పెట్టాం. 2014కు ముందు మన దేశంలో 74 విమానాశ్రయాలే ఉండేవి. మేం వచ్చాక 12 ఏళ్లలో 166 విమానాశ్రయాలు వచ్చాయి. సామాన్యులకు కూడా విమాన ప్రయాణాన్ని చేరువ చేశాం. విమానం ఎక్కాలన్న పేద, మధ్యతరగతి కలలు సాకారం చేశాం. తమ ప్రాంతం నుంచే విమానం ఎక్కేలా కొత్త అనుభూతి తీసుకొస్తు?న్నాం. ఉడాన్ ద్వారా దేశ విమానయానరంగంలో పెనుమార్పులు వచ్చాయి.దేశంలో బ్లూ ఎకానమీ అభివృద్ధి చేస్తున్నాం. విశాఖపట్నం నుంచి కృష్ణపట్నం వరకు పాత పోర్టులు అభివృద్ధి చేస్తున్నాం. మూలపేట,



రామాయపట్నంలో కొత్త పోర్టులు నిర్మిస్తున్నాం. పోర్టుల అభివృద్ధితో పాటు హైవే ఎక్స్‌ప్రెస్‌లు సరికొత్త వేగాన్ని అందిస్తున్నాయి. ఏపీలో రూ.లక్ష కోట్ల విలువైన రైల్వే ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. ఈ రాష్ట్ర ప్రజలు ఎప్పుడూ భవిష్యత్తు వైపు చూస్తారు. సాఫ్ట్‌వేర్, ఐటీ సెక్టార్‌లో తెలుగువాళ్లకు మంచి పేరుంది. దేశ, విదేశాల్లో తెలుగువాళ్లు తమ సత్తా చాటుతున్నారు. ప్రతిభావం తులైన యువత సామర్థ్యం దేశానికి ఉపయోగపడాలి. చంద్రబాబు సారథ్యంలో మ్యానుఫ్యాక్చరింగ్ హబ్‌గా ఏపీ మారుతోంది. ప్రపంచంలో అనేక ప్రముఖ కంపెనీల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయి. ఏపీలో గ్రోత్ ఎకో సిస్టం నిర్మిస్తున్నాం. సెమీకండక్టర్, డేటా సెంటర్ రంగాల్లో వేగంగా పనులు జరుగుతున్నాయి. కేంద్రం.. నక్కపల్లిలో భారీ ఫార్మా కంపెనీ నిర్మిస్తోంది. డబుల్ ఇంజిన్ సర్కార్ వల్లే డబుల్ స్పీడ్‌తో ఏపీ అభివృద్ధి' అని మోదీ తెలిపారు. అనంతరం పలు ప్రాజెక్టులకు ప్రధాని శ్రీకారం చుట్టారు. రూ.17,912 కోట్ల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ వర్చువల్‌గా ప్రారంభించారు. రూ.4,727 కోట్లతో భోగాపురం ఎయిర్‌పోర్ట్ నిర్మించారు. విశాఖపట్నం తర్లువాడలో సెమీకండక్టర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. సెమీకండక్టర్ ప్యాకేజింగ్, టెస్టింగ్ యూనిట్ తొలిదశకు శ్రీకారం చుట్టారు. రూ.468 కోట్ల వ్యయంతో సెమీకండక్టర్ ప్రాజెక్టును ప్రారంభిం చారు. కర్నూలు జిల్లాలో 4 రెన్యువబుల్ ఎనర్జీ జోన్ ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టుకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. రూ.5,550 కోట్ల వ్యయంతో పవర్‌గ్రిడ్ ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. కర్నూలు విండ్, సోలార్ ఎనర్జీ జోన్ ట్రాన్స్‌మిషన్ వ్యవస్థ ప్రారంభించారు. రూ.3,547 కోట్ల వ్యయంతో కర్నూలు ట్రాన్స్‌మిషన్ ప్రాజెక్టు, అనంతపురం, కర్నూలులో రూ.823 కోట్ల వ్యయంతో.. చేపట్టిన సోలార్ ఎనర్జీ జోన్ ట్రాన్స్‌మిషన్ పథకం ప్రారంభిం చారు. రూ.27 కోట్లతో పెంచల కోన- ఎర్రపాడు హైలె వల్ బ్రిడ్జికి శంకుస్థాపన చేశారు. రూ.763 కోట్లతో ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్యాకేజీ-4, రూ.933 కోట్లతో ఖమ్మం-దేవరపల్లి గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్యాకేజీ-5 ప్రారంభించారు. రూ.160 కోట్లతో తాడిపత్రి 4 లేన్ బైపాస్ నిర్మాణానికి ప్రధాని మోదీ శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ నజీర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్రమంత్రులు, రాష్ట్రమంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

# ధరణి అక్రమాలపై ఉక్కుపాదం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. పేదల భూములను కాజేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. నిషేధిత జాబితాలో కొత్తగా అంగుళం భూమి కూడా చేర్చలేదన్నారు. మరోవైపు భూముల ధరల సవరణతో రిజిస్ట్రేషన్ల ఆదాయం 20శాతం వరకు పెరిగిందని పొంగులేటి తెలిపారు. సచివాలయంలో ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. ధరణి పోర్టల్‌ను అడ్డుపెట్టుకుని పేదల భూములు, ప్రభుత్వ భూములను అక్రమంగా కాజేసిన వారిపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతుందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ధరణి నుంచి భూభారతి వరకు జరిగిన ప్రతి భూ లావాదేవీని ఫాస్ట్‌ట్రాక్ విధానంలో విచారిస్తున్నామని, అక్రమాలకు పాల్పడిన వారెవరైనా చట్టం ముందు నిలబెట్టడం ఖాయమని హెచ్చరించారు. ధరణి పోర్టల్‌ను అడ్డుగా చేసుకుని భారీ స్థాయిలో భూ అక్రమాలు, అక్రమ మ్యుటేషన్లు, ప్రభుత్వ భూముల బదిలీలు జరిగాయని అన్నారు. ప్రస్తుతం ప్రతి వ్యవహారాన్ని ఆధారాలతో సహా పరిశీలిస్తున్నామని, నిజాలను ప్రజల ముందుంచుతామని తెలిపారు. అంతేగాక ఎవరి హయాంలో ఎంత భూమి నిషేధిత జాబితాలో చేరిందో తేలుస్తామన్నారు. తాము అధికారంలోకి వచ్చినప్పుడు నిషేధిత జాబితాలో ఎంత భూమి ఉంది? ఆ భూములను ఎవరు, ఎప్పుడు, ఏ కారణాలతో చేర్చారు? తర్వాత ఎందుకు తొలగించారు? అనే ప్రతి అంశంపై సమగ్ర విచారణ జరుగుతోందన్నారు. ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను కూడా అదే స్థాయిలో పరిశీలిస్తున్నామని స్పష్టం చేశారు.కొత్తగా ఒక్క సెంటు భూమి కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదు. ప్రస్తుత ప్రభుత్వం కొత్తగా అంగుళం భూమిని కూడా నిషేధిత జాబితాలో చేర్చలేదని మంత్రి స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు ధరణి పోర్టల్‌లో ఉన్న జాబితానే కోర్టుకు సమర్పించామని, వివాదాలు లేని ప్రైవేట్ ఆస్తులు లేదా ప్లాట్లను ప్రభుత్వం నిషేధిత జాబితాలో చేర్చిందన్న ప్రచారం పూర్తిగా అసత్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ప్రభుత్వం రీసర్వే చేపట్టిందని తెలిపారు. ఇప్పటికే 276 గ్రామాల్లో సర్వే పూర్తైందని, ప్రతి సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలో ప్రత్యేక భూధార్ నంబర్ కేటాయిస్తామని చెప్పారు. ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, కేవలం రెండు శాతం మాత్రమే అభ్యంతరాలు వచ్చాయని వివరించారు. రాష్ట్రంలో సుమారు 85 వేల ఎకరాల అసైన్డ్ భూములు ఉన్నాయని, వాటి విషయంలో సమగ్ర విధాన నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అన్ని కోణాల్లో ప్రభుత్వం చర్చిస్తోందని తెలిపారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండదని, ఎవరికీ అనుకూలంగా లేదా వ్యతిరేకంగా వ్యవహరించే ప్రశ్నే లేదని మంత్రి స్పష్టం చేశారు. నిబంధనల ప్రకారమే ప్రతి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. క్యూర్ పరిధిలో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ టవర్స్‌ను చూసి బీఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేక విమర్శలు చేస్తున్నారని మంత్రి విమర్శించారు. కొల్లూరులో గత ప్రభుత్వం నిర్మించిన 2బీహెచ్‌కే ఇళ్లలో వర్షం వస్తే నీళ్లు కారుతున్నాయని మీడియా దృష్టికి వచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ, అది గత ప్రభుత్వ నాణ్యతకు నిదర్శనమని ఎద్దేవా చేశారు. అయినప్పటికీ ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఆ ఇళ్లను కూడా మరమ్మతులు చేయిస్తామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లకు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోయినా, లబ్దిదారులు ఇబ్బంది పడకుండా రాష్ట్ర ప్రభుత్వమే ÷నైల్ బిల్లులు చెల్లిస్తుందని మంత్రి ప్రకటించారు. భూముల మార్కెట్ విలువల సవరణ తర్వాత ప్రభుత్వం అంచనా వేసిన దానికంటే 10 నుంచి 20 శాతం వరకు అధిక ఆదాయం వచ్చిందని మంత్రి తెలిపారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్స్ శాఖ ఆదాయం కూడా గణనీయంగా పెరిగిందన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు వార్షిక ఆదాయం సుమారు రూ.13 వేల కోట్లు ఉండగా, గత ఏడాది అది రూ.15 వేల కోట్లకు చేరిందని, ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.18 వేల కోట్లకు చేరుకునే అవకాశం ఉందని వెల్లడించారు. రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ల సంఖ్య కూడా గణనీయంగా పెరిగిందని మంత్రి పొంగులేటి తెలిపారు.

## భద్రాచలం వద్ద నిలకడగా గోదావరి

**భద్రాద్రి కొత్తగూడెం,ఆగస్టు 1** భద్రాచలం వద్ద గోదావరి ప్రవాహం నిలకడగా ఉంది. శనివారం ఉదయం 11 గంటల నుంచి 56 అడుగుల వద్ద నిలకడగా ప్రవహిస్తోంది. నీటిమట్టం పెరగడంతో అధికారులు మూడో ప్రమాద హెచ్చరికను కొనసాగిస్తున్నారు. నీటిమట్టం స్వల్పంగా తగ్గే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మరోవైపు భద్రాచలం చుట్టుపక్కల ప్రాంతాల్లోని రహదారుల పైకి వరద నీరు చేరాయి. దీంతో భద్రాచలం నుంచి దుమ్ముగూడెం, చర్ల, వాజేడు, వెంకటాపురం, వి.ఆర్ పురం, వేలేరుపాడు మండలాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదలతో భద్రాద్రి కొత్తగూడెం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చింది. గోదావరి నీటిమట్టం 55.90 అడుగులకు చేరింది. దాదాపు 15,84,657 క్యూసెక్కుల వరద ప్రవాహం కొనసాగుతోంది. ప్రస్తుతం గోదావరి వద్ద మూడో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. మరోవైపు భద్రాచలం గోదావరి వరదలపై జిల్లా కలెక్టర్, ఎస్పీతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఫోన్‌లో మాట్లాడారు. రెవెన్యూ, పోలీసు యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. భద్రాచలంలోకి వరద నీరు రాకుండా చర్యలు వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. గోదావరి వరదలపై ఉన్నతాధికారుల తో ఎప్పటికప్పుడు పరిస్థితిని మంత్రి సమీక్షించారు. గోదావరి పరివాహక ప్రాంత ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా అన్ని చర్యలు చేపట్టాలని అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. ఇకపోతే భద్రాచలం వద్ద గోదావరి ఉగ్రరూపం దాల్చి, రెండు రోజుల వ్యవధిలోనే సుమారు 50 అడుగులు దాటి ఉధృతంగా ప్రవహిస్తోంది. శుక్రవారం అర్ధరాత్రి 53 అడుగులకు చేరిన గోదావరి నీటిమట్టం శనివారం ఉదయానికి 55.1 అడుగులకు పెరిగింది. దీంతో అధికారులు మూడో ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న జిల్లా యంత్రాంగం అప్రమత్తమై సహాయక చర్యలను వేగవంతం చేయాలని ఆదేశించింది. జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్ వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించి, లోతట్టు ప్రాంతాల ప్రజలను వెంటనే సురక్షిత పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. భద్రాచలం-వెంకటాపురం మార్గంలో రహదారిపైకి వరద నీరు చేరింది. దీంతో భద్రాద్రి ఏజెన్సీలోని వివిధ గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

# ఒక్కరోజులో రెండు లక్షలు దాటిన మీసేవ లావాదేవీలు

(మొదటి పేజీ తరువాయి)

మీసేవ వేదికను ప్రభుత్వం నిరంతరం బలోపేతం చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఒక్క రోజులో రికార్డు స్థాయిలో ఎలాంటి అవాంతరాలు లేని లావాదేవీల ద్వారా దేశంలోనే నెంబర్ వన్ గవర్నమెంట్ ఆ÷-లనైన్ ఎ÷-లాట్ ఫార్మ్ గా మీ సేవ నిలిచిందని మంత్రి అన్నారు. రోజు సరాసరి 70 నుంచి 80 వేల కార్యకలాపాలు మీసేవ ద్వారా నమోదవుతాయి. శుక్రవారం ఒకే రోజులో 2.20 లక్షలకు పైగా లావాదేవీలు నమోదయ్యాయి. వీటిల్లో ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన ఫ్యామిలీ కార్డు, రవాణాశాఖ, ఆదాయ ధృవీకరణ పత్రాల అప్లికేషన్లు మొదటి మూడు స్థానాల్లో నిలిచాయి. ఘనత తెలంగాణ ప్రభుత్వ డిజిటల్ సేవల వ్యవస్థపై ప్రజల్లో నెలకొన్న విశ్వాసానికి నిదర్శనంగా నిలిచిందని మంత్రి ప్రకటించారు. పనితీరును మెరుగుపరచడం, సేవల లభ్యతను విస్తరించడం, కొత్త పౌర సేవలను అందుబాటులోకి తీసుకురావడం, సాంకేతిక, మౌలిక వసతులను బలోపేతం చేయడం లాంటి చర్యల ఫలితంగానే ఈ మైలురాయి సాధ్యమైందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మీసేవ కేంద్రాల ద్వారా ఎలాంటి అంతరాయం లేకుండా ప్రజలకు సేవలను అందించడంలో విశేష కృషి చేసిన నిర్వాహకులు, సాంకేతిక బృందాలను మంత్రి అభినందించారు. మీసేవ ద్వారా ప్రస్తుతం ఫ్యామిలీ కార్డు, ఆదాయ, కుల, నివాస ధ్రువపత్రాలు, వివిధ రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ యుటిలిటీ చెల్లింపులు, అలాగే పలు ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సేవలు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మీసేవ కేంద్రాల్లో డిజిటల్ వేదికల ద్వారా ప్రజలకు సులభంగా అందుబాటులో ఉన్నాయి. అవసరాలకు అనుగుణంగా మరిన్ని సేవలను మీసేవలో చేర్చడం, ఆధునిక సాంకేతికతను వినియోగించడం, సేవల నాణ్యత, వేగం, పారదర్శకతను మరింత మెరుగుపరచడం ద్వారా ప్రజలకు అత్యుత్తమ సేవలను అందించేందుకు కట్టుబడి ఉన్నామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

## నల్ల చెరువు పునరుజ్జీవంలో హైడ్రా అహర్నిశలు కృషి

(మొదటి పేజీ తరువాయి)

అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణ కొత్త శిఖరాలను అధిరోహిస్తూ సరికొత్త విజయాలను సాధిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే అత్యుత్తమ పని తీరును ప్రదర్శిస్తోందని ట్వీట్ ద్వారా తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26)లో తలసరి ఆదాయం రూ. 4,18,931గా నమోదయ్యిందనీ, ఇది గతేడాది రూ. 3,80,031గా ఉందని గుర్తు చేశారు. ఒకే సంవత్సరంలో తాము 10.23 శాతం వృద్ధిని సాధించామనీ, ఇది రూ. 38,900 పెరుగుదల అని తెలిపారు. కఠోర శ్రమ, ఆర్థిక వృద్ధిపై దృష్టి, పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, అన్ని రంగాలలో సమతుల్య అభివృద్ధి, తాత్కాలిక విధానాల నుంచి విధాన ఆధారిత పాలనకు మారడం, శ్రద్ధతో కూడిన పని, నిరంతర సమీక్షలు, వివరాలపై శ్రద్ధ, భాగస్వాములతో నిరంతరం సంప్రదింపులు చేయడం ద్వారా ఇది సాధ్యమైందని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం... గత దశాబ్దకాలపు వైఫల్య పాలనను, నిరాశావాద వాతావరణాన్ని తిప్పికొట్టి, ప్రతి పౌరునిలో ఆశావాదాన్ని, నమ్మకాన్ని నింపిందని వివరించారు. తమ విజయానికి మహిళలు, రైతులు, యువత అతిపెద్ద లబ్దిదారులని తెలిపారు. రాబోయే కాలంలో రాష్ట్రం మరింత గొప్ప విజయాలను సాధిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## గోదావరి జలాలపై తెలంగాణకు నష్టం

**హైదరాబాద్,ఆగస్టు 1 :** గోదావరి జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెలంగాణ హక్కులను దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తోందని టీఆర్ఎస్ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఆరోపించారు. రాష్ట్ర విభజన తర్వాత గోదావరి జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన వాటాను అడ్డుకునేలా ఎత్తుగడలు వేస్తోందని విమర్శించారు. తమకు అనుకూలంగా వ్యవహరిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మద్దతుతో గోదావరి జలాలను మళ్లించే కుట్రలు వేగవంతమయ్యాయని ఆరోపించారు. బచావత్ ట్రిబ్యునల్ కేటాయింపులను ప్రశ్నిస్తూ ఫిర్యాదులు చేయడం ద్వారా గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (జీఆర్ఎంబీ) కూడా ఆంధ్రప్రదేశ్ వైఖరికి అనుగుణంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. గోదావరి నదిలో తెలంగాణకు 964 టీఎంసీల జలాలపై హక్కు ఉందని, ట్రిబ్యునల్ రక్షణ కలిగిన కేటాయింపులు చెల్లవని పేర్కొంటూ తెలంగాణ ప్రాజెక్టులకు కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ కోరడం తెలంగాణ హక్కులను కాలరాయడమేనని కవిత అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికైనా స్పందించి గోదావరి జలాల విషయంలో ఆంధ్రప్రదేశ్ చేస్తున్న ప్రయత్నాలకు మద్దతు ఇవ్వకుండా, తెలంగాణ ప్రజల హక్కులను పరిరక్షించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే తెలంగాణ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు.

## సోషల్ మీడియాతో పాత్ర మరువలేనిది

(మొదటి పేజీ తరువాయి)

చూడటం లేదు. నేటి యువత న్యూస్‌ను రీల్స్ రూపంలో చూస్తోందని కేటీఆర్ అన్నారు.తెలంగాణలోనే ఎన్నో సందర్భాల్లో వార్తను వార్తలా రాయలేని పరిస్థితి లేదా..? ఒక అమ్మాయి మీద లైంగిక దాడి జరిగింది.. కేంద్ర మంత్రి కుమారుడు ఈ దుర్మార్గమైన పని చేశాడని ఆ అమ్మాయి తల్లీదండ్రులు వచ్చి ఫిర్యాదు చేస్తే వారం రోజులు ఏ మీడియా రిపోర్ట్ చేసింది..? సోషల్ మీడియానే లేకపోతే ఆ అమ్మాయికి న్యాయం జరిగే పరిస్థితి ఉందా..? అని కేటీఆర్ ప్రశ్నించారు. నవతెలంగాణ దినపత్రిక 11వ వార్షికోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లో బాగ్ లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహిస్తున్న సెమినార్‌లో 'రాజ్యాంగం ? ప్రజాస్వామ్యం ? పత్రికా స్వేచ్ఛ' అంశంపై కేటీఆర్ ప్రసంగించారు. లగచర్లలో గిరిజనుల మీద అకృత్యాలు జరిగితే ఏ మీడియా రాసింది.. నేను ఈ మాట అంటున్నందుకు దయచేసి ఎవరూ ఏం అనుకోవద్దు.. వాస్తవాలు చెబితే చేదుగానే ఉంటాయి. ఈ రోజున్న పరిస్థితుల్లో డైరెక్టుగా శాసనసభలో, బయట ప్రభుత్వంలో ఉన్న పెద్దలు జర్నలిస్టుల పట్ల అసహనం వ్యక్తం చేస్తే కూడా ఏ మీడియా ప్రశ్నించింది.. ? హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూమి విషయంలో విద్యార్థులు కదం తొక్కే దాకా ఏ మీడియా రాసింది..?ఎక్కడుంది పరిశోధనాత్మక జర్నలిజం.. ఉందా..? నేను ఈ మాట అంటే మీలో చాలా మందికి మళ్లీ నాలో అహంకారం కనబడొచ్చు. నేను ఉన్నది ఉన్నట్టుగా అడుగుతున్నా.. ఉన్నదా రాసే పరిస్థితి.. చెప్పే పరిస్థితి ఉన్నదా..? అందరి ముందటే అడుగుతున్నా స్వేచ్ఛగా, నిర్భీతిగా పరిశోధనాత్మక కథనాలు వస్తున్నాయా..? వాస్తవాలు చెబితే నచ్చవన్నారు.

## ఎస్సారెస్పీ ప్రాజెక్ట్ తెలంగాణ రాష్ట్రానికే గర్వకారణం

(మొదటి పేజీ తరువాయి)

ప్రణాళికలను సిద్ధం చేస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాబోయే రెండు రోజుల్లో ప్రాజెక్ట్ నుండి సాగునీటి విడుదలపై స్పష్టమైన ప్రకటన చేస్తామన్నారు. అయితే, గత సంవత్సరంతో పోలిస్తే ప్రస్తుతం ప్రాజెక్ట్‌లో నీటి నిల్వలు కొంత తక్కువగా ఉన్నాయని, ఈ పరిస్థితిని రైతులు గమనించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలలో నీరు నింపకపోవడంపై బీఆర్ఎస్ పార్టీ కావాలనే తప్పుడు ప్రచారం చేస్తోందని మంత్రి మండిపడ్డారు. సాంకేతిక లోపాలు, డిజైన్ వైఫల్యాల వల్ల దెబ్బతిన్న ఈ మూడు ప్రాజెక్టుల పునరుద్ధరణ విషయంలో తమ ప్రభుత్వం తీసుకుంటున్న శాస్త్రీయ చర్యలను సెంట్రల్ వాటర్ కమిషన్ కూడా ఏకీభవించిందని వివరించారు. ఈ మూడు బ్యారేజీల పునరుద్ధరణకు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి కట్టుబడి ఉందన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్ట్‌ను నిర్మించింది కాంగ్రెస్ ప్రభుత్వమని, అది ప్రాణహిత-చేవెళ్ల పథకంలో భాగమని స్పష్టం చేసిన మంత్రి.. దాన్ని కూడా తామే కట్టినట్లు బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేసుకుంటోందని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన డ్యాములు 60 ఏళ్లు పూర్తయినా ఇప్పటికీ చెక్కుచెదరకుండా ఉన్నాయని, కానీ బీఆర్ఎస్ నిర్మించిన ప్రాజెక్టులు మాత్రం కొద్ది ఏళ్లకే ధ్వంసం అయ్యాయని ఎద్దేవా చేశారు. కేవలం ఉమ్మడి నిజామాబాద్ జిల్లానే కాకుండా దక్షిణ తెలంగాణ సాగునీటి పరిస్థితులను కూడా ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిశితంగా పరిశీలిస్తోందని మంత్రి వెల్లడించారు. ప్రస్తుతం నాగార్జున సాగర్‌కు కూడా ఎగువ నుండి నీళ్లు వచ్చే పరిస్థితులు కనిపిస్తున్నాయని, రైతాంగానికి సాగునీటి కొరత లేకుండా చూసేందుకు ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటోందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

## రెచ్చగొట్టే వ్యాఖ్యలు, క్రైం బిల్లుపై సెలక్ట్ కమిటీ చర్చ

(మొదటి పేజీ తరువాయి)

అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ముగిసేలోపు ఓ నివేదికను సమర్పించే దిశగా ఈ కమిటీ కార్యాచరణ రూపొందించనుంది. ఈ సమావేశంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, కమిటీ సభ్యులు దానం నాగేందర్, మధుసూదన్ రెడ్డి, యశస్విని రెడ్డి, కవ్వంపల్లి సత్యనారాయణ, కోవా లక్ష్మి, కూనంనేని సాంబశివరావు, మాణిక్ రావు పాల్గొన్నారు. మరోసారి హేట్ బిల్, స్పీచ్ బిల్లు కాపీలను సభ్యులందరికీ చైర్మన్ పొన్నం ప్రభాకర్ ఇచ్చారు. అనంతరం మంత్రి పొన్నం మీడియాతో మాట్లాడారు. వారం రోజుల్లో మరోసారి తమ కమిటీ సమావేశం కానుందని తెలిపారు. వచ్చే సమావేశంలో సభ్యులందరీ నుంచి సూచనలను తీసుకుంటామని చెప్పుకొచ్చారు. అసెంబ్లీలో విద్వేషపూరిత ప్రసంగాల నిరోధానికి చట్టం తీసుకువస్తామని స్పష్టం చేశారు. శాసనసభలో విద్వేషపూరిత ప్రసంగాలు చేయకుండా తమ కమిటీ నివేదిక సిద్ధం చేస్తుందని తెలిపారు. ఆయా రాజకీయ పార్టీలతో పాటు సమాజంలో పేరొందిన వారి సలహాలు తీసుకుంటామని అన్నారు. వ్యక్తుల గౌరవం కాపాడే విధంగా తమ కమిటీ నివేదిక ఉంటుందని వివరించారు. భావప్రకటన స్వేచ్ఛకు భంగం కలిగించబోమని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## ఎన్టీఆర్ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పాల్గొన్న తెలుగుదేశం పార్టీ మండల కోశాధికారి ట్రెజరర్ సోమక సత్యనారాయణ బూతు ఇన్చార్జి మునిగేళ్ల కృష్ణ





**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఆగస్టు. 1.** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం కూనవరం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచన మేరకు రంపచోడవరం ఎమ్మెల్యే రాష్ట్ర ఎస్టి సంక్షేమ చైర్పర్సన్ మిరియాల శిరీష దేని ఆదేశాల మేరకు ఈరోజు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి ( ట్రెజరర్) సోమక సత్యనారాయణ బూతు ఇన్చార్జి మునిగేళ్ల కృష్ణ సచివాలయం సిబ్బందితో ఇవ్వటం జరిగింది

## నర్సింగ్ ఆఫీసర్ ల సస్పెన్షన్ ఎత్తివేయాలి



**ప్రజావాణి 1ఆగష్టు 2026** హన్మకొండ జిల్లా కమలాపురం మండల్ నర్సింగ్ ఆఫీసర్ సస్పెన్షన్ ఎత్తివేయాలి లేకుంటే విధులను బహిష్కరిస్తాం సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ దుర్గ లోకేశ్వరి బన్సువాడ ఏరియా ఆసుపత్రిలో కొద్దిరోజుల క్రితం ఇటీవల ఐదుగురు బాలింతలు అస్తవ్యస్తకు గురైన విషయంలో నర్సింగ్ ఆఫీసర్ లను నేరుగా సస్పెన్షన్ చేయడం దుర్మార్గమని సీనియర్ నర్సింగ్ ఆఫీసర్ దుర్గా లోకేశ్వరి అన్నారు శనివారం కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి ముందు నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు నిరసన తెలుపుతున్న నరసింగ్ ఆఫీసర్ లకు సూపర్డెంట్ డాక్టర్ చందు నాయక్ సంపూర్ణ మద్దతు తెలియజేశారు ఈ సందర్భంగా దుర్గ లోకేశ్వరి మాట్లాడుతూ బాలింతల కేసు విషయంలో నర్సింగ్ ఆఫీసర్లను సస్పెండ్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు సిబ్బంది వల్ల ఏదైనా తప్పు జరిగితే ముందుగా మేమే ఇవ్వాలి గాని సస్పెండ్ చేయడం ఏంటని ప్రశ్నించారు ఇలాంటి చర్యలతో నర్సింగ్ వృత్తికి రావాలంటేనే భయపడే పరిస్థితి నీ ఉన్నతాధికారులు తీసుకు వస్తున్నరనియు ఆగ్రహం వ్యక్తం చేశారు సస్పెన్షన్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని లేదంటే దశలవారీగా ఉద్యమాన్ని ఉధ్రుక్తం చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో వైద్యులు రవి స్వప్న ప్రణీత స్నేహ వరుణ్ మాధవ్ లావణ్య నర్సింగ్ ఆఫీసర్లు సప్నా శివ అనిత కుమారి కళ్యాణి రజిత ఫార్మాసిస్ట్ సుచిత్ర జూనియర్ అసిస్టెంట్ శివ కార్తీక్ ల్యాబ్ టెక్నీషియన్ రాజేందర్ సానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## కమలాపూర్ ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి ఎంపీడీవో



**ప్రజావాణి 1ఆగష్టు 2026** హన్మకొండ జిల్లా కమలాపురం మండలం ప్రజల భాగస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి చెందుతాయని ఎంపీడీవో గుండేపు బాబు అన్నారు స్వచ్ఛ కమలాపూర్ లక్ష్యంగా జీపి పాలకవర్గం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో ఊరి కోసం ఒక్కరోజు శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు చెత్తా చెదారం పిచ్చి మొక్కలను తొలగించి ఆసుపత్రి పరిసరాలు శుభ్రం చేసి మొక్కలను నాటారు సర్పంచ్ పబ్బు సతీష్ వైద్యాధికారులు డాక్టర్ చందు నాయక్ డాక్టర్ నాగరాజు మరియు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## నా ఇంటికి సహాయం చేయండి




**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** మంథని మండలం దుబ్బ పల్లి గ్రామానికి చెందిన గుమ్మడి హేమంత్ కుమార్ మాట్లాడుతూ మొన్న కురిసిన వర్షాల కారణంగా నా ఇంటి పైకప్పు పె శీకలు ఊడిపోయి వాసాలు తడిసి వి రిగిపోయేలా ఉన్నాయి నేను ఇప్పుడు ఇల్లు కట్టుకునే పరిస్థితిలో లేను నాకు మంత్రి శ్రీధర్ బాబు నా ఇంటి కోసం సహాయం చేయగలరని వేడుకుంటున్నాను

## కంచర్ల గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణానికి శ్రీకారం

- భూగర్భ జలాలు పెంచేందుకే ఇంకుడు గుంతల నిర్మాణం
- సర్పంచ్ సామల్ల దేవరాజ్




**వీర్నపల్లి ఆగస్టు 01 ప్రజావాణి:**కంచర్ల గ్రామం లో ఇంకుడు గుంతల పనులు ప్రారంభమ య్యాయని గ్రామ సర్పంచ్ సామల్ల దేవరాజ్ అన్నారు వర్షపు నీటిని వృథా చేయకుండా భూమిలోకి ఇంకించడం ఈ పథకం లక్ష్యమాని మొదటి దశలో గ్రామంలో 20 ఇంకుడు గుంతలు నిర్మించనున్నాట్టు తెలియ జేశారు గ్రామం లోనీ ప్రధాన కూడళ్లు, పాఠశాలలు, గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గుంతలు ఏర్పాటు చేయనున్నామాని అన్నారు శనివారం రోజు గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో మొదటి ఇంకుడు గుంతకు భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ సామల్ల దేవరాజ్ మాట్లాడుతూ నీటిని కాపాడుకోవడం మన అందరి బాధ్యతని బోరు బావులు ఎండిపోకుండా, భవిష్యత్ తరాలకు నీటి సమస్య రాకుండా ఉండేందుకే,ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంత ఉండేలా గ్రామ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్టు తెలిపారు అంతే కాకుండా సాంకేతిక సహాయం గ్రామపంచాయతీ నుండి అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి వెన్నెల,ఉపసర్పంచ్ అబ్బనవేని లావణ్య లింబాద్రి,వార్డు సభ్యులు,మాందాల నర్సయ్య,సామల్ల గంగారం,అబ్బనవేని నర్సయ్య, ఉపాధ్యాయులు శ్రావణ్,మహిళా సంఘం అధ్యక్షురాలు మౌనిక,సి ఏ జయశీల,సీనియర్ మేటు రజిత, ఆశ వర్కర్,డీలర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ శాంతి సేన ఆధ్వర్యంలో యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం




**మధిర : మన సమగ్ర ప్రజావాణి** ........మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మహాత్మా గాంధీ శాంతి సేన విద్యార్థులకు పిలుపు" మధిర: మహాత్మా గాంధీ శాంతి సేన ఆధ్వర్యంలో శనివారం మధిర జూనియర్ కాలేజీలో యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పిస్తూ, మత్తు వ్యసనాలకు దూరంగా ఉండాలని అతిథులు పిలుపునిచ్చారు.మధిర టౌన్ ఎస్సై కిషోర్ మాట్లాడుతూ, యువత దేశానికి భవిష్యత్తని, క్షణిక ఆనందం కోసం మత్తు పదార్థాల బారిన పడితే జీవిత లక్ష్యాలు దెబ్బతింటాయని అన్నారు. చట్టాన్ని గౌరవిస్తూ, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండి చదువు, క్రీడలు, సేవా కార్యక్రమాలపై దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు. సీనియర్ నాయకులు ఎస్. నాగేశ్వరరావు మాట్లాడుతూ, యువత చెడు అలవాట్లకు బానిస కాకుండా కుటుంబ విలువలు, సామాజిక బాధ్యతలను గుర్తుంచుకోవాలని అన్నారు. మత్తు పదార్థాలు వ్యక్తిని మాత్రమే కాదు, కుటుంబాన్ని కూడా తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తాయని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి తన స్నేహితులను కూడా డ్రగ్స్‌కు దూరంగా ఉంచే బాధ్యత తీసుకోవాలని కోరారు.ప్రముఖ న్యాయవాది సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, మత్తు పదార్థాలకు సంబంధించిన నేరాలపై చట్టాలు కఠినంగా ఉన్నాయని తెలిపారు. ఒక తప్పు నిర్ణయం జీవితాంతం ఇబ్బందులు తెచ్చిపెట్టే అవకాశం ఉందని హెచ్చరించారు. చట్టాలను గౌరవిస్తూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని విద్యార్థులకు సూచించారు.ప్రముఖ డాక్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ, డ్రగ్స్ వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందని తెలిపారు. మత్తు పదార్థాల వల్ల గుండె, మెదడు, కాలేయం వంటి కీలక అవయవాలు దెబ్బతినే ప్రమాదం ఉందని వివరించారు. ఆరోగ్యవంతమైన జీవితం కోసం వ్యాయామం, మంచి ఆహారం, క్రమశిక్షణ అవసరమని సూచించారు.జూనియర్ కాలేజీ ఇంచార్జి ప్రిన్సిపల్ లత మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు మంచి నడవడికను అలవర్చుకోవాలని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సూచనలను పాటిస్తూ ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని కోరారు. మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థులతో "మత్తు పదార్థాలకు దూరంగా ఉంటాం -- ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేస్తాం" అనే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, మహాత్మా గాంధీ శాంతి సేన సభ్యులు మొగిలి శ్రీను, సురేష్, సతీష్,నాగుల,మీరా ,వాసు,పవన్, జీవన్,ప్రదీప్,మరియు యన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ బీ తావూరియా, యన్ ఎస్ ఎస్ ఏపీ ఓ కొమ్ము గురవయ్య, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# రాష్ట్ర ఆర్యవైశ్య యువజన విభాగం కార్యదర్శిగా డా. జగినీ ప్రసాద్ నియామకం..

- సమాజ సేవకు దక్కిన సముచిత గౌరవం..



**కోదాడ,ఆగస్టు 01/ప్రజావాణి** తమదైన సామాజిక సేవలతో, అంకితభావంతో ఆర్యవైశ్య సంఘంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ సామాజిక వేత్త డా. జగినీ ప్రసాద్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఆయన సేవలను గుర్తిస్తూ "రాష్ట్ర ఆర్యవైశ్య యువజన విభాగం కార్యదర్శి"గా ఉన్నత పదవికి నియమితుల య్యారు. ఈ నియామకం పట్ల ఆర్యవైశ్య సంఘం నాయకులు, యువత హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.పదవులకే వన్నె తెచ్చిన సేవకుడువాసవి క్లబ్స్‌లో వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వర్తించిన జగినీ ప్రసాద్, తాను చేపట్టిన ప్రతి పదవికీ పూర్తి న్యాయం చేస్తూ సంఘం బలోపేతానికి కృషి చేశారు.యుద్ధవీరుడికి ఘన నివాళి: దేశం కోసం ప్రాణాలర్పించిన భారతమాత ముద్దుబిడ్డ, అమరవీరుడు కల్నల్ సంతోష్ బాబు విగ్రహ ఏర్పాటులో ఆయన కీలక పాత్ర పోషించి తన దేశభక్తిని చాటుకున్నారు.ఆపదలో ఆండగా: జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా సేవలందిస్తున్న సమయంలో, ఆర్యవైశ్య సమాజంలో ఎవరు ఆపదలో ఉన్నా 'నేనున్నాను' అంటూ తన శక్తివంచన లేకుండా ఆర్థిక, సామాజిక సహాయ సహకారాలు అందించారు.ఢిల్లీ యూనివర్సిటీ డాక్టరేట్ గుర్తింపుఆయన నిరంతర సామాజిక సేవలను, సమాజం పట్ల ఆయనకున్న అంకితభావాన్ని గుర్తించిన ప్రముఖ ఢిల్లీ విశ్వవిద్యాలయం వారు ఆయనకు గౌరవ డాక్టరేట్ ప్రకటించారు. ఈ అంతర్జాతీయ స్థాయి గుర్తింపు సూర్యాపేట జిల్లాకే గర్వకారణంగా నిలిచింది.రాష్ట్ర స్థాయిలో సరికొత్త బాధ్యతలు జిల్లా స్థాయిలో ఆయన చూపిన ప్రతిభ, సేవా నిరతిని గుర్తించి నేడు రాష్ట్ర ఆర్యవైశ్య యువజన విభాగం కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా ఆయనకు సమాజం నలుమూలల నుండి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి."జై వాసవి.. జై జై వాసవి" నినాదాల నడుమ ఆయన అభిమానులు, సంఘ సభ్యులు మాట్లాడుతూ.. అమ్మవారైన వాసవి మాత ఆశీస్సులతో డా. జగినీ ప్రసాద్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆర్యవైశ్య సంఘాభివృద్ధికి మరిన్ని సేవలందించాలని ఆకాంక్షించారు.

# ఎలక్ట్రికల్ ఆటోలొస్తే మా బతుకులు రోడ్డున పడతాయి.. కంటతడి పెట్టిన సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్

- వేములవాడలోని తిప్పాపూర్ లో ఘనంగా ఆటో డ్రైవర్ల దినోత్సవం
- కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు
- ఆటో కార్మికుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తా: మున్సిపల్ చైర్మన్
- ప్రయాణికుల భద్రతే ఆటో డ్రైవర్ల ప్రథమ కర్తవ్యం: డీటీఓ దేవునూరు శ్రీనివాస్
- ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయం చూపాలి: ఆటో యూనియన్ అధ్యక్షుడు సంద్రగిరి
- నిబంధనలు పాటిస్తేనే ప్రాణ రక్షణ: వేములవాడ ఆటో డ్రైవర్ల సమావేశంలో రవాణా శాఖ అధికారులు



**ప్రజావాణి వేములవాడ టౌన్ 1 ఆగస్టు 2026**వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ బస్టాండ్ ఆటో స్టాండ్ వద్ద శనివారం ఆటో డ్రైవర్ల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ ఆటో యూనియన్ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ కంటతడి పెట్టుకున్నారు. పట్టణంలో కొన్ని వందల కుటుంబాలు కేవలం ఆటోలపైనే ఆధారపడి జీవిస్తున్నాయని, ఈ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఎలక్ట్రికల్ ఆటోలు వేములవాడకు వస్తే తమ బతుకులు రోడ్డున పడతాయని ఆందోళన చెందారు. ప్రభుత్వం కచ్చితంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి, ఎలక్ట్రికల్ ఆటోలను ఇక్కడ ఇవ్వకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఆటో కార్మికులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన సంక్షేమ ఫలాలను పారదర్శకంగా అందించాలని కోరారు.అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ ఛైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. వేములవాడలోని ఆటో కార్మికులతో తనకు ప్రత్యేకమైన ఆత్మీయ అనుబంధం ఉందని గుర్తుచేసుకున్నారు. కార్మికులు ఎదుర్కొంటున్న ఈ సమస్యలను స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తన శాయశక్తులా కృషి చేస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా రవాణా శాఖ అధికారి (డీటీఓ) దేవునూరు శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రయాణికుల భద్రతే డ్రైవర్ల ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్, పర్మిట్ పత్రాలను తప్పనిసరిగా దగ్గర ఉంచుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపడం, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వంటివి చేయకూడదని హెచ్చరించారు. ప్రయాణికులతో మర్యాదగా ప్రవర్తిస్తూ రోడ్డు భద్రతా నిబంధనలను విధిగా పాటించాలని సూచించారు. ?అనంతరం ఆటో కార్మికులకు స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వీరప్రసాద్, ఎంవీఐ వంశీధర్, ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు, ప్రధాన కార్యదర్శి మరిపెల్లి రాజు, కార్యదర్శి అక్కెనపల్లి శ్రీనివాస్, కోశాధికారులు ఎం.ఖ. సాబీర్, ఊళ్లేందుల మల్లేశం పాల్గొన్నారు. అలాగే ఉపాధ్యక్షులు నలిగేటి లింగయ్య, బొడ్డు లక్ష్మణ్, ఎం.ఖ. యూసుఫ్, సయ్యద్ అన్వర్, మారంపల్లి రాజయ్య, సందెల దేవయ్య, దుంపేట నరసయ్య, బొజ్జ సోజన్, నగరపు చిరంజీవిలతో పాటు ఆర్గనైజర్స్ S.K. నజీర్, MD హాజీ, సగ్గు శ్రీకాంత్, సుంకపాక రవి, M.A. ఫసి, గోనె ప్రభాకర్, బుర శీను, తాళ్లపల్లి తిరుపతి, సబ్బని కృష్ణ, లస్కర్ రాము, గుంటి కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# వోకేషనల్ కాలేజీలో ముందస్తు ఫ్రెండ్ షిప్ డే వేడుకలు

- పాల్గొన్న విద్యావేత్త గార్డియన్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రముఖ మహమ్మద్ అంకూస్
- కేక్ కట్ చేసిన కళాశాల చైర్మన్ ప్రిన్సిపాల్ షైక్ అబ్దుల్లా రాజేందర్
- పిల్లలకు స్నేహితుల దినోత్సవ ఉద్దేశం భవిష్యత్తులో పిల్లలు చెడు స్నేహాలు చేయకుండా
- చెడు అలవాట్లకు బానిసలు కాకుండా మంచిగా చదువుకొని విద్యావంతులు కావాలి






**జమ్మికుంట ఆగస్టు 01 (ప్రజావాణి)**
జమ్మికుంట ఆగస్టు మొదటి ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా శనివారం జమ్మికుంట ఒకేషనల్ కళాశాల చైర్మన్ ప్రిన్సిపాల్ షేక్ అబ్దుల్లా అన్న బోయిన రాజేందర్ ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవ వేడుకలను కేక్ కట్ చేసి జరిపారుఈ కార్యక్రమానికి ప్రముఖ విద్యావేత్త గార్డియన్ స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అంకుష్ పాల్గొని పిల్లలకు స్నేహితుల దినోత్సవ ఉద్దేశం భవిష్యత్తులో పిల్లలు చెడు స్నేహాలు చేయకుండా చెడు అలవాట్లకు బానిసలు కాకుండా మంచిగా చదువుకొని కళాశాలకు మిమ్మల్ని కన్న తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా చెడు స్నేహాన్ని వీడి మంచి స్నేహాన్ని స్వీకరించాలని పిల్లలకు హితబోధ చేశారుఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం సమ్మయ్య సతీష్ అనిల్ రాజకుమార్ మౌలిక మౌనిక పాల్గొన్నారు

# నేరాల నియంత్రణకు గ్రామాల్లో విజిబుల్ పోలిసింగ్ పై దృష్టి సారించాలి

- ప్రజలకు మరింత చేరువగా పోలీస్ విధులు ఉండాలి.
- మత్తు పదార్థాలు, సైబర్ నేరాల నివారణకు గ్రామీణ యువతలో చైతన్యం పెంపొందించాలి
- జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే..

**ప్రజావాణి వేములవాడ టౌన్ 1 ఆగస్ట్ 2026**నేరాల నియంత్రణే లక్ష్యంగా గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ మరింత సమర్థవంతంగా అమలు చేయడంతో పాటు, ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువయ్యేలా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అధికారులకు సూచించారు.శనివారం వార్షిక తనిఖీల్లో భాగంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు.ఈసందర్భంగా ఎస్పీ పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించి వారు ప్రదర్శించిన ఫుట్ డ్రిల్, లాఠీ డ్రిల్ను పరిశీలించి అభినందించారు. ఈసందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్






రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు,పెట్రోలింగ్ నిర్వహణ, రౌడీషీటర్లు, పాత నేరస్తులపై నిఘా తదితర అంశాలను క్షుణ్ణంగా సమీక్షించి, ప్రజలకు అందిస్తున్న పోలీసు సేవలపై ప్రత్యేకంగా ఆరా తీశారు.ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా పోలీసు అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అధికారులను ఆదేశించారు.కేసుల విచారణలో త్వరగతిన దర్యాప్తు,సాక్ష్యాల సేకరణలో నిష్పక్షపాత దృక్పథం అవసరమని తెలిపారు.పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అభినందించారు.విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా అధికారులు, విపివోలు గ్రామాల్లో పర్యటిస్తూ ఎలాంటి సంఘటన జరిగినా వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం చేరేలా సమాచార వ్యవస్థను పటిష్ఠం చేయాలని సూచించారు. అలాగే గ్రామీణ ప్రాంత ప్రజలకు, యువతకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు.బ్లూ కోల్ట్, పెట్రోకార్ సిబ్బంది గ్రామాల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి అనుమానితులు, రౌడీషీటర్లు, హిస్టరీషీటర్లు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతర నిఘా ఉంచి తరచూ తనిఖీలు నిర్వహించాలని సూచించారు.నేను సైతం కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో సీసీ కెమెరాల ప్రాముఖ్యతను ప్రజలకు వివరించి, నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో వాటి పాత్రను తెలియజేస్తూ సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజలను భాగస్వాములను చేయాలని తెలిపారు.ఎస్పీ వెంట డిఎస్పీ శ్రీనివాసులు , సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ వెంకట్రాజం, సిబ్బంది పాల్గొన్నారు.

# పిల్లలకు అకాడమిక్ సిలబస్ బోధిస్తూనే నైతిక విలువలు నేర్పించాలి

- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెషన్స్ జడ్జి బాల భాస్కర్ రావు
- మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆగస్టు 1 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** పిల్లలకు అకాడమిక్ సిలబస్ బోధిస్తూనే, నైతిక విలువలు ఏది మంచి ఏది చెడు అనేది నేర్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులతో పాటు అందరి పై ఉందని జిల్లా సెషన్స్ జడ్జి కమ్ ఛైర్మన్ బాల భాస్కర్ రావు అన్నారు.శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన చైల్డ్ ప్రొటెక్షన్ పై అవగాహన సదస్సు కార్యక్రమానికి జిల్లా సెషన్స్ జడ్జి కమ్ ఛైర్మన్ బాల భాస్కర్ రావు ముఖ్య అతిథిగా విచ్చేసి, జిల్లా కలెక్టర్ మను చౌదరితో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ పాఠశాలల్లో పిల్లల హక్కుల పరిరక్షణ, బాలల చట్టాలపై ఉపాధ్యాయులకు పూర్తి అవగాహన కల్పించే లక్ష్యంతో జిల్లా న్యాయసేవా అధికార సంస్థ విద్యాశాఖ సంయుక్త ఆధ్వర్యంలో "చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లుగా నియమితులైన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు ఒకరోజు అవగాహనా సదస్సు ఏర్పాటు చేయడం ఎంతో హర్షనీయమన్నారు. చట్ట ప్రకారం 18 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్కరూ బాలలే. నేటి సమాజంలో పిల్లల పై ఎన్నో విధాల వేధింపులు, సమస్యలు ఎదుర్కొంటున్నారు, వాటి గురించి మాట్లాడే ధైర్యం పిల్లలలో రావాలంటే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పిల్లలతో మంచి, చెడు గురించి తప్పనిసరిగా మాట్లాడాలన్నారు. పిల్లల్లో పెరుగుతున్న సెల్ ఫోన్/డిజిటల్ మీడియా వినియోగం, డ్రగ్ అబ్యూజ్ ప్రభావంపై నిరంతరం నిఘా ఉంచుతూ వారిని సరైన మార్గంలో నడిపించాలన్నారు. స్కూల్ రికార్డుల్లో ఒక్కరే చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఉన్నప్పటికీ, పాఠశాలలోని ప్రతి ఉపాధ్యాయుడూ పిల్లల రక్షణకర్తగా బాధ్యత వహించాలన్నారు.తరగతి గదిలో భౌతికంగా



ఉంటూ మానసికంగా గైర్హాజరయ్యే విద్యార్థులను గుర్తించి, వారి సమస్యలను గ్రహించి వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, అవసరమైన మేరకు మార్గదర్శకత్వం అందించాలన్నారు. పాఠశాలల్లో పిల్లలపై ఎలాంటి అసభ్యకర సంఘటనలు లేదా వేధింపులు జరిగిన వెంటనే పోలీసులకు, సంబంధిత అధికారులకు రిపోర్ట్ చేయలని, పాఠశాల ఇమేజ్ దెబ్బతింటుందనే భయంతో ఘటనలను సర్దుబాటు లేదా సెటిల్మెంట్ చేయడానికి ప్రయత్నిస్తే, సదరు ఉపాధ్యాయులు/యాజమాన్యం కూడా నేరంలో భాగస్వాములుగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ అవగాహన సదస్సు ద్వారా కీలక చట్టాలపై శిక్షణ పోక్సో యాక్ట్, జువైనల్ జస్టిస్ యాక్ట్, బాలకార్మిక నిరోధక చట్టం, బాల్యవివాహాల నిరోధక చట్టం, ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం పై ఉపాధ్యాయులకు నిపుణులచే అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. పిల్లలు దేశ సంపద అని, వారి సమగ్ర వికాసానికి, సురక్షిత భవిష్యత్తుకు విద్యా, పోలీస్, రెవెన్యూ , న్యాయశాఖలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలు న్యాయ వ్యవస్థలో న్యాయ సేవలు అందుకోలేని అణగారిన వర్గాల వారి కోసం నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ ఉచిత న్యాయ సేవలు అందిస్తుందన్నారు. ఈ






అవగాహన కార్యక్రమం ద్వారా చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లకు చైల్డ్ ప్రొటెక్షన్ యాక్టుల పట్ల అవగాహన ఉండాలనే మంచి ఆలోచనతో ఈ సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎంతో అనుభవజ్ఞులైన న్యాయ నిపుణులు, జడ్జిలు అందించే అవగాహన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవడమే కాకుండా, మీ మీ స్కూళ్లలో మిగిలిన ఉపాధ్యాయులకు అవగాహన కల్పించాలన్నారు. మీకేమైన సందేహాలు ఉంటే తప్పనిసరిగా నివృత్తి చేసుకోవాలన్నారు. పిల్లలకు మంచితో పాటు చెడు గురించి కూడా తెలియజేయాలన్నారు. సంబంధిత శాఖల సమన్వయంతో చైల్డ్ ఫ్రేండ్లీ సోసైటీని నిర్మించాలన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రత్నయ్య, కూషాయిగూడ ఎసిపి చక్రపాణి, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించాలి

- కలెక్టర్ బి.సత్యప్రసాద్

**రాయికల్; ఆగస్టు 01 (ప్రజావాణి)**ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు వారి ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ అన్నారు. శనివారం రాయికల్ మండలంలోని ఉప్పుమడుగు కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. తరగతి గదులు,విద్యా ప్రమాణాలు,మౌలిక సదుపాయాలు, ఉపాధ్యాయుల సమయపాలన, విద్యార్థినుల హాజరు రిజిస్టర్లను క్షుణ్ణంగా పరిశీలించారు.బోధనలో ఎదురవుతున్న ఇబ్బందులు, విద్యార్థినుల అవసరాల గురించి నేరుగా విద్యార్థినులతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు.తనిఖీ అనంతరం కలెక్టర్ విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనంలోని నాణ్యత,రుచి, పరిశుభ్రతపై ఆరా తీశారు.మెనూ ప్రకారం ఆహారం అందుతుందా, మంచినీటి సౌకర్యం ఉందా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.మధ్యాహ్న భోజనం నాణ్యతతో



అందించాలని,పరిసరాలు ఎప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని పాఠశాల సిబ్బందిని ఆదేశించారు.పాఠశాలలో నూతనంగా నిర్మిస్తున్న ఇంటర్మీడియట్ అకడమిక్ బ్లాక్, వసతి గదులు, వంటశాల తదితర పనులను పరిశీలించారు.పనులను ఆగస్టు 31లోగా పూర్తి చేసి విద్యార్థినులకు అందుబాటులోకి తేవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ప్రభుత్వ బడుల్లో చదివే ప్రతి బాలికకు నాణ్యమైన విద్య,మెరుగైన వసతులు



అందించడమే ప్రభుత్వ లక్ష్యమని అందుకు అధికారులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలి" అని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి కె.రాము, ఎంపీడీవో బింగి చిరంజీవి,తహశీల్దార్ ఎస్.నాగార్జున,ఎంపీవో సుష్మ, ఎంఈవో శ్రీపతి రాఘవులు,సర్పంచ్ కొత్తకొండ రోజా–నవీన్,ఉప సర్పంచ్, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ శోభారాణి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవు

- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అపర్ణ మల్లాది

**మంథని నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 1, ప్రజావాణి:**పెద్దపల్లి జిల్లా మంథనిలోని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం మండల న్యాయ సేవా సమితి ఆధ్వర్యంలో ర్యాగింగ్‌పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి అపర్ణ మల్లాది మాట్లాడుతూ, యూజీసీ మార్గదర్శకాల ప్రకారం విద్యాసంస్థల్లో ర్యాగింగ్‌ను అరికట్టేందుకు కఠిన చట్టాలు అమల్లో ఉన్నాయని తెలిపారు. కళాశాల ప్రాంగణంలో గానీ, బయట గానీ తోటి విద్యార్థులను ర్యాగింగ్‌కు గురిచేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. ర్యాగింగ్ అమానవీయమైన, అనైతిక చర్య అని, భారతీయ సంస్కృతిలో దీనికి స్థానం లేదని పేర్కొన్నారు.బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె. రఘోతం రెడ్డి మాట్లాడుతూ, ర్యాగింగ్ పాశ్చాత్య సంస్కృతి ప్రభావమని, ప్రతి విద్యార్థి చట్టబద్ధమైన పౌరుడిగా ఇతరుల హక్కులను గౌరవించాలని సూచించారు. అలాగే మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర సుధారాణి, ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి అనురాధ, బార్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ కటకం శ్రీనివాస్, న్యాయవాదులు శశిభూషణ్ కాచె, నూనేటి ఆంజనేయులు, సీఐ బుద్దే స్వామి, ఎస్ఐ టి. శ్రీనివాస్, హార్టికల్చర్ పాలిటెక్నిక్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సువర్ణ ప్రణీత్, జేఎన్‌టీయూ ఫిజికల్ డైరెక్టర్ పింగిలి కృష్ణారెడ్డి, అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# స్నేహితుల దినోత్సవం (ఫ్రెండ్‌షిప్ డే) పై ప్రజావాణి చిన్న కథనం



మన జీవితంలో తల్లిదండ్రులు, తోబుట్టువులు రక్తసంబంధీకులు మనతో తోడుగా ఉంటారు అయితే... ఏ రక్తసంబంధం లేకపోయినా మన కష్టసుఖాల్లో తోడుగా నిలిచే ఏకైక పవిత్రమైన బంధం "స్నేహం". కులం, మతం, వయస్సు, హోదా వంటి ఎలాంటి తారతమ్యాలు లేనిది, స్వార్థం లేనిది నిజమైన స్నేహం. అలాంటి అమూల్యమైన బంధాన్ని స్మరించుకుంటూ, జరుపుకునే పండుగే "స్నేహితుల దినోత్సవం" (ఫ్రెండ్షిప్ డే). ప్రతి సంవత్సరం ఆగస్టు నెలలోని మొదటి ఆదివారాన్ని భారతదేశంతో సహా అనేక దేశాల్లో అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవంగా జరుపుకుంటారు. 1935లో అమెరికాలో మొదలైన ఈ సంస్కృతి, కాలక్రమేణా ప్రపంచమంతటా విస్తరించింది. రోజువారీ పరిగెత్తే జీవితంలో కాసేపు ఆగి, మన జీవితాన్ని అందంగా మార్చిన మిత్రులను గుర్తుచేసుకోవడానికి ఈ రోజు ఒక మంచి వేదిక.కష్టం వచ్చినప్పుడు "నేనున్నాను" అని ముందుకు వచ్చే మొదటి వ్యక్తి స్నేహితుడే. రామాయణంలో రాముడికి సుగ్రీవుడు, మహాభారతంలో దుర్యోధనుడికి కర్ణుడు చూపిన స్నేహం మరువలేనివి. మన తప్పులను భయపడకుండా వేలెత్తి చూపిస్తూనే, సరైన మార్గంలో నడిపించే శ్రేయోభిలాషి మిత్రుడు. మనసులోని బాధను, సంతోషాన్ని ఎలాంటి మొహమాటం లేకుండా పంచుకోగలిగే ఏకైక స్థానం స్నేహం. ఒక మంచి మిత్రుడు పక్కన ఉంటే ఎంతటి ఒత్తిడైనా మాయమైపోతుంది.ఈనాటి డిజిటల్ యుగంలో సోషల్ మీడియా పుణ్యమా అని వేలమంది "ఫ్రెండ్స్" ఉంటున్నారు. కానీ, కష్టకాలంలో పక్కన నిలబడే నిజమైన మిత్రులు ఎంతమంది ఉన్నారనేదే ముఖ్యం. "వందమంది నకిలీ స్నేహితుల కంటే, ఒక్క నిజమైన స్నేహితుడు ఉంటే చాలు" అనే నానుడి ఎప్పటికీ సత్యం. మందు పార్టీలు, దావతులు, విందులు, సందేశాలు, ఫ్రెండ్‌షిప్ బ్యాండ్లు మార్చుకోవడమే కాకుండా, కష్టాల్లో ఉన్న మిత్రుడికి తోడుగా నిలబడటమే మనం వారికి ఇచ్చే నిజమైన కానుక. స్నేహం అనేది ఒక్క రోజుకే పరిమితమైనది కాదు, అది జీవితాంతం సాగే ఒక అందమైన ప్రయాణం. ఈ స్నేహితుల దినోత్సవం సందర్భంగా మన పురోగతికి కారణమైన, మన నవ్వుల వెనుక ఉన్న మన ప్రియమైన మిత్రులందరికీ హృదయపూర్వక "స్నేహితుల దినోత్సవ శుభాకాంక్షలు" తెలియజేస్తూ, జ్ఞాపకాలను సంతోషాలను పంచుకుందాం. "హ్యాపీ ఫ్రెండ్షిప్ డే ఫ్రెండ్స్" మీ ప్రియమైన మిత్రుడు ప్రజావాణి జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్ ఉప్పు రమేష్

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నేతలు





**ప్రజావాణి ప్రతినిధి కూనవరం మండలం ఆగస్టు 1.** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం కూటూరు గ్రామపంచాయతీ ముల్లూరు గ్రామంలో ఈరోజు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ సచివాలయం సిబ్బందితో కలిసి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి తుంగల కన్నారావు సొసైటీ డైరెక్టర్ సేలం సత్యం గ్రామ కమిటీ అధ్యక్షులు సోడా నాగేశ్వరావు ప్రధాన కార్యదర్శి శీలం సుబ్బారావు తాళ్లూరి సత్యనారాయణ తదితరులు పాల్గొనడం జరిగింది

# మానవసేతో ముందుకెళుతున్న సత్యసాయి విహార్ విద్యార్థులు

- భగవాన్ శ్రీ సత్యసాయి విద్యా విహార్
- పొదుపుతో నారాయణ సేవ చేస్తున్న విద్యార్థులు






**పలాస ప్రజావాణి ప్రతినిధి** భగవాన్ శ్రీ సత్యసాయిబాబావారు తన అవతార దివ్య సందేశాలలో ఎల్లప్పుడూ ముఖ్యంగా అందరిని సేవించు-అందరిని ప్రేమించు అని చెబుతూ, ప్రతీవారు వారి వారి రోజువారీ ఖర్చులు తగ్గించుకొని తద్వారా పొదుపు చేసిన మొత్తంతో, సమాజానికి సేవలు చేయమని సందేశాన్ని ఇచ్చారు,అందుకు అనుగుణంగా శ్రీ సత్యసాయి విద్యావిహార్ రామకృష్ణా పురము విద్యార్థిని విద్యార్థులు,గత 11 ఏళ్ళనుండి వాళ్ళ వాళ్ళ పాకెట్ మనీలో కొంత మిగిల్చి కొంటూ,తద్వారా మిగిలిన మొత్తంతో ప్రతీనెల 1వ తారీఖున నారాయణసేవ చేస్తున్నారు. దాంట్లో భాగంగా శనివారం సందర్భంగా, షిర్డీసాయి మందిరం దగ్గర్లో ఉన్న నారాయణలకు ఆహార ప్రసాదం స్వామివారి విభూతి మరియు స్వామివారి చిత్రపఠాన్ని అందజేశారు .ఉత్కృష్టమైన ఈ సేవా కార్యక్రమములో వార్డెన్ చంద్రశేఖర్ మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారూ.

# విద్యార్థినులకు మెహందీ కార్యక్రమం

- సరస్వతీ శుభోదయం పాఠశాలలో ఘనంగా నిర్వహణ





**తంగళ్లపల్లి, ఆగస్టు 1 (ప్రజావాణి):**తంగళ్లపల్లిలోని శ్రీ సరస్వతీ శుభోదయం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శనివారం మెహందీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని చేతులకు వివిధ రకాల మెహందీ డిజైన్లు వేసుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎం. శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ మెహందీ ఆకులను మెత్తగా నూరి చేతులు, కాళ్లకు పూయడం వల్ల చర్మానికి రక్షణ కలగడంతో పాటు శరీరానికి చల్లదనం కలుగుతుందని తెలిపారు. మెహందీ సౌందర్య సాధనంగానే కాకుండా సంప్రదాయంలోనూ ప్రత్యేక స్థానం కలిగి ఉందన్నారు.శుభకార్యాలు, వివాహ వేడుకలు, జన్మదిన కార్యక్రమాలు తదితర సందర్భాల్లో మెహందీ డిజైన్లను వేసుకోవడం ఆనవాయితీగా వస్తోందని పేర్కొన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను, సంప్రదాయాల పట్ల అవగాహనను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎం. శ్రీనివాస్ యాదవ్‌తో పాటు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## వడ్డీగూడెం కాలనీ వరద బాధితులను పరామర్శించిన డాక్టర్ జె కె ట్రస్ట్ చైర్మన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు జమాల్ ఖాన్




**ప్రజావాణి ప్రతినిధి విఆర్ పురం మండలం ఆగస్టు 2** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ విఆర్ పురం మండలం వడ్డిగూడెం కాలనీ వాసుల గోదావరి వరద కష్టాలు చూసి చలించిన చింతూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు డాక్టర్ జమాల్ ఖాన్ వడ్డుగూడెం గ్రామాన్ని సందర్శించారు. ఇళ్లలోకి అకస్మాత్తుగా వరదరావడంతో ఆదరాబాదరా సామాన్లను పట్టుకొని ఎత్తైన ప్రదేశానికి తరలి వెళ్తున్న వరద బాధితులు చూసి. ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని బాధితులకు తాను అండగా నిలబడతానని జమాల్ ఖాన్ హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కూనవరం తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ఎడవల్లి భాస్కరరావు మార్కెట్ కమిటీ చైర్మన్ పసుపులేటి సల్మాన్ రాజు వడ్డుగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు బోర్ర సూరిబాబు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది

## శ్రీ తిరుపతమ్మ అమ్మవారి సన్నిధిలో

● ఎన్టీఆర్ జిల్లా అడ్మిన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌరి వెంకట సరిత



**పెనుగంచిప్రోలు ఆగష్టు 1 మన ప్రజావాణి** పెనుగంచిప్రోలు గ్రామంలో ని ఈరోజు న. గ్రామంలోని వేచి ఉన్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారు దర్శించుకొనటానికి ఎన్టీఆర్ జిల్లా అడ్మిన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ గౌరి వెంకట సరిత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానముకి విచ్చేసి ఆలయం లో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అమ్మవారికి ఆషాడ మాసం సారె సమర్పించి దర్శనం చేసుకున్నారు.ఆలయ అధికారులు వారికి స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు వేద పండితులచే ప్రత్యేక ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థ ప్రసాదములు అందజేయు ట జరిగినది.డిప్యూటీ కమిషనర్ మరియు కార్యనిర్వహణ అధికారి లీలా కుమార్ తెలియజేసినారు ఈ కార్యక్రమంలో వత్సవాయి మండలం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉమామహేశ్వరరావు మరియు పోలీస్ సిబ్బంది మరియు దేవస్థానం సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## సంగారెడ్డి జిల్లా టీ వై జె ఎఫ్ అధ్యక్షునిగా కామగల్ల నరేష్ ఎంపిక





**సంగారెడ్డి:** తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీ వై జె ఎఫ్) సంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా కామగల్ల నరేష్‌ను అధికారికంగా నియమించారు. మాజీ ప్రధాని స్వర్గీయ పి.వి. నరసింహారావు తనయుడు, టీ వై జె ఎఫ్ ఛాంబర్స్ కమిటీ చైర్మన్ పి.వి. ప్రభాకర్ రావు, టీ వై జె ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డా. తనుగుల జితేందర్ రావు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు తాటికొండ వెంకటేష్‌ల చేతుల మీదుగా కామగల నరేష్‌కు జిల్లా అధ్యక్షుని నియామక పత్రం అందజేశారు ఈ సందర్భంగా కామగల్ల నరేష్ టీ వై జె ఎఫ్ గుర్తింపు (ఐడీ) కార్డు, వెల్నెస్ హాస్పిటల్ సౌజన్యంతో హెల్త్ కార్డును స్వీకరించారు. సంస్థ అభివృద్ధికి, జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో టీ వై జె ఎఫ్ సంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్ గుప్త, సంగారెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు మహేందర్‌తో పాటు జిల్లా, పట్టణ కమిటీ సభ్యులు, జర్నలిస్టులు మరియు ఇతర నాయకులు పాల్గొని కామగల నరేష్‌కు శుభాకాంక్షలు తెలిపారుద

## ఎస్టిక్యాల శివారులో యువకుడి అనుమానాస్పద మృతి.. కేసు నమోదు చేసి దర్యాప్తు



**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 01 (పుల్కల్ ) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి**సంగారెడ్డి జిల్లా ఎస్టిక్యాల శివారులోని మల్లికార్జునపల్లి రాజు (32), ముని మాణిక్యం గ్రామ నివాసి, అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన ఘటన కలకలం రేపింది. రాజు మృతదేహం ఎస్టిక్యాల శివారులో లభ్యమైంది.ఈ ఘటనపై మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. రాజు మృతి ఎలా జరిగింది, దీనికి గల కారణాలు ఏమిటనే కోణంలో అన్ని అంశాలను పరిశీలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడికానున్నాయి.

## సంగారెడ్డిలో మాదిగ బోనాల కరపత్రం విడుదల చేసిన కంది సర్పంచ్ చిన్న సాయి శ్రీ రామ్



**సంగారెడ్డి మన ప్రజావాణి ప్రతినిధి జులై :01**ఆషాడ మాసం సందర్బంగా ఆగష్టు 8న సంగారెడ్డి మాదిగ బోనాలు జయప్రదం చేయాలనీ కంది గ్రామ సర్పంచ్ చిన్న సాయి శ్రీరామ్ అన్నారు.. శనివారం సంగారెడ్డి ఐబీ లో మాదిగ బోనాల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కరపత్రం విడుదల చేశారు.. ఈ సందర్బంగా మాదిగ బోనాల ఉత్సవ కమిటీ సభ్యులు బంగారు కృష్ణ, కసిని శ్రీకాంత్ గౌతమ్ మాట్లాడుతూ ఆషాడ మాసం సందర్బంగా మాదిగ సమాజం అందరు కలిసి అమ్మ వారికీ పెద్ద సంఖ్యలో బోనాలు సమర్పించాలని సంగారెడ్డి మాదిగ బోనాల ఉత్సవ కమిటీ నిర్ణయించింది అన్నారు ..బోనాల కార్యక్రమం సంగారెడ్డి పట్టణంలోని ఐ.బి. నుండి అస్తబల్ తోటలో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లీ మరియు నల్ల పోచమ్మ తల్లీ ఆలయం వరకు నిర్వహిస్తామన్నారు ఈ కార్యక్రమంలో మహిళల బోనాలు, దప్పు కళాకారులూ,డీ.జే, జోగినిలు, పోతురాజుల అట, పాటలతో పెద్ద ఎత్తున్న నిర్వహిస్తున్నాము అన్నారు. ఆగష్టు 8 న జరిగే బోనాల పండుగ కార్యక్రమంలో మాదిగ ప్రజాప్రతినిధులు, నాయకులు, డాక్టర్స్, అడ్వకేట్స్, అధికారులు, ఉద్యోగులు, జర్నలిస్ట్ లు, మహిళాలు, యువకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలనీ మాదిగ బోనాల ఉత్సవ కమిటీ నాయకులు అన్నారు ఈ కార్యక్రమంలో గంగేరి శ్రీనివాస్, పోలీస్ రాంచందర్, దామగాళ్ల మురహరి, దిలీప్, మల్లేపల్లి శ్రీకాంత్,గంగేరి అనిల్, దప్పు సాయి రామ్, కొత్తపల్లి బాబులు, సాయి రామ్, విజయ్, ఉదయ్, కొత్తపల్లి అనిల్, సాయి కిరణ్, ఎల్. వేణు గోపాల్, పోతారాజ్ నవీన్, పవన్ తదితరులు పాల్గొన్నారు

# బొడ్డపాడు రైతుల దశాబ్దాలు కల నెరవేరింది

● బొడ్డపాడు యాపోటు రోడ్డు పనులు ప్రారంభం ..
● ఆనందము వ్యక్తము చేసిన కూటమి నేతలు, రైతులు







**పలాస ప్రజావాణి ప్రతినిధి** శ్రీకాకుళం జిల్లాలోని పలాస మండలం లోని బొడ్డపాడు నుంచి యాపోటు మీదుగా జాతీయ రహదారి వరకు రోడ్డు కోసము ఇక్కడ రైతులు దశాబ్దాలుగా ఎదురు చూసారు.ప్రభుత్వాలు మారిన ఇక్కడ రోడ్డు పనులకు మోక్షము పొందలేదు. అయితే పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఈ రోడ్డు నిర్మాణం చేయాలని సంకల్పము తో నిధులు మంజూరు చేశారు. ఏడాది క్రితం రోడ్డు పనులు ప్రారంభం చేసారు.. కొన్ని సాంకేతిక కారణాలు వల్ల రోడ్డు పనులు ఆగాయి.ఎట్టకేలకు ఎమ్మెల్యే గౌతు శిరీష చొరవతో రోడ్డుకు తారు రోడ్డు పనులు శనివారము. ప్రారంభమయ్యాయి. దీంతో కూటమి నేతలు, రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు..గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రజల సహకారంతో ఈ పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, నాణ్యతతో పూర్తయ్యేలా కృషి చేస్తున్న పలాస తెలుగు యువత అధ్యక్షులు కిక్కర ఢిల్లీరావు గ్రామ ప్రజలతో కలిసి పనులను పరిశీలించారు.ఈ అభివృద్ధి పనులు పూర్తయితే గ్రామంలో రవాణా సౌకర్యం మెరుగుపడి, ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరనుంది.ఈ కార్యక్రమంలో కిక్కర ఢిల్లీరావు,పలాస, పిఎసిఎస్, డైరెక్టర్ బొడ్డు దుష్యంత్, క్లస్టర్ 4 ఇంచార్జి మురుపింటి కుమార్, రాజ్, స్కూల్ చైర్మన్ గర్తం తులసిరావు, మాజీ సర్పంచ్ తామాడ త్రిలోచనరావు, పెద్దలు దాసరి శ్రీరాములు,బొడ్డు సింహాద్రి,బత్తిని వాసు,రాజాం శ్రీనివాస్, నాయుడు మోహన్, మద్దిల ధర్మారావు, తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్, ఉప సర్పంచ్‌లను పక్కనబెట్టి గ్రామసభ.. అధికారుల తీరుపై భగ్గుమన్న గ్రామస్తుల ఆగ్రహం



**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 01 (వట్పల్లి) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** గ్రామ పంచాయతీ ప్రజాస్వామ్య వ్యవస్థకు వెన్నెముకగా భావించే గ్రామసభ నిర్వహణ తీవ్ర వివాదానికి దారితీసింది. ప్రజల చేత ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్‌లకు సమాచారం ఇవ్వకుండా, వారి గైర్హాజరీలోనే అధికారులు ఏకపక్షంగా గ్రామసభ నిర్వహించారని ఆరోపిస్తూ గ్రామస్థులు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు.గ్రామస్థుల కథనం ప్రకారం, గ్రామసభ నిర్వహణకు ముందు గ్రామంలో దండోరా వేయడం, నోటీసు బోర్డుల ద్వారా సమాచారం అందించడం వంటి చట్టబద్ధమైన ప్రక్రియలను అధికారులు పాటించలేదని ఆరోపించారు. దీంతో గ్రామ ప్రజలకు సమావేశం జరుగుతున్న విషయం తెలియకుండానే గ్రామసభ నిర్వహించి ముగించారని తెలిపారు.అంతేకాకుండా, గ్రామసభ నిర్వహణకు అవసరమైన కనీస కోరం కూడా లేకపోయినప్పటికీ, కొద్దిమంది హాజరైన సమావేశాన్ని పూర్తిస్థాయి గ్రామసభగా నమోదు చేసి, రికార్డుల్లో సంతకాలు చేయించి తీర్మానాలు ఆమోదించినట్లు చూపించారని గ్రామస్థులు మండిపడ్డారు.గ్రామంలోని తాగునీరు, డ్రైనేజీ, ఉపాధి హామీ, పారిశుద్ధ్యం వంటి ప్రజా సమస్యలను చర్చించకుండా, కొందరి ప్రయోజనాల కోసమే సమావేశాన్ని నిర్వహించారని ఆరోపించారు. ప్రజాప్రతినిధులను ఉద్దేశపూర్వకంగా పక్కనబెట్టి గ్రామసభను నిర్వహించడం పంచాయతీరాజ్ చట్టాన్ని అవమానించడమేనని విమర్శించారు.సమావేశం జరుగుతున్న విషయం తెలుసుకున్న గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు అక్కడికి చేరుకుని అధికారులను నిలదీశారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించిన గ్రామసభను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, "గ్రామసభ అనేది ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని గ్రామాభివృద్ధికి నిర్ణయాలు తీసుకునే అత్యున్నత వేదిక. అలాంటి గ్రామసభను ప్రజాప్రతినిధులను, గ్రామ ప్రజలను పక్కనబెట్టి నిర్వహించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం" అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఆర్.బి ఎస్ కె 2.0 హెల్త్ స్క్రీనింగ్ కార్యక్రమం ప్రారంభం



**అనంత పురం బ్యూరో ఆగస్టు 01 ప్రజా వాణి :**అనంతపురం జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, ఐఏఎస్ అధ్యక్షతన నేడు ఆర్ బీ ఎస్ కె 2.0 (రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమం 2.0) అమలుపై అన్ని లైన్ డిపార్ట్‌మెంట్‌ల అధికారులతో జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడానికి ఆరోగ్య శాఖ, ఐసీడీఎస్, విద్యాశాఖ ఇతర సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఆర్ బీ ఎస్ కె 2.0 హెల్త్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమం ద్వారా 0 నుండి 18 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, జన్యుపరమైన లోపాలు, వ్యాధులు, పోషకాహార లోపాలు, ఎదుగుదల సమస్యలు ఇతర ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి, అవసరమైన చికిత్స, రిఫరల్ సేవలను ఉచితంగా అందించనున్నారు.అనంతపురం జిల్లాలో ఈ కార్యక్రమం కింద:అంగన్‌వాడీ కేంద్రాలు 2,302 --- 1,19,002 మంది చిన్నారులు.పాఠశాలలు: 21,744 -- 2,04,205 మంది విద్యార్థులు.మొత్తం ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్న పిల్లలు: 3,23,207 మంది ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ, ప్రతి చిన్నారికి నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, తల్లిదండ్రులు సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రతి అర్హత కలిగిన చిన్నారికి ఆరోగ్య పరీక్షలు పూర్తిచేసి, అవసరమైన వారికి సకాలంలో చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు మాట్లాడుతూ, ఆర్ బీ ఎస్ కె 2.0 ద్వారా ప్రతి చిన్నారి ఆరోగ్య వివరాలను డిజిటల్ విధానంలో నమోదు చేసి, నిరంతర పర్యవేక్షణతో అవసరమైన వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. కె. వెంకటేశ్వర్లు, ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్. సాజిదా బేగం, జిల్లా విద్యాశాఖ అధికారి బి. శ్రీనివాసరావు, ఆర్ బీ ఎస్ కె మరియు ఎన్ సీ డీ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ఎస్.బి. విష్ణుమూర్తి, ఆర్ బీ ఎస్ కె మేనేజర్ డి. రజితతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు." ఆరోగ్యవంతమైన బాల్యం -- అభివృద్ధి చెందిన భవిష్యత్తు" అనే లక్ష్యంతో అనంతపురం జిల్లాలో 3,23,207 మంది చిన్నారులకు దశలవారీగా సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

# వైద్య శిబిరానికి భారీ స్పందన

● మహదేవపూర్‌లో ఉచిత క్యాన్సర్, కంటి పరీక్షలు







**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 1, ప్రజావాణి:** మారుమూల ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.శుక్రవారం మహదేవపూర్ సామాజిక ఆసుపత్రిలో ఐడిబిఐ సహకారంతో హైదరాబాద్ ఎంఎన్‌జే ఆసుపత్రి, కరీంనగర్ ఓమెగా ఆసుపత్రి వైద్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత క్యాన్సర్, కంటి నిర్ధారణ వైద్య శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మహిళలను సర్వైకల్ క్యాన్సర్ నుంచి రక్షించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక పరీక్షలు నిర్వహించే కార్యాచరణను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా పేద కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా కాపాడటమే లక్ష్యమని చెప్పారు.ప్రజలకు హెల్త్ ఏటీఎం, ఈసీజీ, పీరిఫెరల్ పరీక్షలు వంటి ఆధునిక వైద్య సేవలు అందుబాటులోకి తీసుకువచ్చామని, హెల్త్ ఏటీఎం ద్వారా 64 రకాల పరీక్షలు వేగంగా నిర్వహించి ఐదేళ్ల పాటు భద్రంగా ఉండే హెల్త్ రికార్డు కార్డు అందజేస్తున్నామని తెలిపారు. కంటి పరీక్షల కోసం ప్రత్యేక యంత్రాలు, గుండె సంబంధిత సమస్యల గుర్తింపునకు ఈసీజీ సౌకర్యం కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.శిథిలావస్థలో ఉన్న మహదేవపూర్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆధునిక వసతులతో పునర్నిర్మించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. అలాగే ఆగస్టు 4న ఎంఎన్‌జే ఆసుపత్రి ఆధ్వర్యంలో మరో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించనున్నట్లు తెలిపారు.కాటారం డివిజన్ పరిధిలో 680 మందికి హైదరాబాద్‌లో ఉచిత కంటి ఆపరేషన్లు నిర్వహించామని, మంథని నియోజకవర్గ వ్యాప్తంగా ఇప్పటివరకు 45 వేల మందికి కంటి చికిత్సలు అందించామని మంత్రి వెల్లడించారు. ప్రజలు ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకుని ముందస్తు పరీక్షలు చేయించుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం మంత్రి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన వైద్య పరికరాలను పరిశీలించి వైద్యులను శాలువాలతో సత్కరించారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాశ్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. మధుసూదన్, ఆసుపత్రుల సమన్వయ అధికారి డా. శ్రీకాంత్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజాబాబు, ఆర్డీవో రవీందర్, ఎంపీడీవో రవీంద్రనాథ్, తహసీల్దార్ సత్యనారాయణ స్వామి, అంకాలజిస్టు డా. సంతోష్ రెడ్డి, ఐడిబిఐ మేనేజర్ చంద్ర మౌళీశ్వర రెడ్డి, ప్రజాప్రతినిధులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ పురపాలక సర్వసభ్య సమావేశంలో 36 ఎజెండా అంశాలకు ఆమోదం

- మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధ్యక్షతన సర్వసభ్య సమావేశం
- రాబోయే వినాయక నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు
- ఇండోర్ అధ్యయన యాత్రకు మున్సిపల్ కౌన్సిల్ పచ్చజెండా
- అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు: నోటీసులు ఇచ్చి అధికారులతో విచారిస్తాం
- రాజకీయాలకంటే పట్టణాభివృద్ధే ముఖ్యం: చైర్మన్
- గతంలో చేసిన పదవిపై వ్యామోహం తగ్గలేకే అనవసరపు విమర్శలు: పుల్కం రాజు




**ప్రజావాణి వేములవాడ టౌన్ 1 ఆగస్టు 2026** వేములవాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు అధ్యక్షతన శుక్రవారం కౌన్సిల్ సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణాభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి రూపొందించిన36 అంశాలతో కూడిన ఎజెండాను ప్రవేశపెట్టగా, పాలకవర్గ సభ్యులందరూ సమగ్రంగా చర్చించి ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశం అనంతరం చైర్మన్ పుల్కం రాజు మీడియాతో మాట్లాడుతూ కౌన్సిల్ నిర్ణయాలు, పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల వివరాలను వెల్లడించారు.
రాబోయే వినాయక చవితి పండుగను పురస్కరించుకుని గణేష్ నిమజ్జనం సందర్భంగా భక్తులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మున్సిపాలిటీ తరఫున చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లపై ప్రత్యేకంగా చర్చించినట్లు తెలిపారు. అలాగే స్వచ్ఛ భారత్ మిషన్ లో భాగంగా దేశంలోనే అత్యంత పరిశుభ్రమైన నగరంగా పేరుగాంచిన ఇండోర్ నగరాన్ని సందర్శించేందుకు నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లను తీసుకెళ్లాలని కౌన్సిల్‌లో తీర్మానించినట్లు చెప్పారు. అక్కడి చెత్త నిర్వహణ విధానాలు, తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా సేకరించడం, పచ్చదనం వ్యర్థాల నుంచి ఎరువుల తయారీ వంటి అంశాలపై ప్రత్యక్ష అవగాహన కల్పించడమే ఈ అధ్యయన యాత్ర ముఖ్య ఉద్దేశమని స్పష్టం చేశారు. ?ఈ కౌన్సిల్ సమావేశంలో పలువురు కౌన్సిలర్లు పట్టణంలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలపై అధికారులను ప్రశ్నించారని, దీనిపై వెంటనే స్పందించిన చైర్మన్.. అక్రమ కట్టడాలు చేపడుతున్న వారికి మున్సిపల్ అధికారుల ద్వారా నోటీసులు జారీ చేసి, పూర్తి విచారణ జరుపుతామని హామీ ఇచ్చారు. అలాగే కొన్ని వార్డుల్లో ఏళ్లుగా వేధిస్తున్న హద్దుల సమస్యలను కూడా త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.
స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేములవాడ పట్టణాభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. అందులో భాగంగా ఇటీవల రూ. 2.60 కోట్లతో సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ప్రారంభించుకున్నామని గుర్తుచేశారు. కొత్త పాలకవర్గం బాధ్యతలు స్వీకరించడానికి ముందే రూ. 15 కోట్ల నిధులతో పట్టణంలో వివిధ కులసంఘాల భవనాల నిర్మాణాలు, సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులు మంజూరు చేసి శరవేగంగా పూర్తి చేస్తున్నామని వివరించారు. ?ఒక్కరిద్దరూ కౌన్సిలర్లు ప్రతిపక్షంలో ఉన్నామనే భావనతో కౌన్సిల్ సమావేశాలను కావాలని అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, గతంలో అనుభవించిన పదవులపై వారికి ఇంకా వ్యామోహం తగ్గలేదని చురకలు అంటించారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల కౌన్సిలర్లను కలుపుకొని పోతూ పట్టణాన్ని అన్ని రంగాల్లో ప్రగతి పథంలో నడిపించడమే తమ ధ్యేయమని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, ప్రజలు భాగస్వాములైతేనే పట్టణం వేగంగా అభివృద్ధి చెందుతుందని పుల్కం రాజు పునరుద్ఘాటించారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు మరియు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

# సాధనపల్లి రోడ్డు మరమ్మతులు చేయించిన శాయంపేట పోలీసులు





**ప్రజావాణి శాయంపేట :** మండలంలోని సాధనపల్లి గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా రహదారిపై గుంతలు ఏర్పడి, పాఠశాల బస్సులు, విద్యార్థులు, గ్రామస్థులు మరియు ఇతర వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ విషయాన్ని గ్రామస్థులు శాయంపేట పోలీసుల దృష్టికి తీసుకువచ్చారు.దీనిపై వెంటనే స్పందించిన శాయంపేట పోలీసులు రహదారిపై కంకర మరియు డస్ట్ వేయించిమరమ్మతులు చేపట్టారు. దీంతో పాఠశాల బస్సులు, విద్యార్థులు, అత్యవసర సేవల వాహనాలు మరియు ఇతర వాహనాలు సురక్షితంగా,సాఫీగా రాకపోకలు సాగెలా చర్యలు తీసుకున్నారు.

# విశ్వశాంతి పాఠశాలలో అంగరంగ వైభవంగా బోనాల వేడుకలు





**రాయికల్;ఆగస్టు 01 (ప్రజావాణి)** రాయికల్ పట్టణంలోని విశ్వశాంతి ఉన్నత పాఠశాలలో శనివారం బోనాల పండుగను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు.ఈ వేడుకల్లో విద్యార్థినీలు అందరూ సాంప్రదాయ దుస్తులు ధరించి భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనం సమర్పించారు. పాఠశాల ప్రాంగణమంతా భక్తి భావంతో నిండిపోయింది. కార్యక్రమం లో పోతరాజు వేషధారణలో విద్యార్థులు చేసిన విన్యాసాలు,డప్పు చప్పుళ్లు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.చిన్నారుల ప్రదర్శనకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మచ్చ గంగాధర్ మాట్లాడుతూ, బోనాలు అనేది తెలంగాణ రాష్ట్ర పండుగని,ఆషాఢ మాసంలో మహాకాళి అమ్మవారికి కృతజ్ఞతగా జరుపుకుంటామని తెలిపారు.బోనం అంటే భోజనం అని, అన్నం, పాలు,బెల్లంతో నైవేద్యాన్ని అమ్మవారికి సమర్పిస్తామని వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మచ్చ లలిత, విద్యాన్వేష్,ఉపాధ్యాయులు మహేష్,రంజిత్, రజిత,సంజన,ఇందూజ, మంజుల, స్రవంతి,కవిత, సాయిహర్ష, దీపిక,శివాని, కళ్యాణి,మాలతి, అహల్య, గాయత్రీ, గీతారాణి, ప్రవళిక,కావ్య, ఉషారాణి,విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంథని నుంచి జేఎన్టీయూ కళాశాలకు బస్సులు నడపాలని వినతి

- మంత్రి శ్రీధర్ బాబు, ఆర్టీసీ ఆర్ఎం, మంథని డీఎంకు విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బంది విజ్ఞ‌ప్తి






**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 1, ప్రజావాణి:** రామగిరి మండలం పన్నూరు గ్రామంలోని జవహర్‌లాల్ నెహ్రూ టెక్నలాజికల్ యూనివర్సిటీ హైదరాబాద్ (జేఎన్టీయూహెచ్) యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, మంథనికి మంథని బస్టాండ్ నుంచి కళాశాల ప్రారంభ, ముగింపు సమయాల్లో టీజీఎస్ఆర్టీసీ బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని కోరుతూ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, కళాశాల సిబ్బంది రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు, మంథని ఆర్టీసీ డిపో మేనేజర్‌కు వినతిపత్రం సమర్పించారు. అలాగే కరీంనగర్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్, డిప్యూటీ రీజినల్ మేనేజర్‌లకు వాట్సాప్ ద్వారా వినతిపత్రాన్ని పంపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంథని పట్టణం, పరిసర ప్రాంతాల నుంచి సుమారు 20 మంది విద్యార్థులు, 25 మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ఇతర సిబ్బంది ప్రతిరోజూ ఆర్టీసీ బస్సుల్లో పన్నూరు ఎక్స్‌రోడ్ వరకు ప్రయాణించి, అక్కడి నుంచి దాదాపు కిలోమీటరున్నర దూరం నడిచి కళాశాలకు చేరుకోవాల్సి వస్తోందన్నారు. ఎండ, వర్షం, చలికాలాల్లో ఈ ప్రయాణం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని, ముఖ్యంగా మహిళా సిబ్బంది, విద్యార్థినులు సమయానికి కళాశాలకు చేరుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.ఈ సమస్యను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. విష్ణువర్ధన్ దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి మంత్రి శ్రీధర్ బాబు, కరీంనగర్ ఆర్టీసీ రీజినల్ మేనేజర్, మంథని డిపో మేనేజర్‌లకు వినతిపత్రాలు పంపించారు. మంథని--పెద్దపల్లి మార్గంలో జేఎన్టీయూ కళాశాల మీదుగా బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలని కోరారు.జేఎన్టీయూహెచ్ యూనివర్శిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, మంథనికి గణనీయ సంఖ్యలో విద్యార్థులు, సిబ్బంది మంథని, పెద్దపల్లి ప్రాంతాల నుంచి ప్రతిరోజూ ఆర్టీసీ రవాణాపైనే ఆధారపడుతున్నారని, ప్రస్తుతం సరైన బస్సు సౌకర్యం లేకపోవడంతో పన్నూరు ఎక్స్‌రోడ్ వద్ద దిగి కళాశాలకు నడిచి వెళ్లాల్సి వస్తోందని ప్రిన్సిపల్ లేఖలో పేర్కొన్నారు. విద్యార్థుల భద్రత, సమయపాలన దృష్ట్యా ఉదయం కళాశాల ప్రారంభ సమయం, సాయంత్రం ముగింపు సమయంలో మంథని, పెద్దపల్లి వైపులా క్రమం తప్పకుండా బస్సు సర్వీసులు నడపాలని ఆయన ఆర్టీసీ అధికారులను కోరారు.
ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్లు సింగారపు శివరామకృష్ణ, ఎస్. కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు పెండ్యాల రామ్‌కుమార్, చెన్నోజు రమేష్, ఏరువాక శ్రీనివాస్, విద్యార్థులు పెండ్యాల శ్రీనిధి, చెన్నోజు అఖిల, సిబ్బంది మాడిశెట్టి లక్ష్మీనారాయణ, చల్ల మనోహర్ రెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# మరోసారి మానవత్వం చాటుకున్న గోనెలసమ్మన్న

- దొరికినసెల్ ఫోన్ బాధితుడికి అందించిగోనెల సమ్మన్నముదిరాజ్



**జమ్మికుంట ఆగస్టు 01 (ప్రజావాణి)** కరీంనగర్ జిల్లావీణవంక మండలం మల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన గోనెల సమ్మన్న ముదిరాజ్ నిన్న అనగా తేదీ 31-7-2026 రోజున పెద్దపెల్లి జిల్లా గురాంపల్లి కి తన మిత్రుడు విద్యుత్ ఉద్యోగి పాలితపు గట్టయ్య అంత్యక్రియలకు హాజరై తిరిగి వస్తున్న క్రమంలో రాత్రి 8:30 గంటలకు కాల్వ శ్రీరాంపూర్ మండలం గూడెం బస్టాండ్ దగ్గర ఒక సెల్ ఫోన్ దొరికిందిఇట్టి విషయాన్ని సోషల్ మీడియాలో ప్రచారం చేయడం ద్వారా తెలుసుకున్న బాధితుడు హుజురాబాద్ నుండి పెద్దపల్లి వెళుతున్న తరుణంలో సెల్ ఫోన్ మార్గమద్యంలో పడిపోయిందని సమ్మన్నకు ఫోన్ చేయగా ఇంటికి రమ్మని తెలిపినాడుఈరోజు తేది:01-8-2026 ఉదయం 11:00 గంటలకు బాధితుడు విల్సన్ మల్లారెడ్డిపల్లికి వచ్చి తన వివరాలు తెలుపగా గ్రామస్తుల ఆధ్వర్యంలో గోనెల సమ్మన్న ముదిరాజ్ సెల్ఫోన్ అందించి మానవత్వం చాటుకున్నారుఈ సంధర్భంగా గ్రామస్తులుసమ్మన్నను అభినందించారుబాదితుడు విల్సన్ ధన్యవాదాలు తెలిపినాడు ఈకార్యక్రమంలో గోనెలసమ్మన్న ముదిరాజ్,గుమ్మడి సంపత్ రాయణవేణి చంద్రయ్యబాదితుడు విల్సన్ గ్రామస్తులు ముద్దసాని శంకరయ్య తదితరులు పాల్గొన్నారు

# సదరం--యూడీఐడీ కార్డుల జారీని వేగవంతం చేయాలి...!

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి :** అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సదరం-- యూడీఐడీ కార్డులు సకాలంలో అందేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టి, సర్టిఫికెట్ల జారీ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం సెర్ప్ సీఈఓ దివ్య సదరం-- యూడీఐడీ కార్డుల జారీ పురోగతిపై జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా గ్రామీణాభి వృద్ధి అధికారులు, ముఖ్య వైద్యాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు.సదరం--యూడీఐడీ కార్డుల జారీ పురోగతి, జిల్లాల వారీగా నమోదవుతున్న దరఖాస్తులు, పెండింగ్ కేసులు, కేంద్రాల పనితీరు, మౌళిక వసతులపై సెర్ప్ సీఈఓ వీసీ ద్వారా సమీక్ష నిర్వహించి పలు సూచనలు చేశారు.వీసీ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లాకలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వం సదరం-- యూడీఐడీ కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. తలసేమియా, సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులలో అర్హులైన వారందరికీ సదరం ధృవపత్రాల జారీని వేగవంతం చేయాలని సూచించారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సదరం-- యూడీఐడీ కార్డులు అందేలా క్షేత్రస్థాయిలో చురుకుగా పని చేయాలని సూచించారు. జిల్లాలో యూడీఐడీ మూల్యాంకన కేంద్రంలో అవసరమైన పరికరాలు, స్పెషలిస్ట్ వైద్యులు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల సేవలను పూర్తి స్థాయిలో వినియోగించుకుని దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లాలో నూతనంగా ఏర్పాటు చేసిన సదరం కేంద్రం వల్ల ప్రక్రియ మరింత క్రమబద్ధీకరించ బడిందని కలెక్టర్ తెలిపారు. అర్హులైన ప్రతి దివ్యాంగుడికి సకాలంలో సదరం-- యూడీఐడీ ధృవ పత్రాలు జారీకి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్, డిఆర్డిఓ శ్రీరామ్, సిపిఓ శ్రీనివాస్, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సంఘమిత్ర స్కూల్ ఆధ్వర్యంలో బద్దిపోచమ్మ అమ్మవారికి బోనాల వేడుక



**ప్రజావాణి వేములవాడ టౌన్ 1 ఆగస్టు 2026** వేములవాడ పట్టణంలోని సంఘమిత్ర స్కూల్ ఆధ్వర్యంలో శనివారం బద్దిపోచమ్మ అమ్మవారికి సంప్రదాయబద్ధంగా బోనాల వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.అనంతరం నిర్వహించిన బోనాల ఊరేగింపు భక్తిమయ వాతావరణంలో సాగి ఆకట్టుకుంది. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో ఉత్సాహంగా పాల్గొని వేడుకను విజయవంతం చేశారు. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేసే లక్ష్యంతో ప్రతి ఏడాది నిర్వహించే ఈ బోనాల వేడుకను పాఠశాల కుటుంబం భక్తి, శ్రద్ధలతో నిర్వహించింది.

# పేదల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- చెప్పిన హామీలన్నింటినీ నెరవేర్చుతున్నాం
- మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి





**అనంత పురం బ్యూరో ఆగస్టు 01 ప్రజా వాణి** అనంతపురం నగరంలోని 29వ డివిజన్‌లోని బూత్ నెం. 165 పరిధిలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి పాల్గొని వృద్ధాప్య పెన్షన్లు, వితంతు పెన్షన్లు అందజేశారు. ఇంటింటికి వెళ్లి ప్రజలను కలసి గత రెండేళ్ల లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు చైర్ పర్సన్ బల్లా పల్లవి వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో వృద్ధులకు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, వికలాంగులకు పింఛన్లు పంపిణీ అందించే వారని గతంలో రెండు వేల పెన్షన్ ను 3000 రూపాయలు చేసేందుకు ఐదు సంవత్సరాలు పట్టిందని అయితే కూటమి ప్రభుత్వంలో ఒకేసారి 4 వేల రూపాయలు పెన్షన్ ను పెంచడంతోపాటు ప్రతి నెల ఇంటింటికి వెళ్లి పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతోందని అన్నారు. వికలాంగులకు 6000 పెన్షన్ వికలత్వం 80% పైన ఉన్న వారికి ప్రతినెల 15 వేల రూపాయలు అందించడం జరుగుతోందన్నారు. ఎన్నికలు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ హామీలు అన్నింటినీ నెరవేర్చడం జరుగుతోందన్నారు. రాష్ట్రంలో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి పారిశ్రామిక వేత్తలు పరిశ్రమలు పెట్టడానికి ఆసక్తి చూపుతున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానులు అంటూ ప్రజలను మభ్యపెట్టి ప్రజలను అయోమయానికి గురిచేసారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర రాజధాని అమరావతిలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని అమరావతిని దేశంలో నెంబర్ వన్ రాజధానిగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నారన్నారు. ఇటీవల తల్లికి వందనం పేరుతో 67 లక్షల మంది తల్లులకు పదివేల కోట్ల రూపాయలు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. అనంతపురం ఉమ్మడి జిల్లాలో క్రియా పరిశ్రమను ఏర్పాటుచేసి వేలాదిమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించారని మార్కెట్ యార్డ్ చైర్ పర్సన్ బల్లా పల్లవి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి సరిపూ టి రమణ, టిడిపి నాయకులు మున్వర్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాల విపత్తుల పై అధికారుల సమావేశం..



**ప్రజావాణి,ఇనుగుర్తి:** వర్షాకాలం తో పాటు ఈ సమయంలో వచ్చే విపత్తులపై మండల కేంద్రం ఇనుగుర్తిలోని ఎంపీడీవో కార్యాలయంలో స్పెషల్ ఆఫీసర్ భాస్కర ఆదేశాల మేరకు ఎంపీడీవో పార్థసారథి అధ్యక్షతన శనివారం సమావేశం జరిగింది.దీనికి ఉప తహసీల్దార్ తరంగిణి తో పాటు లైన్ డిపార్ట్మెంట్ అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా అధికారులు విపత్తుల రకాలు, సహాయక చర్యల నిర్వహణ దశలు,మానవ కారకాల వలన సంభవించే ప్రమాదాలను ముందస్తుగా అంచనా వేయడం, వాటి ప్రభావాన్ని తగ్గించడం,ప్రాణ,ఆస్తి నష్టాలను నివారించడం, ఏ విధమైన ముందు జాగ్రత్తగా ఎటువంటి చర్యలు తీసుకోవాలో అంచనా వేశారు. అత్యవసర స్పందనపై సమగ్రంగా చర్చించారు. పలు శాఖల అధికారులు తమ శాఖలకు సంబంధించిన ప్రణాళికలను, సూచనలను వివరించారు.కార్యాక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ దుర్గ, మిషన్ భగీరథఏ,ఇరిగేషన్ ఏఈ లు,ఏఎస్ఐ మండల స్థాయి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పుట్టిన గంటలో శిశువులకు ముర్రుపాలు పట్టించాలి

- సర్పంచి నర్సింహా నాయక్ ఏసిడిపిఓ నీరజ
- కాస్య తండాలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



ప్రజావాణి,నెల్లికుదురు: పుట్టిన గంటలోపే పిల్లలకు ముర్రుపాలు పట్టించాలని సర్పంచి బోడ నర్సింహా నాయక్,ఏఐసిడిఎస్ సిడిపిఓ నీరజ అన్నారు.తల్లిపాల తోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యమని చెప్పారు. నెల్లికుదురు మండలం వావిలాల అంగన్వాడి సెక్టార్ కాస్య తండాలో సర్పంచ్ బోడ నర్సింహ నాయక్ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు.తల్లిపాలలోనే రోగనిరోధక శక్తి ఉంటుందన్నారు, శిశువులకు ఆరు మాసాలు వచ్చేంతవరకు క్రమం తప్పకుండా తాగించాలని సూచించారు. ఆరు నెలల అనంతరం హనుమంత ఆహారం ఇవ్వాలన్నారు.ప్రభుత్వం సరఫరా చేసే ఫీడింగును సద్వినియోగం చేసుకోవాలని చిన్నారులు గర్భిణీలు,బాలింతలకు సూచించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాలు విశిష్టత, పోషకాహారం పై వేసిన చార్టు ఆకట్టుకుంది.అనంతరం పుట్టిన ప్రతి బిడ్డకు ముర్రు పాలు పట్టిస్తామని గర్భిణీలు తల్లులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ నీరజ,పంచాయతీ కార్యదర్శి మహేష్, వార్డు సభ్యులు స్రవంతి, కాస్యతండా పరిధి అంగన్వాడీ టీచర్లు వరాలమ్మ,పద్మ, వావిలాల సెక్టార్ అంగన్వాడీ టీచర్లు, ఆయాలు గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలు పాల్గొన్నారు.

# కిచెన్ గార్డెన్ (పెరటి తోటల పెంపకం) ఏర్పాటు పై అవగాహన కార్యక్రమం



ప్రజావాణి గరిడేపల్లి 1ఆగస్టు 2026 గరిడేపల్లి మండలంలోని పొనుగోడు గ్రామంలో రైతులు మరియు గ్రామీణ మహిళలకు కిచెన్ గార్డెన్ ఏర్పాటు పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైతన్య యూనివర్సిటీ వ్యవసాయ విద్యార్థినిలు మాట్లాడుతూ ప్రతి కుటుంబం ఇంటి పరిసరాల్లో ఖాళీ స్థలాన్ని వినియోగించుకొని కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవడం ద్వారా తాజా, పోషక విలువలు అధికంగా ఉన్న, సురక్షితమైన కూరగాయలను ప్రతిరోజూ పొందవచ్చని తెలిపారు. అలాగే కుటుంబ పోషకాహారం మెరుగుపడటంతో పాటు కూరగాయలు కొనుగోలు ఖర్చు కూడా తగ్గుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బెండకాయ విత్తనాల విత్తే విధానంపై ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించి, నేల తయారీ, సరైన విత్తనాల దూరం, నీటి యాజమాన్యం, సేంద్రియ ఎరువుల వినియోగం, కలుపు నివారణ మరియు సమగ్ర చీడపీడల యాజమాన్య పద్ధతులను వివరించారు. అదనంగా, కిచెన్ గార్డెన్కు అవసరమైన వివిధ రకాల కూరగాయల విత్తనాలు కే.వి.కే గడ్డిపల్లిలో అందుబాటులో ఉన్నాయని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైతన్య డీమ్డ్ టు బీ యూనివర్సిటీ విద్యార్థినులు రితిక, స్నేహవల్లి, సుచరిత, అనూష, వినయశ్రీ, దివ్య మరియు రైతులు పాల్గొన్నారు.

# అంగన్వాడీలో తల్లిపాల వారోత్సవాలు





రాయికల్: ఆగస్టు01 (ప్రజావాణి)ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఆగస్టు 1 నుండి 7 వరకు జరిగే కార్యక్రమాలు శనివారం రాయికల్ మండలంలోని ఇటిక్యాల అంగన్వాడీ కేంద్రం-4లో ప్రారంభించారు.గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్ చేతుల మీదుగా ప్రారంభించిన ఈ కార్యక్రమానికి సిడిపిఓ జయప్రద అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా సిడిపిఓ జయప్రద మాట్లాడుతూ శిశువుల ఆరోగ్యానికి తల్లిపాలే సర్వోత్తమమని, గర్భిణులు తీసుకోవాల్సిన ఆహారం, శుభ్రత గురించి తల్లులకు అవగాహన కల్పించారు. అంగన్వాడీల్లో అందించే భోజన పోషక విలువలను వివరించారు.అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించి, అంగన్వాడీల్లో సేవలు అందించిన రిటైర్డ్ అంగన్వాడీ టీచర్లను సన్మానించారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు మమత, అనూహ్య, ఎం.సి డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ కొండయ్య,జెండర్ స్పెషలిస్టు స్వప్న, గౌతమి,హేమ, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, గర్భిణులు, బాలింతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నాలాలో గల్లంతు అయిన బాలయ్య కుటుంబానికి బీ.ఆర్.ఎస్ పార్టీ 50 వేలు ఆర్థిక సహాయం

- గాలింపు చర్యలు నత్తనడకన నడుస్తున్నాయి ఉద్యతం చేయాలి
- 5 రోజులు అయిన ఆచూకీ తెలియని వృద్ధుడి జాడ
- పై అధికారుల అలసత్వం,ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం
- బాధిత కుటుంబాన్ని వెంటనే ఆదుకోవాలి
- శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ డిమాండ్...





శేరిలింగంపల్లి,ఆగస్ట్ 01(మన సమగ్ర ప్రజావాణి):-శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ డివిజన్ ప్రేమ్ నగర్ నాలాలో గల్లంతు అయిన బాలయ్య పేద కుటుంబ సభ్యులకు తాత్కాలిక ఉపశమనం కోసం శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ తరుపున 50 వేల రూపాయల ఆర్థిక సహాయం చేయటం జరిగినది.నాలాలో గల్లంతు అయిన వ్యక్తి జాడ 5 రోజులు అయినా తెలియలేదు.పై అధికారుల పర్యవేక్షణ లోపం.ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం లోపం కనిపిస్తుంది.వెంటనే చొరవ తీసుకొని గల్లంతు అయిన వ్యక్తి ఆచూకీ కనుకొనడం,పేద కుటుంబంను ఆదుకోవాలని శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి బీ.ఆర్.ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు,సీనియర్ నాయకులు,మహిళ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్నేహితుడి కుటుంబానికి 'పదో తరగతి మిత్రుల' దాతృత్వం

- తల్లిదండ్రులను కోల్పోయి అనాధలుగా మారిన పిల్లలు
- స్నేహితుల తరపున రూ. 25 వేల ఆర్థిక సాయం



రేగొండ, ఆగస్టు 01 (మన ప్రజావాణి)అకాల మరణం చెందిన పాఠశాల మిత్రుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు పదో తరగతి పూర్వ విద్యార్థులు ఉదారత చాటుకుని మానవత్వాన్ని నిలబెట్టారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన కంచరకుంట్ల శ్రీనివాస్ రెడ్డి ఇటీవలే గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందారు.ఏడాది క్రితమే శ్రీనివాస్‌రెడ్డి భార్య కూడా మరణించడంతో, తల్లిదండ్రులను కోల్పోయిన ఇద్దరు పిల్లలు అనాథలుగా మారారు.ఈ విషయం తెలుసుకున్న ఆయన బాల్య మిత్రులు తక్షణమే స్పందించారు.2002వ సంవత్సరంలో శ్రీనివాస్ రెడ్డితో కలిసి పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒక్కటై తమ వంతు సహాయంగా రూ.25,000 ఆర్థిక సాయాన్ని సేకరించి శనివారం బాధిత కుటుంబానికి అందజేశారు.చిన్ననాటి మిత్రుడిని కోల్పోవడం అత్యంత బాధాకరమని,ఆ పిల్లలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రజిత,మంజుల,సువర్ణ, మనోహర్,చందు,రాజు,రాజేందర్,భాస్కర్,సంతోష్,అమరేందర్,తిరుపతి,మధుకర్,సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాల వారోత్సవాలు విజయవంతం చేయండి..

- జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు



అనంత పురం ఆగస్టు 01 ప్రజా వాణి జిల్లా వైద్యాధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు. శనివారం నుండి వారం రోజులపాటు తల్లులలో అమ్మ పాల ప్రాముఖ్యత వివరించేందుకు సన్నద్ధం కావాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు పిలుపు ఇచ్చారు. శనివారం స్థానిక సర్వజన ఆసుపత్రిలో తల్లిపాల వారోత్సవాల ప్రారంభోత్సవాన్ని డి ఎం అండ్ హెచ్ ఓ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పుట్టిన ప్రతి బిడ్డకు గంటలోపు తల్లిపాలు పట్టించాలని, ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలు మాత్రమే అందించాలని, అది రెండేళ్ల పాటు అనుబంధ ఆహారంతో పాటు కొనసాగించాలని అప్పుడే ఆరోగ్య వంతమైన బిడ్డ పెరుగుదల సాధ్యమవుతుందని దీనితో పాటు తల్లి పాలు అందించడం సహజ గర్భ నిరోధక పద్ధతి అని కూడా వివరించారు. సర్వజన ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ మల్లేశ్వరి మాట్లాడుతూ తల్లిపాలు అందించడంలో అనేక అపోహలు, మూఢనమ్మకాలు నవజాతి శిశువుల ఆరోగ్యాన్ని దెబ్బ తీయటమే కాకుండా శిశు మరణాలు పెరగడానికి కారణమవుతుందన్నారు. జిల్లా సెకండరీ హెల్త్ కోఆర్డినేటర్ డాక్టర్ డేవిడ్ సెల్విన్ రాజు మాట్లాడుతూ పసిబిడ్డల సంపూర్ణ ఆహారం తల్లిపాలని చెప్పారు. జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ప్రసన్న భారతి మాట్లాడుతూ చైతన్యం ద్వారా మాత్రమే ప్రతిబిడ్డకు తల్లిపాలు అందించడం సాధ్యమవుతుంది అన్నారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి సాజిదా బేగం మాట్లాడుతూ 100 శాతం తల్లులు తమ పిల్లలకు పుట్టిన వెంటనే పాలు ఇచ్చే విధంగా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ హేమలత వైద్యులు సుచిత్ర రవికుమార్ హరిణి శంకర్ నారాయణ, ఉమామహేశ్వరి జిల్లా మాస్ మీడియా అధికారి ఈ. నాగరాజు డిప్యూటీ డెమో లక్ష్మీనారాయణ హెచ్ఈఓ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రి విద్యానికేతన్‌లో ఘనంగా వనమహోత్సవం

- విద్యార్థులకు, తల్లిదండ్రులకు మొక్కల పంపిణీ




ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి ఆగస్టు 01పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్లో ఈరోజు వనమహోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు మరియు వారి తల్లిదండ్రులకు సుమారు 1050 మొక్కలు గులాబీ మందార గన్నేరు మరియు జామ సపోటా అంజీర్ మల్బరీ ఉసిరి సీతాఫలం మరియు వివిధ రకాల పూలు, పండ్ల, ఔషధ మొక్కలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా గాయత్రి విద్యాసంస్థల చైర్మన్ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం వనమహోత్సవాన్ని నిర్వహిస్తూ విద్యార్థుల్లో చిన్నప్పటి నుంచే ప్రకృతి పట్ల ప్రేమ, బాధ్యత, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు తమ ఇళ్ల వద్ద ఈ మొక్కలను నాటి సంరక్షించడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించడంతో పాటు, వాటి ద్వారా లభించే పూలు, పండ్లను ఆనందంగా వినియోగిస్తున్నారని తల్లిదండ్రుల నుంచి మంచి స్పందన లభిస్తోందని చెప్పారు. ఆ ప్రోత్సాహమే ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమాన్ని మరింత ఉత్సాహంగా నిర్వహించేందుకు స్ఫూర్తినిస్తోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా గాయత్రి విద్యానికేతన్ కరస్పాండెంట్ రజని దేవి మాట్లాడుతూ, పిల్లలను చిన్నప్పటి నుంచే ప్రకృతితో మమేకం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. వర్షాకాలం మొక్కలు నాటడానికి అత్యంత అనుకూలమైన సమయం కావడంతో ఈ సందర్భంగా మొక్కలను పంపిణీ చేసినట్లు వివరించారు. ప్రతి విద్యార్థి ఒక మొక్కను నాటి, దాని సంరక్షణ బాధ్యతను స్వీకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గాయత్రి విద్యానికేతన్ ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు తాము అందుకున్న మొక్కలను ప్రేమతో నాటి, వాటిని బాధ్యతగా సంరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు.

"పచ్చని చెట్లు... ప్రగతికి మెట్లు" అనే నినాదంతో నిర్వహించిన ఈ కార్యక్రమం అందరి ప్రశంసలను అందుకుంది.

# భ్రూణహత్యల నిరోధానికి పోలీస్ స్పెషల్ బ్రాంచ్ నిఘా సేవలు వినియోగించుకోవాలి..

- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్..లిల్







అనంతపురం బ్యూరో ఆగస్టు 01 ప్రజా వాణి :భ్రూణ హత్యల నిరోధానికి, నిఘా ఉంచేందుకు స్కానింగ్ సెంటర్ ల మీద ఆరోపణలు విచారించేందుకు పోలీస్ స్పెషల్ బ్రాంచ్ సేవలను వినియోగించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో భ్రూణహత్యల నిషేధ చట్టం అమలు కమిటీ జిల్లా స్థాయి సమావేశాన్ని (పిసిడిపీఎన్డిటి యాక్ట్, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ నిషేధిత చట్టంకి సంబంధించిన డిస్టిక్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ కమిటీ) జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ జడ్జ్ సత్యవాణి, ఫోక్సో కోర్ట్ జడ్జి చినబాబు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిసిడిపీఎన్డిటి చట్టం అమలును సమీక్షిస్తూ జిల్లాలో రోజురోజుకు క్షీణిస్తున్న లింగ నిష్పత్తి ఉన్న ఎల్లనూరు, వజ్రకరూరు మండలాల్లో జరిగిన అబార్షన్లు వివరాలను పరిశీలించి, ఆయా మండలాల్లో ప్రత్యేక శ్రద్ధతో అబార్షన్లకు కారణాలను విశ్లేషించాలని, సంబంధిత నివేదిక సమర్పించాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు. లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను వారీగా గుర్తించి అవగాహన శిబిరాలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. ప్రత్యేకంగా కొన్ని మండలాల్లో ఆడ సంతానం తక్కువగా నమోదు అవుతున్న దానికి కారణాలను గుర్తించాలని ఆదేశించారు. నిజంగా గర్భస్థ పిండ లింగ నిర్ధారణ జరిగి అబార్షన్లు జరిగి ఉంటే వివరాలు సేకరించి లింగ నిర్ధారణ జరిగిన స్కానింగ్ కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం ఏ.ఆర్.టి ఌ సరోగసి యాక్ట్ -2021 ఎలాంటి ఉల్లంఘనలు లేకుండా అమలు చేయాలని ఫోక్సో కోర్ట్ జడ్జి చినబాబు ఆదేశించారు. ఇందుకు సంబంధించి జిల్లాలో 12 ఏ.ఆర్.టి హాస్పిటల్స్ ఉండగా, ఆయా ఆస్పత్రులను తనిఖీ చేయాలని, ఆయాచోట్ల ఆన్లైన్లో ఫిర్యాదుల నమోదుకు సాఫ్ట్వేర్ అభివృద్ధి చేయాలన్నారు.అనంతరం రెడ్స్ స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో వెట్టిచాకిరి అనేది లోతుగా పాతుకుపోయిన ఒక మోసం, తదితర పోస్టర్లను జిల్లా కలెక్టర్, ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ జడ్జ్, ఫోక్సో కోర్ట్ జడ్జి, తదితరులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్ కన్వీనర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు, ఆర్డిటి హెల్త్ డైరెక్టర్ డాక్టర్ దుర్గేష్, గైనకాలజిస్ట్ డా.సుచిత్ర, రెడ్స్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు భానుజా, సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.రమేష్, జిల్లా మాస్ మీడియా అధికారి ఈ.నాగరాజు, డిప్యూటీ డెమో లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఆరోగ్య విద్యాధికారులు వేణు గోపాల్, విజయ భాస్కర్, వెంకటేశ్వర్లు, న్యాయ సలహాదారు ఆశారాణి, కిరణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీ వై జె ఫ్ ) ప్రతినిధుల మర్యాదపూర్వక భేటీ







మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 01 సంగారెడ్డి జిల్లా ప్రతినిధితెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీ వై జె ఫ్ ) ఫౌండర్స్ కమిటీ చైర్మన్ శ్రీ పి.వి. ప్రభాకర్ రావు, మాజీ ప్రధానమంత్రి, భారతరత్న శ్రీ పి.వి. నరసింహారావు తనయుడిని ఆయన కార్యాలయంలో టీ వై జె ఫ్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు, సీనియర్ జర్నలిస్ట్ డా. జితేందర్ రావు తనుగుల, టీ వై జె ఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్, టీ వై జె ఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటికాల వెంకటేశం, టీ వై జె ఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కామగల్ల నరేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్ గుప్తా,సంగారెడ్డి పట్టణ ఉపాధ్యక్షులు మహేందర్ తో పాటు పలువురు టీ వై జె ఫ్ సభ్యులు పాల్గొన్నారు.ఈ భేటీలో ఫెడరేషన్ భవిష్యత్ కార్యాచరణ, జర్నలిస్టుల సంక్షేమం, యువ జర్నలిస్టుల సమస్యలు, వారి హక్కులు, మీడియా రంగంలో ఎదురవుతున్న సవాళ్లు, జర్నలిస్టుల అభివృద్ధి తదితర ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా చర్చించారు.అలాగే, తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్‌ను రాష్ట్రవ్యాప్తంగా మరింత బలోపేతం చేయడం, జర్నలిస్టులను ఐక్యంగా ముందుకు తీసుకెళ్లడం, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడం వంటి అంశాలపై చర్చలు జరిగాయి.ఈ సందర్భంగా పి.వి. ప్రభాకర్ రావు విలువైన సూచనలు, మార్గదర్శకాలను పాటిస్తూ ఫెడరేషన్ భవిష్యత్ కార్యక్రమాలను సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్తామని టీ వై జె ఫ్ ప్రతినిధులు హామీ ఇచ్చారు.

జర్నలిస్టుల సంక్షేమం, హక్కులు, అభివృద్ధి కోసం ఐక్యంగా పనిచేస్తూ తెలంగాణ యూత్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్‌ను మరింత శక్తివంతమైన వేదికగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని ఈ సందర్భంగా ప్రతినిధులు స్పష్టం చేశారు.

# పెనుగంచిప్రోలు మండల విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షుడిగా తునికిపాటి వైకుంఠ చారి ఏకగ్రీవ ఎన్నిక

**పెనుగంచిప్రోలు ఆగస్టు 1 మన ప్రజావాణి** పెనుగంచిప్రోలు గ్రామంలో ని ఈరోజు న విశ్వబ్రాహ్మణ సంఘనికి ఈరోజు ఎన్నిక నిర్వహించడం జరిగింది. ఎన్టీఆర్ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్షులు పెంట సాయికిరణ్ ఆదేశాల మేరకు, జిల్లా కోశాధికారి ధనుమూరి వెంకట లక్ష్మీ నరసింహ చారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పెనుగంచిప్రోలు మండల విశ్వబ్రాహ్మణ సంఘ అధ్యక్ష పదవికి తునికిపాటి వైకుంఠ చారి ని మండల విశ్వబ్రాహ్మణ సంఘీయులందరూ ఏకాభిప్రాయంతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సంఘ పెద్దలు, జిల్లా నాయకులు మాట్లాడుతూ, త్వరలోనే పెనుగంచిప్రోలు మండల విశ్వబ్రాహ్మణ సంఘ కమిటీని కూడా ఏకాభిప్రాయంతో ఏర్పాటు



చేయనున్నట్లు తెలిపారు. సంఘ బలోపేతం, విశ్వబ్రాహ్మణుల ఐక్యత, సంక్షేమమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ తునికిపాటి శివ, ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షుడు తునికిపాటి రాంబాబు, జిల్లా కోశాధికారి ధనుమూరి వెంకట లక్ష్మీ నరసింహ చారి, తునికిపాటి రామాచారి, తునికిపాటి బ్రహ్మం, జిల్లా నాయకులు పులికొండ సాంబశివరావు, కల్లూరు శ్రీనివాస చారి, రంగు ఈశ్వర చారి, చల్లాల శ్రీనివాస చారి, ధనుంజయ్ చారి, ఈశ్వర చారి, నంచర్ల బ్రహ్మం, నంచర్ల వెంకటాచారి, నంచర్ల పుల్లయ్య చారి, నంచర్ల శివరామకృష్ణ, చల్లాల కృష్ణమాచారి తదితరులు పాల్గొని నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# చెంగిచెర్లలో మంచినీటి సరఫరా పెంచండి

- జలమండలి అధికారులకు విజ్ఞప్తి చేసిన కాంగ్రెస్ నేతలు



**మేడిపల్లి ఆగస్టు 01(మన ప్రజావాణి)**మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని చెంగిచెర్ల డివిజన్లో గత కొంతకాలంగా బోరు బావులు ఎండిపోయి, మున్సిపల్ వాటర్ సరిగ్గా రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారు. ఈ నేపథ్యంలో చెంగిచెర్ల బోడుప్పల్ డివిజన్ పరిధిలో మంచినీటి సరఫరా పెంచాలని,దినం విడిచి దినం నిరంధించాలని కోరుతూ మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్,మాజీ కార్పొరేటర్ కొత్త చందర్ గౌడ్,సీనియర్ నాయకులు కుర్రి శివశంకర్,తదితరులు జలమండలి డైరెక్టర్ సరిత,మేనేజర్ యాదగిరి లను మర్యాద పూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. సానుకూ లంగా స్పందించిన జలమండలి అధికారులు పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తులు చేసి,క్రమం తప్పకుండా మంచినీరు అందిస్తామని హామీ ఇచ్చారు.

# అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్‌లో మూడు రోజుల ప్రత్యేక ఉచిత వైద్య శిబిరం

- యూరాలజీ క్యాంప్ ప్రముఖ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డా జి మోహన్ చంద్ ఆధ్వర్యంలో
- అత్యాధునిక పరీక్షలు నిపుణుల వైద్య సేవలు
- మూత్రంలో రక్తం కనిపించడం కిడ్నీ/ వెన్ను నొప్పి కిడ్నీలో రాళ్లుమూత్ర నాళాల ఇన్ఫెక్షన్లు ప్రోస్టేట్ గ్రంధి పెరుగుదల

**జమ్మికుంట ఆగస్టు 01 (ప్రజావాణి)**అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ వరంగల్ ఆగస్టు మూత్రం సమయంలో మంట తరచుగా మూత్రం రావటం మూత్రంలో రక్తం కనిపించడం కిడ్నీ/ వెన్ను నొప్పి కిడ్నీలో రాళ్లు మూత్ర నాళాల ఇన్ఫెక్షన్లు ప్రోస్టేట్ గ్రంధి పెరుగుదల సమస్య సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో అపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్ కొత్తపేట వరంగల్ ఆధ్వర్యంలో ఈ నెల 03, 04, 05 తేదీల్లో ప్రత్యేక యూరాలజీ క్యాంప్ నిర్వహించనున్నట్లు ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించిందిఈ క్యాంప్‌లో ప్రముఖ కన్సల్టెంట్ యూరాలజిస్ట్ డా. జి మోహన్ చంద్ రోగులను ప్రత్యక్షంగా పరీక్షించి వ్యాధి తీవ్రతను అంచనా వేసి అవసరమైన చికిత్సపై సమగ్ర సలహాలు అందించనున్నారుక్యాంప్ సందర్భంగా కంప్లీట్ బ్లడ్ కౌంట్ షుగర్ పరీక్ష, కంప్లీట్ మూత్ర పరీక్ష, క్రియాటినిన్ అల్ట్రా సౌండ్ స్కానింగ్ వైద్యుల సలహా మేరకుఅందించబడతాయి అంతేకాకుండా ఇతర



ఇన్వెస్టిగేషన్స్ పైన 50 శాతం వరకు ప్రత్యేక తగ్గింపు కూడా అందుబాటులో ఉంటుందని ఆసుపత్రి యాజమాన్యం తెలిపిందిఈ క్యాంప్ ప్రతిరోజూ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నిర్వహించబడుతుంది. కిడ్నీ సమస్యలను ప్రారంభ దశలోనే గుర్తించి సరైన చికిత్స తీసుకోవడం ద్వారా తీవ్రమైన ఆరోగ్య సమస్యలను నివారించే అవకాశం ఉంటుందని వైద్యులు తెలిపారుప్రజలు ముందస్తుగా తమ పేర్లు నమోదు చేసుకుని ఈ అరుదైన అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆసుపత్రి యాజమాన్యం కోరిందిస్థలంఅపోలో రీచ్ ఎన్ఎస్ఆర్ హాస్పిటల్,




కొత్తపేట క్రాస్ రోడ్ అరేపల్లి వరంగల్ 506006. అపాయింట్‌మెంట్ వివరాలకు: 94598 75555

# విబిజీ రామ్ జీ జెఏసి పెన్ డౌన్ నిరసనకు ఫీల్డ్ అసిస్టెంట్లకు సంబంధం లేదు

- ఎంపీడీవోకు వినతి పత్రం అందజేత



**రాయికల్; ఆగస్టు01 (ప్రజావాణి) :**విబిజీ రామ్ జీ పథకంలో పనిచేస్తున్న ఏపివో, ఈసీ, టిఏ,సివో ఉద్యోగస్తులు ప్రకటించిన రోజువారి పెన్ డౌన్ నిరసన కార్యక్రమానికి ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎలాంటి సంబంధం లేదని రాయికల్ మండల ఫీల్డ్ అసిస్టెంట్లు స్పష్టం చేశారు. ఈ మేరకు మండల ఫీల్డ్ అసిస్టెంట్లు ఎంపీడీవో బింగి చిరంజీవి కి శనివారం వినతి పత్రం అందజేశారు. రాయికల్ లో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఫీల్డ్ అసిస్టెంట్లు మాట్లాడుతూ, ప్రస్తుతం ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో నిరుపేదలకు ఉపాధి కల్పించేందుకు, జలసిరి పనులు,ఫారం పాండ్లు,ఇంకుడు గుంతల నిర్మాణం వంటి కీలకమైన పనులను ఫీల్డ్ అసిస్టెంట్లు నిర్వహిస్తున్నారని తెలిపారు. అందువల్ల పెన్ డౌన్ నిరసనలో తాము పాల్గొనడం లేదని, విధులను యథావిధిగా కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల కమిటీ సభ్యులు కనికరపు లక్ష్మణ్, మహమ్మద్ నషీర్, తిరుపతి, బైరి శ్రీనివాస్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆర్యవైశ్య యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా మాడూరి ముక్తేశ్వర్



**రేగొండ ఆగస్టు 01 ( మన ప్రజావాణి ):** తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర యువజన సంఘం కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన మాడూరి ముక్తేశ్వర్ ను నియమిస్తున్నట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు శిరుప అనిల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముక్తేశ్వర్ ఆర్యవైశ్య సంఘం రేగొండ మండల అధ్యక్షులుగా, జిల్లా సంఘం నాయకులుగా అనేక సేవలు అందించారు. ఆయన సేవలను గుర్తించి ఆ రాష్ట్ర కమిటీ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర కార్యదర్శిగా నియామకమైన మాడూరి ముక్తేశ్వర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంత పెద్ద పదవి అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు శిరుప అనిల్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు పవిత్రం శ్రీనివాస్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తన నియమకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా, మండల ఆర్యవైశ్య సంఘం నాయకులకు, బంధుమిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో రాష్ట్ర యువజన సంఘం కార్యదర్శిగా ఆర్యవైశ్య సంఘానికి మరిన్ని సేవలు అందిస్తానని తెలిపారు.

# ఫిట్స్‌తో ట్రాక్టర్‌పై నుంచి కిందపడి డ్రైవర్ దుర్మరణం

- పొలం దున్నుతుండగా జరిగిన దుర్ఘటన
- ఘనపూర్ గ్రామంలో హృదయవిదారక ఘటన.
- కన్నీరుమున్నీరైన కుటుంబ సభ్యులు

**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 1:**రోజూ కుటుంబ పోషణ కోసం శ్రమించే ఓ డ్రైవర్... వ్యవసాయ పనిలో సాయం చేస్తూ విధి వక్రించడంతో ప్రాణాలు కోల్పోయాడు. నంగునూరు మండలం ఘనపూర్ గ్రామంలో చోటుచేసుకున్న ఈ ఘటన గ్రామస్థులను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. ఘనపూర్ గ్రామానికి చెందిన బత్తుల బాపురాజు (39) వృత్తిరీత్యా డ్రైవర్. కుటుంబ పోషణ కోసం కష్టపడి పనిచేసే ఆయన, శుక్రవారం వ్యవసాయ భూమిలో ట్రాక్టర్‌తో దుక్కి దున్నుతున్న సమయంలో అకస్మాత్తుగా ఫిట్స్ రావడంతో ట్రాక్టర్‌పై నుంచి కిందపడిపోయాడు. దురదృష్టవశాత్తు ట్రాక్టర్ వెనుక ఉన్న కేజ్ వీల్స్ ఆయన శరీరంపై నుంచి వెళ్లడంతో తీవ్ర గాయాలయ్యాయి. తోటి రైతులు, గ్రామస్థులు వెంటనే స్పందించి బాపురాజును సిద్దిపేటలోని ప్రభుత్వ ఆసుపత్రి, తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ వార్త తెలిసిన వెంటనే కుటుంబ సభ్యులు,బంధువులు ఆసుపత్రికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. బాపురాజు సౌమ్య స్వభావం కలిగిన వ్యక్తిగా గ్రామంలో మంచి పేరు సంపాదించుకున్నారని గ్రామస్థులు గుర్తుచేసుకున్నారు. కుటుంబ బాధ్యతల కోసం నిరంతరం శ్రమించే ఆయన అకాల మరణం గ్రామ ప్రజలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. మృతుడి కుమారుడు బత్తుల సాయి చరణ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజగోపాల్‌పేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ టి. వివేక్ తెలిపారు. ఈ విషాద ఘటన మరోసారి వ్యవసాయ పనుల్లో భద్రతా జాగ్రత్తల ప్రాధాన్యతను గుర్తుచేస్తోంది. ముఖ్యంగా ఫిట్స్ వంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ట్రాక్టర్లు, భారీ యంత్రాలను నడిపేటప్పుడు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు, నిపుణులు సూచిస్తున్నారు. ఒక కుటుంబానికి ఆధారంగా నిలిచిన వ్యక్తిని కోల్పోవడంతో ఆ ఇంట్లో తీవ్ర విషాదం నెలకొంది.

# ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వార్షికోత్సవాలు...!

- పాల్గొన్న రాయగూడెం గ్రామ సర్పంచ్ బోయిన వేణు



**నేలకొండపల్లి ప్రతినిధి, మన ప్రజావాణి ఆగస్ట్ 1 శనివారం** ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలో ఐ సి డి ఎస్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లిపాల వార్షికోత్సవాల కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయిన వేణు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఐ సి డి ఎస్ పార్వతి హెచ్ఎం ఏ ఎన్ ఎం బోయిన హుస్సేన్ అంగన్వాడీ టీచర్లు పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారుద

# ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉంది...

- ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య.

**ఆగస్టు 01 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు.**ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు అంశం పై ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య ఆలేరు పట్టణ ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో శనివారం రోజు నిర్వహించిన మీడియా సమావేశం పాల్గొని మాట్లాడుతూ ఆలేరు రెవెన్యూ డివిజన్ అంశం పై అఖిలపక్షాలు కలిసి ధర్నా నిర్వహించడం ప్రజా స్వామ్యంలో వారి హక్కే నని అన్నారు. అయితే ప్రజలను తప్పుదోవ పట్టించేలా సత్యానికి దూరంగా వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని స్పష్టం చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఆలేరు రెవెన్యూ డివిజన్ గురించి ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. ఆ సమయం లో అసెంబ్లీలో ఈ అంశాన్ని ఎన్నిసార్లు ప్రస్తావించారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్నప్పుడు చేయలేని పనిని ఇప్పుడు రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను రెచ్చగొట్టేందుకు ఉపయోగించు కోవడం బాధాకరమని అన్నారు. ఆలేరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు పై తాను అసెంబ్లీ లో రెండుసార్లు ప్రస్తావించానని తెలిపారు. తిరుమలపూర్ బహిరంగ సభలో కూడా ఈ డిమాండ్‌ను ప్రజల ముందుంచామని , మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో ప్రత్యేకంగా చర్చించినట్లు వెల్లడించారు. ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధించడమే తన లక్ష్యమని , ఈ అంశాన్ని నిరంతరం ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తున్నానని పేర్కొన్నారు. గత ప్రభుత్వం 25 రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేసినప్పటికీ ఆలేరును ఎందుకు విస్మరించిందని ప్రశ్నించారు. ఇప్పుడు అదే పార్టీ నాయకులు జెండాలు



పట్టుకుని నిరసనలు చేయడం ప్రజలు గమ నిస్తున్నారన్నారు. ఆలేరు అభివృద్ధి విషయంలో తమ ప్రభుత్వం చిత్త శుద్ధితో పనిచేస్తోందని చెప్పారు. మల్లాపూర్‌లో మెడికల్ కాలేజీ నిర్మిస్తామని ప్రకటించినా అమలు చేయలేక పోయారని విమర్శించారు. అయితే తమ ప్రభుత్వం 20 ఎకరాల్లో మెడికల్ కాలేజీకి శంకుస్థాపన చేసిందని తెలిపారు. ఆలేరు పట్టణ అభివృద్ధికి పలు కార్యక్రమాలు చేపట్టామని, సుమారు 500 మంది లబ్ధిదారులకు కొత్త రేషన్ కార్డులు అందించామని చెప్పారు. పట్టణంలో సుమారు 200 ఇళ్లను మంజూరు చేశా మని , తెలంగాణ రాష్ట్రం లో ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో ఆలేరు మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. గత పదేళ్లలో తీసుకొచ్చిన నిధులతో పోలిస్తే కేవలం రెండున్నర సంవత్సరాల్లోనే భారీ స్థాయిలో అభివృద్ధి నిధులు తీసుకొచ్చామని పేర్కొన్నారు. రూ. 44 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించామని , తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే అండర్ పాస్ నిర్మాణం ప్రారంభమై త్వరలో ప్రజలకు అందు బాటులోకి రానుందని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీలో ఆధునిక మున్సిపల్ కార్యాలయ భవనాల నిర్మాణం చేపడు తున్నామని చెప్పారు. బహదూర్‌పేట చెరువును సుమారు రూ. 2.5 కోట్లతో అభివృద్ధి చేశామని , గత ప్రభుత్వం పదేళ్లలో తీసు కొచ్చిన నిధులకు సమానంగా తాము రెండున్నర సంవత్స రాల్లోనే సుమారు రూ. 70 కోట్ల అభివృద్ధి నిధులు తీసుకొచ్చామని తెలిపారు. వచ్చే నెలలో మరో రూ.10 కోట్ల నిధులు తీసుకు రానున్నట్లు వెల్ల డించారు. కొలనుపాక-- కాల్వపల్లి వంతెన నిర్మాణ పనులు వేగంగా కొన సాగుతున్నాయని,ఆలేరు నియోజక వర్గ సమగ్ర అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రతి పక్షాలకు తన విజ్ఞప్తి ఒక్కటేనని, ప్రజల ప్రయోజనాల కోసం అందరూ కలిసి పని చేయాలని కోరారు. ఆలేరు రెవెన్యూ డివిజన్ సాధన కోసం సహకరించాలని , అనవసర రాజకీయాలు కాకుండా అభివృద్ధికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. “ఆలేరు అభివృద్ధే మా ధ్యేయం...రెవెన్యూ డివిజన్ సాధనే మా లక్ష్యం.” అని ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఆయిలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి , మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ , ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ సిబ్బంది సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి.

- పోకల వెంకటేశ్వర్లు సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు



**ప్రజావాణి గరిడేపల్లి 1 ఆగస్టు 2026** ఉపాధి హామీ పథకంలో ప్రారంభమైన దగ్గరనుంచి పనిచేస్తున్న సిబ్బంది ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయించుకుంటూ, వారిని రెగ్యులర్ చేయకపోవడం, పనికి తగ్గ వేతనాలు ఇవ్వకపోవడం చాలా బాధాకరమని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉపాధి హామీ పథకాన్ని అమలు చేస్తున్నదని, దానికి సిబ్బంది కష్టపడి పనిచేస్తూ ప్రభుత్వానికి గౌరవం తీసుక రావడం తో పాటు పేద ప్రజలకు కూడా పని దినాలు కల్పిస్తున్నారని,అటువంటి వారికి ప్రభుత్వం వేతనాలను పెంచాల్సినది పోయి వారిని సమ్మె వరకు తీసుక రావటం శోచనీయం అని,ప్రభుత్వం ఇప్పటికైనా వెంటనే వారితో చర్చించి వెంటనే వారి సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

## సీపీఎస్ స్కూల్ ప్రాంగణంలోని అంగన్వాడీ కేంద్రం చుట్టూ పిచ్చి మొక్కల పెరుగుదల.. చిన్నారుల భద్రతపై ఆందోళన




**మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 01 (జోగిపేట )సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** జోగిపేట పట్టణంలోని సీపీఎస్ స్కూల్ ప్రాంగణంలో ఉన్న అంగన్వాడీ కేంద్రం చుట్టుపక్కల పిచ్చి మొక్కలు, గడ్డి అధికంగా పెరిగి నిర్లక్ష్యానికి గురైనట్లు కనిపిస్తోంది. ఈ పరిస్థితి వల్ల చిన్నారులు, అంగన్వాడీ సిబ్బంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెరిగిన పిచ్చి మొక్కల కారణంగా పాములు, విషపురుగులు సంచరించే ప్రమాదం ఉందని, చిన్నారుల భద్రతకు ముప్పుగా మారే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితులు పరిశుభ్రత, భద్రత పరంగా సమస్యలను పెంచే అవకాశం ఉందని పలు ప్రాంతాల్లో కూడా ఆందోళనలు వ్యక్తమయ్యాయి. అధికారులు వెంటనే స్పందించి అంగన్వాడీ కేంద్రం పరిసరాల్లో పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించి, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

# పెనుమూరులో ఎం.టీ.ఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



**పెనుమూరు (ప్రజావాణి ప్రతినిధి) ఆగస్ట్ 1:** రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాల మేరకు, ప్రభుత్వ విప్ మరియు జీడీ నెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం. థామస్ గారి సూచనలతో కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఎం.టీ.ఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమాన్ని పెనుమూరు మండలం, పెనుమూరు పంచాయతీలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది సమక్షంలో అర్హులైన లబ్ధిదారులకు ఇంటి వద్దే పెన్షన్లను అందజేశారు. కార్యక్రమంలో పెనుమూరు మాజీ సర్పంచ్ పెద్దినేని కృష్ణమూర్తి నాయుడు పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తూ వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు మరియు ఇతర అర్హులైన లబ్ధిదారులకు ప్రతి నెలా సకాలంలో పెన్షన్లు అందేలా చర్యలు చేపడుతోందని ఈ సందర్భంగా తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, తమ గడప వద్దకే వచ్చి పెన్షన్ అందజేయడం సంతోషకరమని అభిప్రాయపడ్డారు.

# అమృతతుల్యం... ఈ స్నేహ బంధం



**చెన్నారావుపేట ఆగస్టు 01 ప్రజావాణి** ప్రపంచంలో మంచి స్నేహాన్ని మించిన గొప్ప వరం మరొకటి లేదని, స్వచ్ఛమైన స్నేహబంధం జీవితాంతం నిలిచిపోతుందని ప్రముఖ రచయిత సిలువేరు మహేందర్ అన్నారు. చిన్ననాటి నుంచి కపటం లేకుండా 'అరేయ్, ఒరేయ్' అంటూ పలకరించుకునే స్నేహితుల పిలుపులు మనుషులకు ఎప్పటికీ మరుపురాని తియ్యటి జ్ఞాపకాలుగా మిగిలిపోతాయని చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తోడబుట్టిన రక్తసంబంధీకులు సైతం ఆస్తుల పంపకాలు, పెద్దరికాల పట్టింపులతో దూరమయ్యే పరిస్థితులు నేడు కనిపిస్తున్నాయని, కానీ ఎలాంటి అంతరాలు చూడకుండా ఉన్నంతలో సంతోషాన్ని పంచుకునేది ఒక్క స్నేహబంధమేనని కొనియాడారు. కష్టాల్లో అండగా నిలిచి, బాధల్లో ఓదార్పునిస్తూ, చదువు మరియు భవిష్యత్తు ఆశయాల ఎంపికలో సరైన మార్గదర్శకత్వం వహించే స్నేహితులు జీవితానికి కొండంత బలాన్నిస్తారని పేర్కొన్నారు. పొరపాట్లు జరిగినప్పుడు వేలెత్తి చూపకుండా సున్నితంగా సరిదిద్దే నీడలా స్నేహితుడు వెంట ఉంటాడని తెలిపారు. జీవితంలో బాధ్యతల భారం పెరిగి, ఒంటరితనం వేధించే సమయంలో ఉపశమనాన్ని ఇచ్చేది ఆత్మీయ స్నేహమేనని, అందుకే మనతో భావసారూప్యత కలిగిన వారిని స్నేహితులుగా ఎంచుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు.

# వాహనం ధ్వంసం, వస్తువులు చోరీ



**చెన్నారావుపేట ఆగస్టు 01ప్రజావాణి :** మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో గుర్తుతెలియని దుండగులు బీభత్సం సృష్టించారు. గ్రామానికి చెందిన మురహరి విజయ్ కుమార్ తన ఇంటి ముందు పార్క్ చేసిన వాహనాన్ని దుండగులు ఎత్తుకెళ్లారు. వాహనంలో ఉన్న బ్యాటరీతో పాటు ఇతర విలువైన వస్తువులను అపహరించి, అనంతరం వాహనాన్ని ధ్వంసం చేశారు. ఆపై ఊరి చివర ఉన్న చెట్ల పొదల్లో పడేసి పరారయ్యారు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. అయితే, ఈ ఘటన వెనుక తెలిసిన వారి ప్రమేయం ఉండే అవకాశం ఉందని స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## శ్రీబుగులోని వెంకటేశ్వర స్వామి ఆటో యూనియన్ సభ్యులకు యూనిఫాంలు మరియు ఐడి కార్డులు అందజేసిన గోరికొత్తపల్లి ఎస్‌హెచ్‌ఓ శ్రీ తిలోక్ నాథ్ రెడ్డి



**రేగొండ మండల రిపోర్టర్ , ఆగస్టు 01 (మన ప్రజావాణి)** ఈ రోజు గోరికొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీ బుగులోని వెంకటేశ్వర స్వామి ఆటో యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గోరికొత్తపల్లి ఎస్‌హెచ్‌ఓ శ్రీ తిలోక్ నాథ్ రెడ్డి పాల్గొని ఆటో యూనియన్ సభ్యులకు యూనిఫాంలు మరియు గుర్తింపు కార్డులు (ID Cards) అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌ఓ గారు మాట్లాడుతూ, ప్రతి ఆటో డ్రైవర్ తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ (RC), ఇన్సూరెన్స్, పొల్యూషన్ అండర్ కంట్రోల్ (PUC) సర్టిఫికేట్ మరియు ఇతర అవసరమైన చెల్లుబాటు అయ్యే పత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. అతివేగంగా (Rash Driving) వాహనం నడపకూడదని, ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని, ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా ఆటో డ్రైవర్లు ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు

# తల్లిపాలు శిశువుకు సంపూర్ణ ఆహారం.. తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం

**షాద్‌నగర్, ప్రజావాణిఆగస్టు 1:** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా షాద్‌నగర్ "ఏ" అవుట్‌రీచ్ ఏరియా పరిధిలోని 6వ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. చిన్‌చోడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాధి నిరోధక కార్యక్రమంలో పాల్గొన్న తల్లులకు హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు తల్లిపాల ప్రయోజనాలపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తల్లిపాలు శిశువుకు ప్రకృతి ప్రసాదించిన సంపూర్ణ ఆహారమని, పుట్టిన తొలి గంటలోనే తల్లిపాలను ప్రారంభించాలని సూచించారు. పుట్టిన తర్వాత తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అనంతరం అదనపు ఆహారం ప్రారంభించినప్పటికీ రెండు సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం తల్లిపాలను కొనసాగించడం శిశు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. తల్లిపాల ద్వారా శిశువుకు అవసరమైన అన్ని పోషకాలు సమృద్ధిగా అందుతాయని,




రోగనిరోధక శక్తి పెరిగి విరేచనాలు, న్యూమోనియా, చెవి ఇన్ఫెక్షన్ల వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుందని వివరించారు. అలాగే మెదడు ఎదుగుదల, జ్ఞాపకశక్తి, మేధస్సు అభివృద్ధికి తల్లిపాలు కీలకమని పేర్కొన్నారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లికి కూడా అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని, ప్రసవానంతరం గర్భాశయం త్వరగా సాధారణ స్థితికి చేరుకోవడం, రక్తస్రావం తగ్గడం, రొమ్ము మరియు అండాశయ క్యాన్సర్ ప్రమాదం తగ్గడం వంటి ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. కుటుంబానికి ఆర్థికంగా కూడా ఇది ఎంతో ఉపయోగకరమని చెప్పారు. ప్రసవం తర్వాత మొదట వచ్చే పసుపు రంగు ముర్రుపాలు (కలోస్ట్రం) శిశువుకు తొలి టీకా వంటివని, ఇందులో అధికంగా యాంటీబాడీలు ఉండటంతో వాటిని తప్పనిసరిగా శిశువుకు ఇవ్వాలని తల్లులకు సూచించారు. అదేవిధంగా, తొలి ఆరు నెలలు నీరు, తేనె, గ్లూకోజ్ నీరు లేదా ఇతర ఆహార పదార్థాలు ఇవ్వకూడదని, శిశువుకు అవసరమైనప్పుడు పగలు, రాత్రి తరచుగా తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా బాల అమృతం వినియోగం, ప్రయోజనాలపై కూడా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ జయమ్మ, ఏఎన్ఎం ఇస్తేరు రాణి, ఆశా కార్యకర్తలు, తల్లులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ ను సందర్శించిన బల్లా పల్లవి

**అనంతపురం ఆగస్టు 01 ప్రజా వాణి** అనంతపురం నగర సమీపంలో ఉన్న మార్కెట్ యార్డ్‌ను చైర్ పర్సన్ బల్లా పల్లవి శనివారం సందర్శించారు. రైతులతో కలిసి ఉచిత భోజన కార్యక్రమంలో పాల్గొని ,వారి సమస్యలు, అవసరాలను తెలుసుకున్నారు. ప్రతి శనివారం రైతులకు అందించే భోజన సదుపాయం ఎలా ఉంటుంది అని రైతులతో చైర్ పర్సన్ బల్లా పల్లవి అడిగి తెలుసుకున్నారు. రైతులతో చైర్ పర్సన్ మాట్లాడినప్పుడు గత 25 సంవత్సరాల నుంచి మార్కెట్కు వస్తున్నామని అయితే ఏ చైర్మన్ కూడా ఇలాంటి వసతులు కల్పించలేదని మీరు మహిళ అయినప్పటికీ రైతులకు నిరంతరం అందుబాటులో ఉంటూ మాకు మౌలిక వసతులు కల్పిస్తున్నారని రైతులు తమ ఆనందాన్ని వెలిబుచ్చారు. మీలాంటి సమర్థవంతమైన నాయకురాలు ఉంటే మాకు న్యాయం





జరుగుతుందని వారు పేర్కొన్నారు. అనంతరం మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ బల్లాపల్లవి వ్యాపారస్తులతో, రైతులతో మాట్లాడారు.

# పర్యావరణానికి మణి హారం పచ్చని చెట్లు---ప్రగతికి మెట్లు..

- గ్రామ ప్రజలు బాధ్యతగా ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలీ
- గ్రామంలో ఇంటింటికి మొక్కలు పంపిణీ చేసిన గ్రామ సర్పంచ్ బోయ అశోక్

**షాద్ నగర్ ప్రజావాణి ఆగస్టు 01:** షాద్ నగర్ నియోజకవర్గంలోని కొందుర్గ్ మండలంలోని పర్వతాపూర్ గ్రామంలో హరితహారం కార్యక్రమాన్ని చాలా చక్కగా నిర్వహించారు వారు గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి పర్యావరణ ప్రాణ వాయువునిచ్చే మొక్కలను పంపిణీ చేశారు ఈసందర్భంగా గ్రామ సర్పంచ్ బోయ అశోక్ మాట్లాడుతూ ఒక్కో కుటుంబం లో ఎంత మంది ఉంటే అని మొక్కలను నాటాలని వాటిని చాలా బాధ్యతగా




తీసుకొని పెంచి పెద్దవి చేయాలని కోరారు -- అవి మన గ్రామాన్ని మరింత పచ్చదనంతో, పరిశుభ్రంగా ఉంచుతూ జీవావరనాన్ని మందరికి ఎక్కువగా పంచుతాయి అన్నారు మొక్కలు నేటి అవసరం మాత్రమే కాదు,రాబోయే తరాలకు మనం అందించే అమూల్యమైన కానుక అందుకు మనందరం విధిగా మొక్కలు నాటే కార్యక్రమం ఒక బాధ్యతగా తీసుకుందాం మరి అలాగే మొక్కలు ఏపుగా పెరిగి మంచి వాతావరణాన్ని ఇవ్వటమే కాకుండా వేసవిలో చల్లటి గాలిని సకాలంలో మంచి వర్షాలను మంచి పాడి పంటలను మరి ముఖ్యంగా మన గ్రామాలను సకల ఐశ్వర్యాలతో ఉంచటానికి తోడ్పడతాయి అని తెలిపారు..ఈ కార్యక్రమంలో సర్పంచ్ బోయ అశోక్ ,ఉపసర్పంచ్ దామోదర్ రెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ కాశ జంగయ్య ,వార్డు మెంబర్ మరాఠి సురేష్ , స్కూల్ టీచర్ హారిక కాశ వరలక్ష్మి , దర్గ వెంకటయ్య మరియు గ్రామస్తులు,పాల్గొని సహకరించిన గ్రామ పెద్దలకు, మహిళలకు, యువతకు మరియు గ్రామ ప్రజలందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.

# చిన్నకంజర్ల జీపీఓపై అవినీతి ఆరోపణలు.. విధుల నుంచి తొలగించాలని సీపీఎం డిమాండ్

- తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించిన సీపీఎం నాయకులు
- సమగ్ర విచారణ చేపట్టి రైతులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి

**పటాన్‌చెరు, ఆగస్టు 1 (ప్రజావాణి):** పటాన్‌చెరు మండలంలోని చిన్నకంజర్ల గ్రామ జీపీఓ బండారి రాజుపై అవినీతి, అక్రమాల ఆరోపణలు చేస్తూ ఆయనను తక్షణమే విధుల నుంచి తొలగించి సమగ్ర విచారణ చేపట్టాలని సీపీఎం పటాన్‌చెరు డివిజన్ కార్యదర్శి బి. నాగేశ్వరరావు సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. శనివారం సీపీఎం పటాన్‌చెరు ఏరియా కమిటీ ఆధ్వర్యంలో పటాన్‌చెరు తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం నాగేశ్వరరావు మాట్లాడుతూ, చిన్నకంజర్ల గ్రామంలోని సర్వే నంబర్ 113లో పారిశ్రామిక పార్కుల ఏర్పాటు కోసం ప్రభుత్వం రైతుల నుంచి సుమారు 185



ఎకరాల భూమిని సేకరిస్తోందని తెలిపారు. గ్రామసభలో ఎకరానికి రూ.28 లక్షల నష్టపరిహారం ప్రకటించగా, ఇప్పటికే రెండు దఫాలుగా 75 ఎకరాలు, మరో 50 ఎకరాలకు నష్టపరిహారం చెల్లించారని పేర్కొన్నారు అయితే ఈ ప్రక్రియలో జీపీఓ బండారి రాజు కొందరు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులతో కలిసి రైతుల నుంచి అక్రమంగా లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. భూ రికార్డులను తారుమారు చేయడంతో పాటు పట్టాదారు పాస్‌పుస్తకాలు, ఎంజాయ్‌మెంట్ హక్కులు ఉన్న రైతులకు కూడా పూర్తి స్థాయిలో నష్టపరిహారం అందకుండా అడ్డుకుంటున్నారని విమర్శించారు. గ్రామంలో ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన అధికారి వెంచర్లలోని కార్యాలయాల నుంచి విధులు నిర్వహిస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, మధ్యవర్తుల ద్వారా డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని అన్నారు. దీంతో పలువురు రైతులు భయాందోళనలకు గురై డబ్బులు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. రైతుల జీవితాలతో చెలగాటమాడుతున్న జీపీఓ బండారి రాజుపై సమగ్ర విచారణ జరిపించి వెంటనే విధుల నుంచి తొలగించాలని సీపీఎం డిమాండ్ చేసింది. ఈ విషయంలో చర్యలు తీసుకోకపోతే సోమవారం సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేసి ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోచయ్య, కిషన్‌తో పాటు సీపీఎం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్షణ

- మాతా శిశు సంరక్షణ ఆఫీసర్ డాక్టర్ .మీనా.డాక్టర్ త్రివేణి.




**సిద్దిపేట ఆగస్టు 01( ప్రజావాణి )** సిద్దిపేట జిల్లా గజ్వేల్. జిల్లామాత శిశు సంరక్షణ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిద్దిపేట జిల్లా మాత శిశు సంరక్షణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ మీనా ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి డాక్టర్ మీనా గారు మాట్లాడుతూ తల్లిపాలు చాలా శ్రేష్టమైనవని అందులో అన్ని రకాల పోషక పదార్థాలు ఉంటాయని, వ్యాధి నిరోధక శక్తిని పెంచుతుందని,తల్లిపాలు పాపకు అమృతం తో సమానం అన్నారు. పాపకు 6 నెలల వరకు తల్లిపాలు మాత్రమే త్రాగించాలన్నారు. తర్వాత అనుబంధ ఆహారం ఇవ్వాల్సి అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ త్రివేణి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు శ్రీరామరక్ష అని కొనియాడినారు. తల్లిపాలు పాపకు ఇన్ఫెక్షన్ రాకుండా ఉపయోగపడతాయన్నారు. పాలు ఇవ్వడం ద్వారా తల్లికి ప్రయోజనాలను వివరించారు. తల్లికి రొమ్ము క్యాన్సర్ రాకుండా తల్లి ఆరోగ్యంగా ఉండడానికి దోహదపడుతుందన్నారు. డాక్టర్ శాంతంరెడ్డి మాట్లాడుతూ పాపకు గంటకొకసారి పాలు ఇవ్వాలని . తల్లి పాపకు పాలు ఇచ్చేటప్పుడు కూర్చుండి, కంగారు పద్ధతిలో పాలు ఇవ్వాలన్నారు. తల్లిపాలు ఖర్చు లేని వాని డబ్బా పాలు ఆరోగ్యానికి మంచిది కాదన్నారు. ఈ కార్యక్రమంలోడాక్టర్ వినోద్, మాత శిశు సంరక్షణ కేంద్రం నర్సింగ్ సూపరింటెండెంట్ సువర్ణ, హెడ్ నర్స్ జగదాంబ, వీణ, నర్సింగ్ ఆఫీసర్ మేరీ పుష్ప, ఇన్ఫెక్షన్ కంట్రోల్ నర్సింగ్ ఆఫీసర్ రజిత, నర్సింగ్ ఆఫీసర్స్ సరళ, నాగేశ్వరి, జ్యోతి, హరిత, రేణుక, కనుక లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ దేవసాని వాసుదేవ్ బాలింతలు, గర్భవతులు, హాస్పిటల్ స్టాఫ్, పారామెడికల్ సిబ్బంది, సానిటరీ సిబ్బంది, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత...

- మొక్కలు నాటిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.
- జూనియర్ కళాశాల ప్రాంగణంలో వన మహోత్సవం.





**ఆగస్టు 01 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు**యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రాంగణంలో శనివారం రోజు నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమం లో భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం మాట్లాడుతూ భువనగిరి నియోజకవర్గ వ్యాప్తంగా 5 నుంచి 6 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యంగా ప్రణాళికాబద్ధం గా విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపడు తున్నట్లు తెలిపారు. భువనగిరి పట్టణంలో 60 వేల మొక్కలు నాటే లక్ష్యంతో వన మహోత్సవ కార్యక్రమాలను నిర్వ హిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. పర్యావరణం బాగుంటేనే మానవ మనుగడ సురక్షితంగా ఉంటుందని , పచ్చదనం పెంపు ద్వారా స్వచ్ఛమైన గాలి , ఆరోగ్యకరమైన వాతావరణం అందుబాటు లోకి వస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొని పర్యావరణ పరి రక్షణకు తమ వంతు బాధ్యతగా సహక రించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. “మొక్కలు నాటడం మాత్రమే కాదు , వాటిని సంరక్షించి పెంచడమే మనందరి బాధ్యత” అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నేడు నాటిన ప్రతి మొక్కను కాపాడుతూ, భావితరాలకు పచ్చని , ఆరోగ్యకరమైన వాతా వరణాన్ని అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భువనగిరి మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి , వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల , మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ రెడ్డి , జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తీ , జిల్లా అటవీ శాఖ అధికారి సుధాకర్ రెడ్డి , భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ , మున్సిపల్ కౌన్సిలర్లు , అటవీ శాఖ అధికారులు , మున్సిపల్ అధికారులు , కళాశాల అధ్యాపకులు , విద్యార్థులు , పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా శ్రీపతి బాపూరావు పదవీ బాధ్యతల స్వీకారం



**జైపూర్, (ఆగస్టు 01),ప్రజావాణి:** మంచిర్యాల జిల్లా జైపూర్ ఇన్‌చార్జ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ)గా మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపూరావు శనివారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా వ్యవహరించిన జి. సత్యనారాయణ నుండి బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మండల పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది బాపురావు ను మర్యాదపూర్వకంగా కలిసి, పూలమొక్కలు అందించి, శాలువాతో ఘనంగా సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఏ. సత్యనారాయణ, టి. శ్రీనివాస్, పి. సురేష్, బి. శ్రావణ్ కుమార్, ఎస్. రాకేష్, బి. వెంకటేష్, ఎం. భాస్కర్, బి. ఉదయ్ కుమార్, బి. సురేందర్, ఏ. రమాదేవి, డి. తిరుమల, ఎస్. సుప్రియ మరియు ఎంపీడీఓ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ శ ఇంద్రావతి, జూనియర్ అసిస్టెంట్ ఐ. తిరుపతి, టైపిస్ట్ మధుసూదన్, కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం

- ఏ సి డి పి ఓ కమలాదేవి
- ముర్రుపాల పై అవగాహన కల్పించాలి: ఎంపీడీవో






**ప్రజావాణి,ఇనుగుర్తి:**తల్లిపాలతోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఏ సి డి పి ఓ కమలాదేవి అన్నారు. పుట్టిన గంటలోపే పిల్లలకు ముర్రుపాలు పట్టించాలని బాలింతలకు తల్లులకు సూచించారు. తల్లిపాల తోనే పిల్లలకు సంపూర్ణ ఆరోగ్యమని చెప్పారు. ఇనుగుర్తి మండలం అయ్యగారిపల్లిలో అంగన్వాడి ఇన్చార్జి టీచర్ ఎం వి లక్ష్మి ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. దీనికి ఆమె హాజరై తల్లిపాలలోనే రోగనిరోధక శక్తి ఉంటుందన్నారు, శిశువులకు ఆరు మాసాలు వచ్చేంతవరకు క్రమం తప్పకుండా తాగించాలని సూచించారు. ఆరు నెలల అనంతరం హనుమంత ఆహారం ఇవ్వాలన్నారు. ప్రభుత్వం సరఫరా చేసే ఫీడింగును సద్వినియోగం చేసుకోవాలని చిన్నారులు గర్భిణీలు,బాలింతలకు సూచించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాలు విశిష్టత, పోషకాహారం పై వేసిన చార్టు ఆకట్టుకుంది. అనంతరం పుట్టిన ప్రతి బిడ్డకు ముర్రు పాలు పట్టిస్తామని గర్భిణీలు తల్లులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ దుర్గ గర్భిణీలు బాలింతలు కిశోర బాలికలు పాల్గొన్నారు.

**తల్లులకు అవగాహన కల్పించాలి: ఎంపీడీవో**

అప్పుడే పుట్టిన చిన్నారులకు ముర్రుపాలు పట్టించడం పై తల్లులకు పరిపూర్ణ అవగాహన కల్పించాలని ఎంపీడీవో పార్థసారథి ఐసిడిఎస్ అధికారులకు అంగన్వాడీ టీచర్లకు సూచించారు. తల్లిపాలలో ఉన్న రెసిస్టెన్స్ పవర్ విశిష్టతను అర్థమయ్యేలా చెప్పాలన్నారు. తల్లిపాలు బిడ్డలకు మొదటి టీకా వంటివని, రోగాలు రాకుండా కాపాడే అమృతమని చెప్పారు. ప్రపంచ తల్లి వారోత్సవాలు పురస్కరించుకొని ఎంపీడీవో కార్యాలయం ఎదుట మండల వైద్యాధికారి డా.సురేష్ తో పాటు పలువురు అధికారులతో కలిసి ఎంపీడీవో తల్లిపాల వారోత్సవాల ఫ్లెక్సీ ని, గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారోత్సవాలలో తల్లిపాలు ఆవశ్యకతపై ప్రతి సెంటర్లో వివరించాలని సంబంధిత అంగన్వాడీలకు సూచించారు.

# ఈర్య తండాలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు



**చెన్నారావుపేట ఆగస్టు 01 ప్రజావాణి** చెన్నారావుపేట మండలంలోని ఈర్య తండాలో అంగన్వాడీ టీచర్ మేడి సరోజన ఆధ్వర్యంలో శనివారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ చేపట్టి, తల్లిపాలు, ముర్రుపాలు తాగించడం వల్ల కలిగే ప్రయోజనాలపై మహిళలకు అవగాహన కల్పించారు. పుట్టిన గంటలోనే ముర్రుపాలు పట్టించడం వల్ల శిశువుల్లో రోగనిరోధక శక్తి పెరుగుతుందని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలని ఆమె సూచించారు. గర్భిణులు, కిశోర బాలికలు ఐరన్ మాత్రలతో పాటు పోషకాహారం తీసుకోవడం వల్ల తల్లి, బిడ్డ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. అనంతరం పాలు పట్టే సరైన విధానంపై అవగాహన కల్పించిన ఈ కార్యక్రమంలో పలువురు బాలింతలు, గర్భిణులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ టెక్కం సుధాకర్ కుటుంబాన్ని పరామర్శించిన

- మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 01:**జూలపల్లి మండలం అబ్బాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ టెక్కం సుధాకర్ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి శనివారం వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా దివంగత టెక్కం సుధాకర్ కుమారుడు టెక్కం చైతన్యతో పాటు కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం టెక్కం సుధాకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. అలాగే దివంగత టెక్కం సుధాకర్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జూలపల్లి సర్పంచ్ అనూష అనిల్, పెద్దాపూర్ సర్పంచ్ శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ ఎడ్ల అశోక్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీతారామాంజనేయ స్వామి ఆలయంలో అన్న ప్రసాద వితరణ...

- పాల్గొన్న భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.
- సీతారామాంజనేయ సహిత సంతోషి మాతలనకు ప్రత్యేక పూజలు.



**ఆగస్టు 01 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు** భువనగిరి పట్టణ శ్రీ సీతారామాంజనేయ సహిత సంతోషిమాత ఆలయంలో ఆలయ చైర్మన్ చాగంటి సురేష్ ఆధ్వర్యంలో నిర్వ హించిన అన్నదాన కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో శ్రీ సీతా రామాంజనేయ స్వామి వారిని , సంతోషిమాత అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వ హించిన ఆలయ చైర్మన్ ని , ఆలయ నిర్వా హకులను ఎమ్మెల్యే అభినందించారు. భక్తు లకు సేవ చేయడం గొప్ప పుణ్యకార్యమని , ఇటు వంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఐక్యతశ, మానవతా విలువలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి , వైస్ చైర్మన్ పోతంశెట్టి మంజుల , జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తీ , పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూర వెంకటేశ్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు , భక్తులు , స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# క్షతగాత్రులకు సత్వర సేవలు అందించాలి

- 108 అంబులెన్స్ ను తనిఖీ చేసిన మేనేజర్ కుమార స్వామి



**జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ధర్మారం, ఆగస్టు 01 (ప్రజావాణి):**ఆపదలో ఉన్న క్షతగాత్రులకు సత్వర సేవలు అందించాలని పెద్దపల్లి 108 జిల్లా మేనేజర్ జంపాల కుమారస్వామి పేర్కొన్నారు. శనివారం ధర్మారం మండల కేంద్రంలోని 108 అంబులెన్స్ ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అంబులెన్స్ లోని ఔషధాలను, వైద్య పరికరాలను పరిశీలించి రికార్డులు తనిఖీ చేశారు. మండలంలో అందుతున్న 108 సేవలు, సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపర సంజీవిని 108 అంబులెన్స్ సేవలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో అంబులెన్స్ ఈఎంటి ఆరె సతీష్, పైలట్ మారం రమేష్ లు ఉన్నారు.

# కమలాపూర్ ఆదర్శంగా నిలుస్తుంది





**ప్రజావాణి 1 ఆగస్టు 2026** కమలాపూర్ వీణా గుండె బాబు కమలాపూర్ ఊరు కోసం ఒక్కరోజు శ్రమదానం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పారిశుద్ధ్య పరిరక్షణ చర్యలు మొక్కలు నాటే కార్యక్రమంతో కమలాపూర్ గ్రామం అన్ని గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తుందని కమలాపూర్ వీణా గుండె బాబు అన్నారు స్వచ్ఛ కమలాపూర్ లక్ష్యంగా కమలాపూర్ గ్రామపంచాయతీ పాలకమండలి ఆధ్వర్యంలో 15వ వారం ఊరు కోసం ఒక్కరోజు శ్రమదానం కార్యక్రమం నిర్వహించారు గ్రామపంచాయతీ పాలకమండలి సిబ్బంది వైద్యులు వైద్య శాఖ సిబ్బందితో కలిసి వీణా కమలాపూర్జఎజ ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో శ్రమదానంలో పాల్గొన్నారు ఆస్పత్రి ఆవరణంలో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను గడ్డి శుభ్రం చేసి మొక్కలను నాటారు ఈ సందర్భంగావీణా మాట్లాడుతూ కమలాపూర్ గ్రామపంచాయతీ పాలక మండలి ఒక్కరోజు శ్రమదానం కార్యక్రమాన్ని పటిష్టాత్మకంగా తీసుకుని ప్రతి శనివారం శ్రమదానం చేస్తూ గ్రామాన్ని బాగు చేసుకోవడంతో పాటు పచ్చదనం పెంపొందించుకునేందుకు చేస్తున్న కృషి అభినందనీయం అన్నారు గ్రామాల్లో జనాభాకు సరిపడా సిబ్బంది లేకపోవడం నిధుల గురక కారణంగా పారిశుద్ధం పేర్కొన్న నేపథ్యంలో చాలా గ్రామస్తులు భాగస్వాములను చేసి పారిశుద్ధ పరిరక్షణ చర్యలు చేపట్టడం శుభ సూచికమన్నారు కమలాపూర్ గ్రామం అన్ని గ్రామాలకు ఆదర్శంగా నిలవడంతో పాటు జాతీయస్థాయి రాష్ట్రస్థాయిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా గుర్తింపు తెచ్చుకునే అంతవరకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు హాస్పటల్ సూపర్డెంట్ చందు నాయక్ మాట్లాడుతూ ఆసుపత్రి ఆవరణంలో గ్రామపంచాయతీ సర్పంచ్ పాలకమండలి సభ్యులు శ్రమదానంతో శుభ్రం చేయడం సంతోషంగా ఉంది ఇంతకాలం పేరుకుపోయిన చెత్తాచెదారం శుభ్రమై పిచ్చి మొక్కలు తొలగించడంతో ఆసుపత్రి ఆవరణం చాలా శుభ్రంగా మారింది గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమం చేపట్టడం మంచి పరిణయం అన్నారు సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల శ్రమ విలువను గ్రామస్తులకు తెలియజేసి గ్రామస్తులను పారిశుద్ధ్య పరిరక్షణ అభివృద్ధిలో భాగస్వాములు చేయడమే ఊరి కోసం ఒక్కరోజు శ్రమదానా కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు వార్డ్ నెంబర్లు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఏపీ ఓపెన్ స్కూల్ 10వ తరగతి ఇంటర్మీడియట్ అడ్మిషన్ల పై అవగాహన.



**ఎస్ఆర్ పురం ఆగస్టు 1 ప్రజావాణి:** ఎస్ఆర్ పురం మండలంలోని పాఠశాల నందు ఏపీ ఓపెన్ స్కూల్ పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ కోర్సులపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఓపెన్ స్కూల్ జిల్లా సమన్వయకర్త మరియు అసిస్టెంట్ కమిషనర్ జయ ప్రకాష్ నాయుడు పాఠశాల నందు ఉపాధ్యాయులతో కలిసి ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు మరియు నమోదు కార్యక్రమాల పైన అవగాహన కలగజేయడం జరిగింది. అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ జిల్లాలో ఓపెన్ స్కూల్ అడ్మిషన్ నమోదు శాతం పెంచాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సబర్మతి గారు, ఎస్ఆర్ పురం హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస రావు గారు అంగన్వాడీ కార్యకర్తలు మరియు సచివాలయం సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం



**బీర్కూర్:** బీర్కూర్ మండల కేంద్రంలోని మంజీర నది పరివాహక ప్రాంతంలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన చెక్‌డ్యామ్ పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కెసిఆర్) చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ధర్మతేజ మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన చెక్‌డ్యామ్ నిర్మాణం పూర్తికావడంతో ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ చెక్‌డ్యామ్ వల్ల భూగర్భ జలాలు పెరిగి, బోర్లలో నీటి మట్టం మెరుగుపడి వరి సహా ఇతర పంటల సాగుకు అనుకూల పరిస్థితులు ఏర్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ నాయకులుమెరిల్ శ్రీనివాస్,మాజీ జిల్లా రైతుబంధు అధ్యక్షులు దుద్దాల అంజి రెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు ఎలమంచిలి శ్రీనివాస్, నర్ల రత్న కుమార్, జుబేర్, చిదరి బాలకృష్ణ, శివకుమార్, రమేష్, సంతోష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎన్నికలపై అవగాహన కల్పించేందుకు కాకతీయ హై స్కూల్ లో మాక్ ఎలక్షన్




**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 1, ప్రజావాణి:** విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు పెంపొందించడం, ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించడం లక్ష్యంగా కాకతీయ హై స్కూల్ లో శనివారం మాక్ ఎలక్షన్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం నిర్వహించే ఎన్నికల మాదిరిగానే నామినేషన్ల దాఖలు, ప్రచారం, రహస్య ఓటింగ్, బ్యాలెట్ బాక్స్ ద్వారా ఓటింగ్, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన వంటి అన్ని దశలను విద్యార్థుల సమక్షంలో నిర్వహించారు. ప్రతి విద్యార్థి తన ఓటు హక్కును వినియోగిస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ ఎలక్షన్ లలో హెడ్ బాయ్ గా బి.కౌశిక్, హెడ్ గర్ల్ విశ్వశ్రీ ,స్పోర్ట్ సెక్రటరీ ఓంకార్, డిప్యూటీ హెడ్ బాయ్ శ్రీ నాగచైతన్య, డిప్యూటీ హెడ్ గర్ల్ అంజలి ప్రియ, గెలుపొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ,సామాజిక కార్యకర్త, కనుకుంట్ల స్వామి వచ్చేసి విద్యార్థులకు భారత ప్రభుత్వం నిర్వహించే ఎలక్షన్ ల గురించి వివరించి, ఓటు హక్కు ఉపయోగం తెలియజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ, చిన్నప్పటి నుంచే విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థ, ఓటు హక్కు విలువ, బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాల్సిన అవసరంపై అవగాహన కల్పించేందుకు ఈ మాక్ ఎలక్షన్ నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఎన్నికల ప్రక్రియను ప్రత్యక్షంగా తెలుసుకుని, ఓటు యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకున్నారని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో చైతన్యవంతమైన పౌరులను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని ఎలక్షన్‌ను విజయవంతం చేశారు.

## పాముల సంచారంతో భయాందోళన వెంటనే స్పందించిన కౌన్సిలర్



**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా ఆగస్టు,01:** వికారాబాద్‌లోని 31వ వార్డు శివరాం నగర్ కాలనీలో పాముల సంచారంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. విషయాన్ని వెంటనే స్థానిక కౌన్సిలర్ దుర్గం మల్లికార్జున గౌడ్ దృష్టికి తీసుకువెళ్లగా, ఆయన తక్షణమే స్పందించి జేసీబీ సహాయంతో పారిశుధ్య పనులను ప్రారంభించారు. కాలనీలోని పిచ్చి మొక్కలు, పొదలను తొలగించడంతో పాటు శిథిలావస్థకు చేరిన పాడుపడిన గోడలను తొలగించి ప్రాంతాన్ని శుభ్రం చేయించారు. ప్రజా సమస్యపై వెంటనే స్పందించి ప్రమాదాన్ని నివారించిన కౌన్సిలర్ చర్య పట్ల స్థానిక కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిష్టాత్మక అల్పాహార పథకం ప్రారంభం





**మేడిపల్లి ఆగస్టు 01( మన ప్రజావాణి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అల్పాహార పథకం (01-08-2026) నుండి ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభమైంది. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మేడిపల్లి ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు ఎల్. సత్యప్రసాద్ తమ పాఠశాలలో అల్పాహార పథకం అమలును పరిశీలించి,విద్యార్థులకు అందిస్తున్న అల్పాహారం నాణ్యత,పరిశుభ్రత, వడ్డింపు విధానాన్ని పరిశీలించారు. అనంతరం ఎంపీపీఎస్ మేడిపల్లి ఎంపీపీఎస్ కమలనగర్ పాఠశాలల్లో అల్పాహార పథకం అమలును పర్యవేక్షించి అవసరమైన సూచనలు చేశారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బందికి కూడా అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాలను విస్తరించి అమలు చేయడం విశేషం. ఈ పథకం ద్వారా విద్యార్థులకు పౌష్టికాహారం అందడంతో పాటు వారి ఆరోగ్యం,హాజరు శాతం, విద్యా ప్రగతి మరింత మెరుగుపడుతుందని ప్రధానోపాధ్యాయులు ఎల్. సత్యప్రసాద్ తెలిపారు.

## ఉపాధిహామీ క్షేత్రసహాయకుల సంఘం హనుమకొండ జిల్లాకమిటీ ఎన్నిక.

- హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎదురుగట్ల రాజేష్



**ఎల్కతుర్తి,ప్రజావాణి న్యూస్:-** మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం (విబిజిరామ్ జి) క్షేత్ర సహాయకుల సంఘం హనుమకొండ జిల్లా కమిటీని హన్మకొండ పబ్లిక్ గార్డెన్ లో ఎన్నుకోవడం జరిగింది. హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులుగా ఎదురుగట్ల రాజేష్ గౌడ్ ను నియమించడం జరిగింది. ఈ సందర్భంగా ఎదురుగట్ల రాజేష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నాయొక్క నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి ప్రభాకర్ గౌడ్ కి మరియు అన్ని మండలాల నుండి వచ్చిన ఫీల్డ్ అసిస్టెంట్లకు కృతజ్ఞతలు తెలిపారు.

## కేజీబీవీ హాస్టల్ ను తనికి చేసిన తహసిల్దార్

- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి: తహసిల్దార్ మాలతి




**చిన్నశంకరంపేట,ఆగస్టు 01, మన ప్రజావాణి:** మండల కేంద్రంలో ని కస్తూర్బా గాంధీ బాలికల వసతి గృహాని తహసిల్దార్ మాలతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలోని స్టోరోజి గదిని, బియ్యపు నిల్వల, త్రాగునీటి సౌకర్యాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం పరిశుభ్రమైన, నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కు సూచించారు. ఈ కార్యక్రమం లో రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు, ప్రధానోపాధ్యాయురాలు గీత, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# బిడ్డకు తల్లిపాలు అమృతం

- రిలయన్స్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ భాస్కర్

**రాయపోల్ ఆగస్టు 01, (ప్రజావాణి )** సిద్దిపేట జిల్లా రాయపోల్ మండల పరిధి లోని రామారం. గ్రామంలోబిడ్డ పుట్టిన గంటలోపే తల్లి పట్టే ముర్రుపాలు శిశువుకు ఎంతో పౌష్టిక ఆహారం, డబ్బా పాలు వద్దు తల్లి పాలు ముద్దు అని రిలయన్స్ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ భాస్కర్ అన్నారు. శనివారం రాయపోల్ మండలం రామారం గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు, ఈసీసీ డే కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు పాశ్చాత్య సంస్కృతికి అలవాటు పడి నేటి సమాజంలో పుట్టిన బిడ్డలకు తల్లిపాలు ఇవ్వడంలో మొహమాట పడుతున్నారని, అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లి పాలు ఎంతో శ్రేయస్కరమని తెలిపారు. ఆరు నెలల తర్వాత అనుబంధ ఆహారం ప్రారంభించినప్పటికీ తల్లిపాలు బిడ్డకు పడుతూనే ఉండాలని తెలిపారు. బిడ్డకు పుట్టిన వెంటనే పట్టిన తల్లి పాలు మొదటి టీకాలుగా పని చేస్తాయన్నారు. శిశు మరణాలు తగ్గించాలంటే తప్పనిసరిగా పిల్లలకు తల్లిపాలు అందించాలన్నారు. తల్లిపాలు తాగే పిల్లలలో వికాసం, అభివృద్ధి



పోత పాలు తాగే పిల్లల కంటే అధికంగా ఉంటుందన్నారు. పోత పాల వలన పిల్లలు వ్యాధుల బారినపడే అవకాశాలు అధికంగా ఉంటాయన్నారు. తల్లిపాలు బిడ్డ దీర్ఘకాలిక అభివృద్ధికి దోహదపడతాయని తెలిపారు. గర్భిణీ మహిళలకు అంగన్వాడీ కేంద్రాలలో ఆరోగ్యవంతమైన పౌష్టికాహారం ప్రభుత్వం



అందిస్తుందన్నారు. గర్భిణీ మహిళలు అందరూ ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం వహించకుండా సమతులాహారం తీసుకుంటూ పుట్టబోయే బిడ్డలకు కచ్చితంగా తల్లిపాలు ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సరస్వతి, ఆయ రేణుక, బాలింత, గర్భిణీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సౌఖ్యమా.. అదెక్కడ...?

- ఒకటి ఆరాటం..మరొకటి పోరాటం.
- జీవించడం అనేది కళ. ఆ కళ తెలిసినవాడు సుఖ పడతాడు.
- తెలియని వాడు అగాధంలో పడిపోతాడు.
- స్వర్ణగిరి ఆలయ ప్రధానార్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు.

**ఆగస్టు 01 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెంట బాలరాజు** జీవితానికి రెండే రెండు ప్రధాన లక్షణాలు కనిపిస్తున్నాయి. ఒకటి ఆరాటం,మరొకటి పోరాటం. అన్ని సందర్భాల్లోనూ , అన్ని విషయాల్లోనూ ఆరాటమే. ఆశ , కోరిక , తపన - ఇలా ఎన్నో మూలాలున్నాయి దానికి. ఉదరపోషణార్థం పనిచేసుకోవడం , ఉద్యోగ వృత్తుల్లో నిమగ్నమవడం సమంజసమే. పదవుల కోసం , డబ్బుకోసం , కీర్తి కోసం దొడ్డిదారిన పాకులాడటమే మనుగడకు అనర్థ మవుతుంది. జీవించడం అనేది ఒక కళ. ఆ కళ తెలిసినవాడు సుఖ పడతాడు. తెలియని వాడు అగాధంలో పడిపోతాడు. ఈ అనంత కాలంలో మనిషి జీవిత కాలం అతిస్వల్పం. వేదాంత పరంగా చెప్పాలంటే జీవితం క్షణ భంగురం. ఈ సత్యం తెలిసి కూడా సామాన్యుల నుంచి ,



మాన్యులవరకూ దేనికోసమో నిత్యం వెంపర్లాడుతూనే ఉంటారు. మనిషి ఏడుస్తూ పుట్టాడంటే.. అందర్నీ ఏడిపించడానికి కాదు , ఆనందింప చేయ డానికి , నవ్వించడానికి. పాపాలు నవ్వుతూ చేస్తే ఏడుస్తూ ఫలితం అనుభ వించాలన్న సత్యం మనిషి గ్రహించడంలేదు. నూతి లో కప్ప అదే లోకం అనుకున్నట్లు - మనిషి తన భార్య , పిల్లలు బాగుంటే అదే సుఖమనుకుంటున్నాడు. సంఘజీవి నని మర్చిపోతున్నాడు. సమాజంతో , గ్రామంతో , రాష్ట్రంతో , దేశంతో ప్రేమానుబంధం పెంచుకోవాల్సిన బాధ్యత తనపైన ఉంది. ఎందరో అనాథలు , వృద్ధులు , దివ్యాంగులు , ఒంటరి మహిళలు ఎన్నెన్నో బాధలూ కష్టాలు పడు తుంటారు. ఆపదల పొదల్లో చిక్కుకుపోయి రోదిస్తున్న వారి వైపు చూడాల్సిన అవసరం మనిషికి లేదా..? పరోప కారార్థమిదం శరీరం.. అన్న మాట గుర్తుకు రాదా..? సౌఖ్యానికి చిరునామా ఉంది. అది తెలుసుకోవాలి. ధర్మ వర్తనలో సుఖముంది. సక్రమార్జనలో సుఖ ముంది. ప్రేమలో , సేవలో , త్యాగంలో , సంతృప్తిలో సుఖముంది. ప్రతిభను అభినందించి, ప్రోత్స హించడంలో సుఖముంది. మృష్టాన్న భోజనాన్ని కేవలం తానే ఆరగించడం కాదు , పదిమందితో కలిసి పప్పుభోజనం తినడంలో సుఖముంది. సూది మొన మోపినంత భూమిని కూడా పాండవులకివ్వనన్న అహంకారి దుర్యోధనుడు వెంట ఏం తీసుకుపోయాడు.. మనిషి కన్నుమూస్తే 'అయ్యో, పాపం' అని పించుకోవాలి. 'అమ్మయ్య, శని వదిలింది' అనిపించు కోకూడదు. అదే మంచి మరణం. ఎంతటి భక్తు డైనా అహంకరిస్తే అంతర్యామి కనికరించడు. గర్వం సర్వం హరించాకగానీ హరి కరిని కాపాడలేదు. జీవితం ఓ అమూల్య గ్రంథం. దాన్ని చదివే ఆసక్తి ఉన్నవాడు , గ్రహించగలిగినవాడు విజేత అవుతాడు. మనం పుడితే తల్లి సంతోష పడాలి , పెరిగితే తండ్రి గర్వపడాలి. బతికితే సమాజం గౌరవించాలి. మరణిస్తే శత్రువు కూడా కంటతడి పెట్టాలి. అదీ సుఖజీవన మంటే..! మనిషి గెలవ వచ్చు , గర్వించకూడదు. భయ పడవచ్చు,పారిపో కూడదు. ఓడిపోవచ్చు , కుంగిపోకూడదు. జీవితం లో ఇవన్నీ సహజమే , సహించాలి. పదుగురికి ఉపయోగపడుతూ నడిస్తే బతుకంతా పాటలాగా సాగిపోతుంది.

## అంగరంగ వైభవంగా తెలుగుదేశం పార్టీ నాయకుల చే పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికరి మురళీమోహన్ జన్మదిన వేడుకలు

**కాణిపాకం ఆగస్టు 1 ప్రజావాణి :** పూతలపట్టు నియోజకవర్గం లోని ఐరాల క్రాస్ న్యూ బాలాజీ కళ్యాణ మండపం లో పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ నాయకుల మధ్య ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పూతలపట్టు నియోజకవర్గం లోని తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆధ్వర్యంలో పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ జన్మదినాన్ని న్యూ బాలాజీ కళ్యాణ మండపం నందు ఘనంగా జరుపుకోవడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే నాయకులు కార్యకర్తల మధ్య నడుమ భారీ కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం కూటమి ప్రభుత్వం నాయకులు అందరూ కలిసి ఎమ్మెల్యే కి కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నందు ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం సి డి ఎం కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన భోజనం విందు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. అనంతరం నాయకులు కార్యకర్తలకు విందు ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ నా జన్మదినాన్ని పురస్కరించుకొని ఈరోజు కాణిపాక వరసిద్ధి



వినాయక స్వామి దివ్య సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి మీ అందరి సమక్షంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడం ఎంత సంతోషం ఇచ్చిందని తెలియజేశారు. సామాజిక మాధ్యమాల ద్వారా ఫోన్ల ద్వారా మరియు వ్యక్తిగతంగా నన్ను కలిసి మీ అమూల్యమైన శుభాకాంక్షలు మరి ఆశీస్సులు అందజేసిన పూతలపట్టు నియోజకవర్గం తెలుగుదేశం జనసేన బిజెపి ఓటమి నాయకులకు కార్యకర్తలకు శ్రేయోభిలాషులకు మరియు పత్రిక మీడియా మిత్రులకు నా మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ సందర్భంగా తెలియజేశారు. వ్యాపారమైన



ప్రేమాభిమానాలు పూతలపట్టు నియోజకవర్గ అభివృద్ధికి ప్రజాసేవకు మరింత బాధ్యతతో పనిచేసేలా నాలో సరికొత్త ఉత్సాహాన్ని నింపాయని మీ అందరి నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుకు తీసుకునేందుకు కృషి చేస్తానని పేద బడుగు బలహీన వర్గాలకు నిరంతరం శ్రమిస్తారని పూతలపట్టు నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తానని ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇందూ గార్డెన్ పై ఇచ్చిన కోర్టు తీర్పును అమలు చేయాలి

- ఆదివాసుల రాజ్యాంగ బద్ధ హక్కులను కాపాడాలి
- ఇందూ గార్డెన్ య జమానిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

**మన ప్రజావాణి మందమర్రి:- ఆగస్టు 1** పట్టణంలో ఇందూ గార్డెన్ భూ వివాదంపై ఉట్నూరు ఐటిడిఏ గిరిజన కోర్టు ఇచ్చిన తీర్పును ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే అమలు చేయాలని ఆదివాసి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శనివారం పట్టణ ప్రెస్ క్లబ్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆదివాసి సంఘాల నాయకులు మాట్లాడుతూ, పట్టణంలో నిర్మించిన ఇందూ గార్డెన్ అక్రమ కట్టడం అని, ఆ భూమిపై ఆదివాసులకు హక్కులు ఉన్నాయని 2016లో ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో కోర్టును ఆశ్రయించి, పోరాటం ప్రారంభించామని తెలిపారు. గత పదేళ్లలో కోర్టు పలుమార్లు ఇందూ గార్డెన్ అక్రమ నిర్మాణాన్ని తీర్పునిచ్చిందని, ఇందూ గార్డెన్ యజమాని పలుమార్లు ఆ తీర్పును ఆప్పీల్ చేయడం జరిగిందన్నారు. జూలై 28,2026న ఉట్నూర్ ఐటిడిఏ గిరిజన కోర్టు మరోమారు ఆదివాసులకు అనుకూలంగా తీర్పునిస్తూ ఇందూ గార్డెన్ అక్రమ నిర్మాణమని, వెంటనే దానిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని తీర్పును వెలువరించిందని తెలిపారు. ఉట్నూరు గిరిజన కోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని కోరుతూ శనివారం ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో



మండల తహశీల్దార్ కార్యాలయం తహశీల్దార్ సతీష్ కుమార్ కు వినతిపత్రం తో పాటు తీర్పు పత్రాలను సైతం అందజేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి గిరిజన కోర్టు తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేశారు. 1/70 ఏజెన్సీ యాక్ట్ లో ఆదివాసి భూముల అమ్మకాలు, కొనుగోలు చెల్లవని రాజ్యాంగబద్ధంగా రక్షణ కల్పించడం జరిగిందని, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు ఆదివాసులకు రాజ్యాంగబద్ధ కల్పించిన హక్కులను కాపాడుతూ, ప్రభుత్వ ఆస్తులను, ఆదివాసుల హక్కులను, చట్టాలను కాపాడాలని, గిరిజనులను చిన్నచూపు చూడవద్దని కోరారు. ఇందూ గార్డెన్ భూ వివాదంలో గార్డెన్ యజమాని బండి సదానందం యాదవ్ తమను భయభ్రాంతులకు, బెదిరింపులకు గురి చేశాడని ప్రయత్నం చేశాడని, అతనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. 1/70 ఏజెన్సీ యాక్ట్ ఉన్న మందమర్రిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ భూములపై తమ పోరాటం ఉండదని, కేవలం ధనార్జనే ధ్యేయంగా, ఆదివాసుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని, భూదందా చేస్తున్న భూ బకాసురులపై, రియల్ ఎస్టేట్ వ్యాపారులపై తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఆదివాసులపై కుట్రలు చేస్తే వాటిని చట్టపరంగా ఎదుర్కొంటామని స్పష్టం చేశారు. ఏజెన్సీ యాక్ట్ అమలులో ఉన్న మందమర్రిలో గిరిజనేతురుల భూముల అమ్మకాలు, కొనుగోలు చెల్లవని, ప్రజలు గమనించాలని సూచించారు. గిరిజన భూములపై, హక్కులపై దాడులు చేస్తే సహించమని స్పష్టం చేశారు. ధన దాహంతో భూ బకాసురులు గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని, ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఉట్నూరు గిరిజన కోర్టు ఇచ్చిన తీర్పును వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు. నాయక్ పోడు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంజి రాజన్న, తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి గంట సత్యం, నాయక్ పోడు జిల్లా నాయకులు ఎం అరుణ్ కుమార్,తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షుడు పి పృథ్వీ రాజ్, నాయక్ పోడు జిల్లా అధ్యక్షుడు ఎస్ రాజేష్, యువ నాయకుడు జీ రమణ, తుడుం దెబ్బ నాయకులు ఆడా జంగు, పెంద్రం హనుమంతరావు, ఎం అనంతరావు, పెంద్రం ప్రభాకర్, సిడాం గణపతి, మంగ శ్రీకాంత్, కుడుమతి తిరుపతి, సోయం జంగు లు పాల్గొన్నారు.

# వేధింపులు సహించవద్దు..షీ టీమ్స్ ను ఆశ్రయించండి

మన ప్రజావాణి మందమర్రి:- ఆగస్టు 1 మహిళలు, బాలికలు సమాజంలో ఎదురయ్యే వేధింపులను సహించకుండా, షీ టీమ్స్ ను ఆశ్రయించాలని జిల్లా షీ టీం సభ్యులు సూచించారు. పట్టణంలోని మహాత్మ జ్యోతి బాపులే తెలంగాణ బిసి గురుకుల పాఠశాల, కళాశాలలో శనివారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు,మంచిర్యాల డీసీపీ ఏ భాస్కర్ పర్యవేక్షణలో, జిల్లా షీ టీమ్ ఎస్ఐ హైమ ఆధ్వర్యంలో మహిళా భద్రతపై అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా షీ టీం సభ్యులు మాట్లాడుతూ, మహిళల కోసం అమలు చేస్తున్న భద్రతా చర్యలు, ఈవ్‌టీజింగ్,సైబర్ నేరాలు,మానవ అక్రమరవాణా,ట్రాఫిక్



నియమాలు,టి-సేఫ్ యాప్, షీ టీమ్స్ సేవల గురించి సమగ్రంగా వివరించారు.అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచిస్తూ,హెల్ప్‌లైన్ నెంబర్లు డయల్ 100, రామగుండం షీ టీమ్ వాట్సాప్ నంబర్ 6303923700, మంచిర్యాల జిల్లా షీ టీమ్ నంబర్ 8712659385 లకు సమాచారం అందించాలని తెలియజేశారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.తెలంగాణ ప్రభుత్వం మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్రవ్యాప్తంగా పటిష్ట చర్యలు తీసుకుంటోందని తెలిపారు. మహిళలు ఎటువంటి వేధింపులకు గురైనా భయపడకుండా వెంటనే ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా షీ టీమ్ సిబ్బంది, కానిస్టేబుళ్లు శ్రవణ్,శ్రీలత, పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మణుగూరు డిప్ సైడ్ కోల్ బ్లాక్ సింగరేణికే కేటాయించాలి

● ఐఎన్టియుసి ఆధ్వర్యంలో ఏరియా జిఎం కార్యాలయం ఎదుట ధర్నా

మన ప్రజావాణి మందమర్రి:- ఆగస్టు 1సింగరేణి పరిధిలోని మణుగూరు డిప్ సైడ్ కోల్ బ్లాక్ ను సింగరేణికే కేటాయించాలని సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) కేంద్ర కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు కాంపెల్లి సమ్మయ్య ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య లు డిమాండ్ చేశారు. శనివారం యూనియన్ సెక్రెటరీ జనరల్, రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ డాక్టర్ బి జనక్ ప్రసాద్ పిలుపుమేరకు సింగరేణి వ్యాప్తంగా ఇచ్చిన నిరసన కార్యక్రమంలో భాగంగా ఏరియా జిఎం కార్యాలయం ఎదుట యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, నిరసన వ్యక్తం చేసి, అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణకు అందజేశారు. ఈసందర్భంగా ఏజెంట్ కార్యాలయం నుండి ఏరియా జిఎం కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జీఎం కార్యాలయం ఎదుట కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు, లేబర్ కోడ్ లను నిరసిస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ధర్నా చేపట్టారు. మణుగూరు డీప్ సైడ్ బొగ్గు బ్లాక్ సింగరేణికే కేటాయించాలి, పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా




కాంపెల్లి సమ్మయ్య, దేవి భూమయ్య లు మాట్లాడుతూ, ఈ బొగ్గు బ్లాక్ తో సింగరేణి భవిష్యత్తు బలోపేతం అవడంతో పాటు ఉద్యోగాల కల్పనకు, కార్మికుల భవిష్యత్తుకు మరింత భరోసా ఏర్పడుతుందని తెలిపారు. మణుగూరు డిప్ సైడ్ ఓపెన్ కాస్ట్ బొగ్గు బ్లాక్ ను సింగరేణికి కేటాయించే వరకు పోరాటాన్ని విరమించబోమని స్పష్టం చేశారు. అవసరమైతే యూనియన్ నేత జనక్ ప్రసాద్ నాయకత్వంలో ఏ స్థాయికైనా వెళ్లి, ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. అదేవిధంగా సింగరేణికి ఎక్స్ ప్లోరేషన్ చేసి సిద్ధంగా ఉన్న సింగరేణి పరిధిలోని అన్ని బొగ్గు గనులను గతంలో మాదిరిగానే నేరుగా కేటాయించాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకుడు జనక్ ప్రసాద్ కేంద్ర బొగ్గుగనుల శాఖ




మంత్రి కిషన్ రెడ్డి ని కలిసి సింగరేణికి కొత్త బొగ్గు బ్లాక్ లను నేరుగా కేటాయించాలని కోరారని గుర్తు చేశారు. మణుగూరు డీప్ సైడ్ బొగ్గు బ్లాక్ ను సింగరేణికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కేంద్ర కమిటీ నాయకులు శంకర్ రావు, జగన్నాథ చారీ, రాపర్తి శ్రీనివాస్, మేకల రాజయ్య, బ్రాంచ్ నాయకులు కుక్కల ఓదెలు, దొరిశెట్టి చంద్రశేఖర్ , ఇక్రముద్దీన్, ఆంజనేయులు , అన్ని గనులు, విభాగాల పిట్ కార్యదర్శులు, అసిస్టెంట్ పిట్ కార్యదర్శులు, ఐఎన్టియుసి శ్రేణులు, కార్మికులు పాల్గొన్నారు.

# ఏరియాలో 106 శాతం బొగ్గు ఉత్పత్తి

● ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ

మన ప్రజావాణి మందమర్రి:- ఆగస్టు 1సింగరేణి ఏరియాలో జూలై--2026 మాసంలో 106 శాతం బొగ్గు ఉత్పత్తి, 105 శాతం ఓబి తొలగించడం సాధించామని సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ తెలిపారు. శనివారం ఏరియా జిఎం కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ జూలై--2026 మాసానికి సంబంధించిన ఉత్పత్తి, ఉత్పాదకత, కార్మిక సంక్షేమ కార్యక్రమాల వివరాలను వెల్లడించారు. ?ఈ సందర్భంగా జిఎం రాధాకృష్ణ మాట్లాడుతూ, గడిచిన జూలై మాసంలో ఏరియా 106 శాతం బొగ్గు ఉత్పత్తి సాధించడంతో పాటు 105 శాతం ఓవర్ బర్డెన్ (ఓబి) తొలగింపు లక్ష్యాన్ని పూర్తి చేసిందని వివరించారు. జూలై మాసంలో ఏరియాలోని కేకే - 5 గని, కేకే ఓసిపి గనులు 100 శాతం ఉత్పత్తి సాధించాయని, ఈ ప్రగతికి కృషి చేసిన ప్రతి ఒక్క ఉద్యోగికి, సూపర్వైజర్లకు, అధికారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. భూగర్భ గనులలో ఉద్యోగుల గైర్హాజరు వలన ఉత్పత్తికి కొంత విఘాతం కలుగుతోందని, ఈ సమస్యను




అధిగమించడానికి యూనియన్ నాయకులతో కలిసి సమన్వయంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఉద్యోగులు, అధికారుల సహాయ సహకారాలతో అండర్ గ్రౌండ్ గనులలో వంద శాతం ఉత్పత్తి సాధించేలా, అలాగే ప్రతి ఒక్కరూ రక్షణ, నాణ్యతతో కూడిన ఉత్పత్తిని సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ?ప్రతి నెలా సంక్షేమ అధికారులు, పర్సనల్ అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్నామని, సిఎంపిఎఫ్, పెన్షన్లు,సిపిఆర్ఎంఎస్, క్యాంటీన్ వంటి పలు అంశాలపై ఎలాంటి సమస్యలు లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని తెలిపారు. ?ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ అధికారులతో సైతం ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి, పెండింగ్ లో ఉన్న అనేక ఫైళ్లను క్లియర్ చేయడం జరిగిందన్నారు. ఇటీవల గాలివాన కారణంగా రాత్రి వేళల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోగా, వర్క్ షాప్ సిబ్బంది శ్రమించి, కాలనీలకు తక్షణమే విద్యుత్ సరఫరా పునరుద్ధరించారని, వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈమధ్య ?విపరీతమైన గాలి, వర్షాలకు ప్రధాన రహదారులపై వృక్షాలు కూలిపోయి రవాణా నిలిచినప్పుడు, మున్సిపల్, పోలీస్ అధికారుల అభ్యర్థన మేరకు సింగరేణి రెస్క్యూ టీమ్ సభ్యులు వెళ్లి, రోడ్ల పై పడిన వృక్షాలను తొలగించారన్నారు. ఈ రెండు మూడు రోజుల నుండి భారీగా కురిసిన వర్షాలకు ?రామకృష్ణాపూర్ లో ఇండ్ల గోడలు, ఇంటి కప్పులు కూలిపోయిన బాధిత కుటుంబాల కోసం ఆర్కేపీ లో పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఏరియాలోని కాసీపేట గనులకు వెళ్లే రహదారికి ఇరువైపులా, ఖాళీ స్థలాలలో భారీగా మొక్కలు నాటడానికి ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ?ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం బాలాజీ భగవతీ జా, డిజిఎం పర్సనల్ అశోక్, డిజిఎం ఐఈడి కిరణ్ కుమార్, సీనియర్ పర్సనల్ అధికారి సత్యనారాయణ లు పాల్గొన్నారు.

# అగ్రికల్చర్ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కమిటీ రజనీకాంత్ ఏకగ్రీవ ఎన్నిక

● రెండోసారి అధ్యక్షుడిగా అంబాల రజనీకాంత్‌కు సభ్యుల పూర్తి మద్దతు
● ఉద్యోగుల సంక్షేమమే లక్ష్యమని నూతన కమిటీ వెల్లడి

జమ్మికుంట ఆగస్టు 1 (ప్రజావాణి)కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండల అగ్రికల్చర్ ప్రైవేట్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కార్యవర్గాన్ని శనివారం జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగాఎన్నుకున్నారుయూనియన్ అధ్యక్షుడిగా అంబాల రజనీకాంత్ వరుసగా రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం విశేషంఆయన నాయకత్వంపై సభ్యులు మరోసారి పూర్తి విశ్వాసం వ్యక్తం చేస్తూ ఏకగ్రీవంగా బాధ్యతలు అప్పగించారునూతన



కమిటీలో వైస్ ప్రెసిడెంట్‌గా దొడ్డి రాజు కోశాధికారిగా రాజేష్, ప్రచార కార్యదర్శిగా నన్నబోయిన రాజును ఎన్నుకున్నారు అలాగే యూనియన్ బలోపేతం కోసం కమిటీ సభ్యులను కూడా ఏకగ్రీవంగా ఎంపిక చేశారుఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు అంబాల రజనీకాంత్ మాట్లాడుతూ అగ్రికల్చర్ ప్రైవేట్ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ వారి సంక్షేమం ఉద్యోగ భద్రత వేతనాలు సంక్షేమ పథకాల అమలు కోసం యూనియన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. సభ్యులంతా ఐక్యంగా పనిచేస్తూ యూనియన్‌ను మరింత బలోపేతంచేస్తామని చెప్పారుయూనియన్ సభ్యులు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేస్తూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో కమిటీ సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. సమావేశంలో సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన కార్యవర్గాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రభుత్వ నోటిఫికేషన్ల ఆలస్యంతో తీవ్ర మనస్తాపం.

● సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన నిరుద్యోగి



ముదిగొండ ఆగస్టు 1 ప్రజావాణి ప్రతినిధి:ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎన్నో సంవత్సరాలుగా సిద్ధమవుతూ, వరుసగా పోటీ పరీక్షలు రాసిన ముదిగొండ మండలం న్యూ లక్ష్మీపురం గ్రామానికి చెందిన గడ్డం వేణు అను ఓ నిరుద్యోగ యువకుడు ప్రభుత్వ నోటిఫికేషన్లు సకాలంలో వెలువడకపోవడం, కుటుంబ పరిస్థితులు, వ్యక్తిగత సమస్యలతో తీవ్ర మనస్తాపానికి గురైనట్లు తన లేఖలో పేర్కొన్నాడు. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి ఉద్దేశించి సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు ఆ లేఖలో వివరించాడు. లేఖలో పేర్కొన్న వివరాల ప్రకారం, చిన్నప్పటి నుంచే ప్రభుత్వ ఉద్యోగం లక్ష్యంగా గ్రూప్-1, గ్రూప్-2, గ్రూప్-3, గ్రూప్-4, ఎస్ఐ, పోలీస్ కానిస్టేబుల్ తదితర పరీక్షలకు సిద్ధమై పలుమార్లు పరీక్షలు రాశాడు. అయితే ఉద్యోగం దక్కకపోవడం, ప్రభుత్వ నియామక ప్రక్రియల్లో జాప్యం, కుటుంబ ఆర్థిక ఇబ్బందులు, తల్లీ అనారోగ్యం, అక్క ఆరోగ్య సమస్యలు తనను తీవ్ర నిరాశకు గురి చేశాయని పేర్కొన్నాడు. తన పరిస్థితిని ప్రభుత్వం మానవతా దృక్పథంతో పరిశీలించాలని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పందించి నిరుద్యోగుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని లేఖలో విజ్ఞప్తి చేశాడు. తనలాంటి నిరుద్యోగులు ఇలాంటి పరిస్థితులకు చేరుకోకుండా ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వేగవంతం చేయాలని కూడా కోరాడు. ఈ ఘటన నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న మానసిక ఒత్తిడి, ఉద్యోగాల కోసం దీర్ఘకాల నిరీక్షణ వంటి అంశాలను మరోసారి చర్చకు తెచ్చింది.

# అమీన్‌పూర్‌లో ప్రభుత్వ భూమి ఆక్రమణలపై ఉక్కుపాదం

● సర్వే నం. 993లో అక్రమ నిర్మాణాల కూల్చివేత
● ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు -- తహసీల్దార్ వెంకటేశం



అమీన్‌పూర్, ఆగస్టు 1 (ప్రజావాణి): అమీన్‌పూర్ డివిజన్ పరిధిలోని సర్వే నంబర్ 993లో ప్రభుత్వ భూమిని ఆక్రమించి నిర్మించిన అక్రమ కట్టడాలను శనివారం రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. తహసీల్దార్ వెంకటేశం ఆధ్వర్యంలో, పోలీసుల బందోబస్తుతో ఈ చర్యలు చేపట్టారు.ఈ సందర్భంగా తహసీల్దార్ వెంకటేశం మాట్లాడుతూ, ప్రభుత్వ భూములను ఆక్రమించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు కొనసాగుతాయని, ఆక్రమణలకు పాల్పడిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కూల్చివేత కార్యక్రమంలో రెవెన్యూ శాఖ సిబ్బంది, పోలీసు అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ భూములపై అక్రమ నిర్మాణాలు చేపట్టే వారిపై నిరంతరం నిఘా ఉంచి, అవసరమైన చర్యలు కొనసాగిస్తామని అధికారులు తెలిపారు

# కాంగ్రెస్ మండల అధ్యక్షులు రంగు మురళి గౌడ్ కు మాతృవియోగం

● రంగు వినోద పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళి అర్పించిన జక్కా మహబూబ్ రెడ్డి





పెద్దవంగర ఆగస్టు 1(ప్రజావాణి)స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రంగు మురళి గౌడ్ కు మాతృమూర్తి,రంగు వినోద శనివారం పరమపదించగా వారి స్వగ్రామం పెద్ద వంగర మండలం కొరిపల్లి గ్రామం లోని వారి నివాసానికి కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపీటీసీ, జక్కా మహబూబ్ రెడ్డి వెళ్లి రంగు వినోద్ పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినోద మృతి చాలా బాధాకరమని, కుటుంబానికి తీరని లోటు అని, ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో పెద్దవంగర మండలం కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు హరికృష్ణ, మోహన్ రావు, బోలాగాని శ్రీనివాస్ గౌడ్ , యర్రం రాజు యాదవ్ తదితరులు పాల్గొని నివాళులర్పించారు .

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో ముందస్తుగా ఫ్రెండ్ షిప్ డే వేడుకలు





ప్రజావాణి1 ఆగస్టు 2026 కమలాపూర్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో ముందస్తుగా ఫ్రెండ్షిప్ డే వేడుకలు నిర్వహించారు పిల్లలకు స్నేహితుల దినోత్సవం ఉద్దేశించి భవిష్యత్తులో పిల్లలు చెడు స్నేహాలు స్నేహ భావాలు చేయకుండా చెడు అలవాట్లకు బానిస కాకుండా మంచి మార్గంలో నడుచుకొని మంచి గా చదువుకొని విద్యావంతులు కావాలని ఆగస్టు2 తేదీన ఆదివారం స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా శనివారం ఫ్రెండ్షిప్ డే వేడుకలు జరుపుకోవడం జరిగింది పిల్లలు భవిష్యత్తులో సేడు స్నేహాలు చేయకుండా చెడు అలవాట్లకు బానిస కాకుండా మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు మరియు టీచర్లకు మంచి పేరు తీసుకురావాలని ఈ సందర్భంగా చెడు స్నేహాన్ని విడిచి మంచి స్నేహాన్ని స్వీకరించాలని పిల్లలకు హిత బోధన చేశారు ఈ కార్యక్రమంలో కృష్ణవేణి స్కూల్ ప్రిన్సిపాల్ చల్లూరి ప్రభాకర్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి, మరో యువకుడి పరిస్థితి విషమం.






మఠంపల్లి ఆగస్టు 1 (ప్రజావాణి)రోడ్డు ప్రమాదంలో యువ ఫోటోగ్రాఫర్ మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన భూక్య నరసింహా (19) అతని స్నేహితుడు భోజ్య తండకు చెందిన గూగులోత్ గోపి రాములు (కొండ నాయక్) (21) ద్విచక్ర వాహనంపై కోదాడకు వెళ్ళి తిరిగివస్తున్న క్రమంలో చిలుకూరు మండలం సీతారామపురం గ్రామ శివారు కోదాడ -- జడ్చర్ల జాతీయ రహదారి 167 పై ముందు ఉన్న లారీని ఓవర్ టేక్ చేసే క్రమంలో ఎదురుగా వస్తున్న బొలెరో వాహనాన్ని ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న నరసింహ, వెనుక కూర్చొని ఉన్న కొండ తీవ్రంగా గాయపడ్డారు.సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ ద్వారా ఇద్దరినీ హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు భూక్య నరసింహ ను పరీక్షించి చూడగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. గుగులోతు గోపి రాములు (కొండా) పరిస్థితి అత్యంత విషమంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మృతి చెందిన నరసింహను పోస్ట్ మార్టం నిమిత్తం హుజూర్ నగర్ ఏరియా హాస్పిటల్ కి తరలించారు. భూక్య నరసింహ మృతితో మండలంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న చిలుకూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# కలలో స్వామివారి సాక్షాత్కారం- శ్రీనివాస మంగాపురంలో సాక్షాత్కార వైభవోత్సవాలు ఎందుకు నిర్వహిస్తారో తెలుసా?

శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో అతి ప్రాచీన ఉత్సవమైన సాక్షాత్కార వైభవోత్సవాలు జులై 17 నుంచి జూలై 19 వరకు వైభవంగా జరగనున్నాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా స్వామివారికి విశేష పూజలు, స్నపన తిరుమంజనం, వివిధ వాహన సేవలు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా అసలు సాక్షాత్కార వైభవోత్సవాలు అంటే ఏంటి, ఈ ఉత్సవాల విశిష్టత ఏంటి అనే విషయాలు ఈ కథనంలో తెలుసుకుందాం.



### సాక్షాత్కార వైభవోత్సవాలు అంటే ఏమిటి?

పూర్వం ఒక అర్చకుడి కలలో శ్రీ వేంకటేశ్వర స్వామివారు సాక్షాత్కరించి, ఆలయ పరిసరాలను శుభ్రం చేసి పూజలు నిర్వహించాల్సిందిగా ఆదేశించినట్లు స్థల పురాణం చెబుతుంది. స్వామివారు సాక్షాత్కరించిన ఆ పవిత్రమైన రోజును పురస్కరించుకుని ఏటా ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా మారింది.

### సాక్షాత్కార వైభవోత్సవాలు ఎప్పుడు?

జూలై 17, శుక్రవారం నుంచి ప్రారంభమయ్యే సాక్షాత్కార వైభవోత్సవాలు జూలై 19, ఆదివారంతో ముగియనున్నాయి. ఈ సందర్భంగా స్వామివారికి ఏ రోజు ఎలాంటి సేవలు, ఉత్సవాలు జరగనున్నాయి చూద్దాం.
కోయిల్ ఆళ్వార్ తిరుమంజనంతో తొలి రోజు కార్యక్రమాలు ప్రారంభంశ్రీనివాస మంగాపురం లో మూడు రోజుల పాటు జరగనున్న సాక్షాత్కార వైభవోత్సవాలలో భాగంగా జులై 14, మంగళవారం వేకువజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 7 నుంచి 11.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కార్యక్రమం జరుగుతుంది. తిరిగి మధ్యాహ్నం 12.30 నుంచి భక్తులను యధావిధిగా దర్శనానికి అనుమతిస్తారు.జూలై 20వ తేదీ ఉదయం తోమాలసేవ, కొలువు, పంచాంగ శ్రవణం, సహస్రనామార్చన, శాత్తుమొర జరుగుతుంది. ఉదయం 7 నుంచి 11 గంటల వరకు ఉత్సవ మూర్తులు పార్వేట మండపానికి వేంచేపు చేస్తారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల మధ్య పార్వేట ఉత్సవం జరుగుతుంది. ఇందులో భాగంగా ఆస్థానం, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస మంగాపురం క్షేత్రం గురించి కొన్ని ముఖ్య విషయాలు ప్రస్తావించుకుందాం.

### బుగ్గన చుక్కతో నిత్యపెళ్లికొడుకుగా

సహజంగానే శ్రీ వేంకటేశ్వరస్వామి మహా సౌందర్యవంతుడు. మనోహరమైన ఆయన మూలమూర్తిని చూడగానే మనసు పులకించి పోతుంటుంది. శ్రీనివాసుడు అలంకారప్రియుడు కావడం వల్ల, వివిధ రకాల పూలమాలికలతోను అనేక రకాల ఆభరణాలతోను కనువిందు చేస్తుంటాడు. ఇక పూలమాలికలు ఆభరణాలతో పాటు బుగ్గన చుక్క గల వేంకటేశ్వరుడు ఒక్క శ్రీనివాస మంగాపురంలోనే దర్శనమిస్తూ ఉంటాడు.

### పురాణ ప్రాశస్త్యం

చారిత్రక నేపథ్యం గల శ్రీనివాస మంగాపురం క్షేత్రం తిరుపతి సమీపంలో విలసిల్లుతోంది. కొత్త పెళ్లి కొడుకుగా ఆ వైకుంఠనాథుడిని దర్శించి తరించి పోయే మహద్భాగ్యం భక్తులకు ఒక్క ఈ క్షేత్రంలోనే కలుగుతుంది. ఇక కొత్త పెళ్లి కూతురైన అమ్మవారు ఆయన వక్షస్థలంలోనే కొలువై మురిసిపోతుంటుంది. అమ్మవారికి చీరసారెలు పెట్టి, ఇక్కడి నుంచే పుట్టింటి వారు తిరుమలకు సాగనంపినట్టు తెలుస్తోంది. అందుకే ఈ క్షేత్ర సందర్శనకు వచ్చిన వారు ఇక్కడి పవిత్రమైన నేలను కళ్లకు అద్దుకుని పులకించిపోతారు.

### సుందరమూర్తి

వేంకటేశ్వరస్వామి ఎంతటి అందగాడు అనే విషయం శ్రీనివాసమంగాపురంలో మూలమూర్తిని చూస్తే తెలుస్తుంది. ప్రశాంతమైన వాతావరణంలో అలరారుతోన్న ఈ క్షేత్రంలో గర్భాలయం నిండుగా నిలువెత్తు రూపంలో కనిపించే ఈ స్వామివారిని దర్శించడం మరపురాని అనుభూతి. ఆలయ ప్రాంగణంలో విశాలమైన పుష్కరిణి, స్వామివారిని ఊరేగించే రథం కనిపిస్తుంటాయి. ఇక ఎత్తయిన రాజగోపురం, పొడవైన ప్రాకారాలు, ప్రాకార మంటపాలు ఆలయ వైభవాన్ని ఉంటాయి.

### స్థలపురాణం

ఆలయ నిర్మాణం స్వామి వారి పట్ల ఆనాటి రాజులకు గల భక్తి శ్రద్ధలకు నిదర్శనంగా కనిపిస్తూ ఉంటుంది. స్వామివారు అమ్మవారిని వివాహం చేసుకుని తిరుమల కొండకు వెళుతూ ఇక్కడ కొంతకాలం పాటు విడిది చేసినట్టుగా స్థలపురాణం చెబుతోంది. ఆ సమయంలో ఇంద్రాది దేవతలు మహర్షులు ఈ క్షేత్రానికి వచ్చి శ్రీనివాసుని సేవించుకునేవారంట! ఆ తరువాత శ్రీవారు అమ్మవారిని వెంటబెట్టుకుని తిరుమల కొండపైకి చేరుకున్నాడు.

### నూతన దంపతులు దర్శించాల్సిన క్షేత్రం

శ్రీనివాసుడు, పద్మావతి దేవి నూతన దంపతులుగా విడిది చేసినందున ఆనాటి నుంచి ఈనాటి వరకూ నూతన దంపతులు ముందుగా ఈ క్షేత్రానికి వచ్చి ఇక్కడి వేంకటేశ్వరుడిని అలమేలుమంగమ్మను దర్శించి వారి ఆశీర్వాదాన్ని పొందుతుంటారు. ఆ తరువాతనే తిరుమల కొండపైకి చేరుకుంటూ ఉంటారు. ఈ విధంగా చేయడం వలన సంతాన సౌభాగ్యాలతో, సుఖ సంతోషాలతో వైవాహిక జీవితం సాగిపోతుందని భక్తుల విశ్వాసం.మనం కూడా శ్రీనివాస మంగాపురంలో జరగనున్న సాక్షాత్కార వైభవోత్సవాలను తిలకించడానికి తరలి వెళ్దాం. శ్రీనివాసుని సకల శుభాలు పొందుదాం.

# బద్ధకాన్ని తగ్గించుకోవాలంటున్నారా?



ఉదయం అలారం మోగినప్పుడు నిద్రలేవకుండా 'ఇంకొక్క 5 నిమిషాలు' అని స్నూజ్ నొక్కడం లేదా పరీక్షలు దగ్గరపడుతున్న 'రేపు చదవచ్చులే' అని పుస్తకాన్ని పక్కన పెట్టడం లాంటివి మనలో చాలామంది చేస్తుంటారు. ఈ వాయిదా వేసే అలవాటు వల్ల సమయం వృథా అవ్వడమే కాకుండా, చివరకు మానసిక ఒత్తిడి పెరుగుతుందంటున్నారు నిపుణులు. ఇవన్నీ బద్ధకం లక్షణాలే అని చెబుతున్నారు. దీన్ని తగ్గించుకోకపోతే మనం వ్యక్తిగత జీవితం, పర్సనల్ లైఫ్ రెండూ కూడా ఇబ్బందుల్లో పడతాయని హెచ్చరిస్తున్నారు. ఈ క్రమంలో బద్ధకం తగ్గించుకోవడానికి ఏం చేయాలనో ఇప్పుడు తెలుసుకుందాం!
5 సెకన్ల రూల్ : ఒక పని చేయడానికి ఇంట్రెస్ట్ లేనప్పుడు, వాయిదా వేయాలని అనిపిస్తుంది. ఇలాంటప్పుడు 5 సెకన్ల రూల్ ఫాలో అవ్వామంటున్నారు నిపుణులు. ఇందులో భాగంగా మనసులో 5 అంకెలు లెక్కపెట్టమని చెబుతున్నారు. దీనివల్ల పనిచేయాలనే ఆసక్తి వస్తుందని వివరిస్తున్నారు.
కొద్దికొద్దిగా పనులు చేయడం : ఈ పద్ధతిని కైజెన్ అంటారు. ఇది జపనీస్ జీవన విధానం. ఎలాగంటే, మీకు ఏదైనా పని చేయడం చాలా బద్ధకంగా ఉంటే.. ఆ పనిని ప్రతిరోజూ కచ్చితంగా ఒకే సమయానికి కేవలం ఒక్క నిమిషం పాటు మాత్రమే చేయాలట. 'ఒక్క నిమిషమే కదా' అని మన మెదడు చాలా సులభంగా ఒప్పుకుంటుందని నిపుణులు చెబుతున్నారు. తద్వారా బద్ధకాన్ని తగ్గించుకోవచ్చంటున్నారు.
తెల్ల జుట్టుతో ఇబ్బంది పడుతున్నారా? – ఈ "ఇన్‌స్టంట్ హెయిర్ కేర్"తో సమస్య సాల్వ్?!
2 నిమిషాల రూల్ : ఏదైనా ఒక పని 2 నిమిషాల కంటే తక్కువ సేపులో పూర్తి అయితే ఆ పనిని వెంటనే చేయమంటున్నారు నిపుణులు. అటువంటి పనిని వాయిదా వేయవద్దట. దీనివల్ల బద్ధకం తగ్గుతుందని తెలియజేస్తున్నారు. 10 నిమిషాల టైమర్ : మీకు ఇష్టం లేని పని చేయాల్సి వచ్చినప్పుడు మీ మనసులో ఈ పనిని కేవలం 10 నిమిషాలు మాత్రమే చేస్తాను అని అనుకొని మొదలు పెట్టమని నిపుణులు సూచిస్తున్నారు. తర్వాత ఆటోమేటిక్?గా పని కంటిన్యూ అవుతుందని తెలియజేస్తున్నారు. ఇలా కూడా బద్ధకం తగ్గించుకోవచ్చుట :స్ట్రెచింగ్స్ : రోజులో అప్పుడప్పుడు స్ట్రెచింగ్ వ్యాయామాలు చేయాలని సూచిస్తున్నారు. దీనివల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుందని, తద్వారా బద్ధకం తగ్గుతుందంటున్నారు. నిద్రలేచిన వెంటనే : ఉదయం నిద్రలేచిన వెంటనే పడకగదిని సర్దుకోమంటున్నారు నిపుణులు. దుప్పట్లు మడతపెట్టడం లఅప్పుడప్పుడు స్ట్రెచింగ్ వ్యాయామాలు ంటివి చేయాలని సూచిస్తున్నారు. దీనివల్ల బద్ధకం అదుపులోకి వస్తుందని సలహా ఇస్తున్నారు.
గదిని క్లీన్ చేసుకోవడం : మీ గదిని నిత్యం క్లీన్?గా ఉంచుకోవాలంటున్నారు నిపుణులు. కేవలం మూడు నుంచి ఐదు నిమిషాల్లో గదిని క్లీన్ చేయాలని మీకు మీరే టార్గెట్ పెట్టుకోమని చెబుతున్నారు. దీనివల్ల బద్ధకం తగ్గుతుందని పేర్కొంటున్నారు. గడువు పెట్టుకోవడం : ప్రతి పనికి ఒక డెడ్?లైన్ పెట్టుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఆఫీస్ వర్క్ లేదా ఇంటి పని ఫలానా టైం లోపల పూర్తి చేయాలని అనుకోవాలని సూచిస్తున్నారు. దీనివల్ల నిర్దేశించిన గడువులోపే పనిని పూర్తి చేయడం అలవాటు అవుతుందని, ఫలితంగా బద్ధకం ఎగిరిపోతుందని చెబుతున్నారు. గ్లాసు నీరు : ఉదయం నిద్రలేవగానే ఒక గ్లాసు నీరు తాగడం ఆరోగ్యానికి మంచిదని అందరికి తెలిసిందే. దీనివల్ల బద్ధకం కూడా తగ్గుతుందని వివరిస్తున్నారేయాలని సూచిస్తున్నారు. దీనివల్ల రక్త ప్రసరణ మెరుగుపడుతుందని, తద్వారా బద్ధకం తగ్గుతుందంటున్నారు. నిద్రలేచిన వెంటనే : ఉదయం నిద్రలేచిన వెంటనే పడకగదిని సర్దుకోమంటున్నారు నిపుణులు. దుప్పట్లు మడతపెట్టడం లాంటివి చేయాలని సూచిస్తున్నారు. దీనివల్ల బద్ధకం అదుపులోకి వస్తుందని సలహా ఇస్తున్నారు.
గదిని క్లీన్ చేసుకోవడం : మీ గదిని నిత్యం క్లీన్?గా ఉంచుకోవాలంటున్నారు నిపుణులు. కేవలం మూడు నుంచి ఐదు నిమిషాల్లో గదిని ం. నిద్రలేచిన వెంటనే గోరువెచ్చని నీరు తాగడం వల్ల రోజంతా యాక్టివ్?గా ఉండొచ్చని చెబుతున్నారు. అంతేకాదు, చేసే పని ఏకాగ్రత పెరుగుతుందని వివరిస్తున్నారు.

# అయిదు రూపాల్లో వరదరాజ స్వామి దర్శనమిచ్చే ఉత్తిరామేరూరు క్షేత్రం- వివాహం కాని వారు ఒక్కసారి దర్శిస్తే కొద్దిరోజుల్లోనే!

తమిళనాట వరదరాజ స్వామి ఆరాధన విశేషంగా చేస్తారు. బ్రహ్మదేవుడు యజ్ఞం చేసినప్పుడు, ఆ యజ్ఞగుండం నుంచి శ్రీ మహా విష్ణువు వరదరాజస్వామిగా ఆవిర్భవించాడని పురాణాలు చెబుతున్నాయి. తమిళనాడుతో పాటు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో కూడా అక్కడక్కడా వరదరాజ స్వామి ఆలయాలను చూడవచ్చు. అయితే ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కంచికి సమీపంలో వెలసి ఉన్న ఓ వరదరాజస్వామి ఆలయం చాలా ప్రత్యేకమైనది. మూడు అంతస్తుల్లో కొలువై ఉన్న ఈ ఆలయంలో అన్నీ విశేషాలే! ఈ ఆలయం ఎక్కడుంది? ఆ విశేషాలేంటో ఈ కథనంలో తెలుసుకుందాం. ఉత్తిరామేరూరు – పంచ వరద క్షేత్రం – తమిళనాడుతమిళనాడులోని కాంచీపురంకు సుమారు 30 కిలోమీటర్ల దూరంలో వెలసి ఉన్న ఉత్తరమేరూర్?లో కొలువై ఉన్న శ్రీ సుందర వరదరాజ పెరుమాళ్ ఆలయాన్ని "పంచ వరద క్షేత్రం" అని పిలుస్తారు. హిందూ పురాణాల్లో ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ క్షేత్రం 108 శ్రీ వైష్ణవ దివ్యదేశాల్లో ఒకటిగా భాసిల్లుతోంది. పాండవులు తమ వనవాస సమయంలో ఈ క్షేత్రాన్ని దర్శించి, పూజించినట్లు చెబుతారు.



ఆలయ విశేషాలు
గర్భాలయంలో స్వామి సుందర వరదుడుగా, అమ్మవారు ఆనందవల్లి తాయారుగా పూజలందుకుంటున్నారు. ఈ ఆలయంలోని శిల్పకళా వైభవం అబ్బురపరుస్తుంది. మూడంతస్థుల్లో నిర్మించి ఉన్న ఈ ఆలయంలో వరదరాజస్వామి అయిదు రూపాల్లో పంచవరదుడిగా దర్శనమివ్వడం విశేషం. ఈ ఆలయ విశేషాలు ఇప్పుడు చూద్దాం.
మూడంతస్తుల ఆలయం
గర్భాలయంలో మూలమూర్తి ఆసీన, స్థానక, శయన భంగిమల్లో మూడు మూర్తులుగానూ దర్శనమిస్తాడు. ఈ ఆలయాన్ని పాండవులు అజ్ఞాతవాస కాలంలో సేవించుకున్నారట. పాండవులు పంచవరదులను, ద్రౌపది దేవి ఆండాళ్ తల్లిని పూజించారట.
సుందర వరద పెరుమాళ్
గర్భాలయంలో మూల విరాట్ "సుందర వరద పెరుమాళ్" శ్రీదేవి భూదేవి సమేతంగా చతుర్భుజాలతో తూర్పు ముఖంగా నిలుచుని ఉన్న భంగిమలో దర్శనమిస్తాడు. ఈ మూర్తిని ధర్మరాజు పూజించాడట. ఇది చాలా పెద్ద విగ్రహం.
అనిరుద్ధ వరద పెరుమాళ్
సుందర వరద పెరుమాళ్‌కి వెనుక భాగంలో గర్భాలయం బయట, ప్రాకారంలో "అనిరుద్ధ వరద పెరుమాళ్" ఉంటాడు. ఈయన్ను నకులుడు కొలిచాడట.
"అచ్యుత వరద పెరుమాళ్"
అదే ప్రాంగణంలో దక్షిణాభిముఖంగా అచ్యుత వరద పెరుమాళ్ కొలువై ఉన్నాడు. ఈ స్వామిని అర్జునుడు ఆరాధించాడు.
కల్యాణ వరద పెరుమాళ్
ఆలయ ప్రాంగణంలో ఉన్న మరో ఉపాలయంలో ఉత్తరాభిముఖంగా "కల్యాణ వరద పెరుమాళ్" ఆదిశేషుని మీద ఆసీనుడై దర్శనమిస్తాడు. ఈయనను సహదేవుడు సేవించుకున్నాడు. ఈ మూర్తిని సేవిస్తే వివాహ విషయంలో ఆటంకాలు ఏర్పడుతూ ఆలస్యం అవుతున్న వారికి అయిదు వారాల్లో వివాహం జరిగి తీరుతుందట.
ప్రదక్షిణ వలయంలోనే మూడు వరదరాజ పెరుమాళ్ ఆలయాలు
గర్భగుడిలో మూలమూర్తిని దర్శించుకుని బయటికి వచ్చిన తరువాత ప్రదక్షిణ మార్గంలో ముగ్గురు వరద మూర్తులు దర్శనమిస్తారు. గర్భాలయంలో స్వామితో కలిపి మొత్తం 4 వరదరాజ పెరుమాళ్ ఆలయాల దర్శనం ఇక్కడే పూర్తవుతుంది. గర్భగుడి చుట్టూరా ఒక్కొక్క స్వామికి చిన్న చిన్న ఉపాలయాల్లాగా వెలసి ఉండడం విశేషం.
ద్రౌపది సేవించిన ఆండాళ్
ఆలయ ప్రాకారంలోనే ద్రౌపదీ దేవి సేవించుకున్న ఆండాళ్ తల్లిని కూడా దర్శించుకోవచ్చు. ఆవిడే "ఆనందవల్లీ తాయారు". ఇక్కడే గోదాదేవి ఉత్సవ విగ్రహాన్ని కూడా దర్శించుకోవచ్చు.
రెండో అంతస్తులో అయిదో వరదరాజ పెరుమాళ్‌ఆలయంలోని రెండవ అంతస్తులో వైకుంఠ వరద పెరుమాళ్" సుఖాసీనుడై దర్శనమిస్తాడు. భీముడు పూజించిన మూర్తి ఈయనే అంట! రెండో అంతస్తులో ఈయనే ప్రధాన మూర్తి. ఇతర దేవి దేవతలు
ఇక ఇదే అంతస్తులో కృష్ణార్జునులు నరనారాయణులుగా వెలసి ఉన్నారు. అలాగే యోగ నరసింహ స్వామి, లక్ష్మీ వరాహ స్వామి కూడా దర్శనమిస్తారు. వరాహస్వామి ఎడమ తొడమీద లక్ష్మీదేవి ఆసీనురాలై దర్శనమిస్తుంది. అలాగే కృష్ణుడు చతుర్భుజాలతో అర్జునునికి గీతోపదేశం చేస్తున్న మూర్తిని కూడా దర్శించవచ్చు. రెండో అంతస్తులోని శ్రీ మహావిష్ణువు దశావతారాలు కూడా దర్శనమిస్తాయి. మూడో అంతస్తులు శేషతల్పంపై రంగనాథుడు
ఆలయం మూడో అంతస్తుకు చేరుకుంటే ఇక్కడ గర్భాలయంలో శేషశయనుడైన రంగనాథస్వామి దర్శనమిస్తాడు. ఈ స్వామి నాభి కమలంలో బ్రహ్మదేవుడు, పాదాల చెంత శ్రీదేవి, భూదేవి వెలసి ఉంటారు.
ఇక్కడ రంగనాథుడు శయన భంగిమలో మార్కండేయుని ఆశీర్వదిస్తూ ఉండడం విశేషం.
తిరునామంతో శివయ్య!
రంగనాథ స్వామికి సమీపంలోనే తిరునామం ధరించిన శివయ్య కూడా దర్శనమివ్వడం కొంత ఆశ్చర్యం కలిగిస్తుంది. 'శివుడు ఏమిటి? తిరునామం ఏమిటి?' అని ఆశ్చర్యపోయే వారికి ఇక్కడ శివుడు లింగ రూపంలో కాకుండా మూర్తి రూపంతో నుదుటన విభూతి పుండ్రాలు కాకుండా తిరునామం ధరించి దర్శనమిస్తూ శివకేశవ అభేధాన్ని ప్రస్ఫుటం చేస్తాడు.
గంగ యమునలే ద్వారపాలకులు
సాధారణంగా విష్ణువు ఆలయంలో ద్వారపాలకులుగా జయ విజయులు, శివాలయంలో సుమ్మనిషయంబులు శృంగి, భృంగి ఉండడం సహజం. కానీ ఇక్కడ మాత్రం ద్వారపాలకులుగా గంగా యమునలు ఉండడం విశేషం. ఈ క్షేత్రంలో ఇదో ప్రత్యేకత! ఇలా ఈ ఆలయంలో ప్రతిదీ ప్రత్యేకమే. రాజగోపురానికి ఎదురుగా ఒక చిన్న రామభక్త హనుమాన్ మందిరం వెలసి ఉంది. ఇక్కడ హనుమాన్ వీరాంజనేయ స్వామిగా పూజలందుకుంటున్నాడు. అబ్బురపరిచే శిల్పకళా వైభవం
పంచ వరద క్షేత్ర దర్శనంలో భాగంగా పంచ వరదులను దర్శించిన తరువాత ఆలయ శిల్పకళా వైభవాన్ని దర్శించవచ్చు. ఒక్కొక్క అంతస్తు ఎక్కుతుంటే పైకి వెళుతున్న కొద్దీ గోపురం, దానిమీద శిల్పాలు, విమానం మీద చెక్కిన శిల్పాలు అలనాటి శిల్పకళా వైభవాన్ని కళ్లకు కట్టుతాయి. ఈ ఆలయమే ఒక అద్భుతమైన శిల్పాల రాశి!
ఎలా చేరుకోవాలి?
ఆలయాల నగరి కంచి నుంచి కేవలం ఒక గంట ప్రయాణంతో ఈ పంచ వరద క్షేత్రానికి చేరుకోవచ్చు. అచ్యుతం కేశవం కృష్ణ దామోదరం. రామనారాయణం జానకి వల్లభం.

# రోబోటిక్ రంగంలో గూగుల్ సంచలనం- మనిషి శరీరంలా కదలగల 'జెమిని రోబోటిక్స్ 2'!




రోబోటిక్ రంగంలో గూగుల్ సరికొత్త సంచలనానికి తెరలేపింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ూ×) రీసెర్చ్ ల్యాబ్ 'గూగుల్ డీప్‌మైండ్' హ్యూమనాయిడ్ (మనిషి రూపం ఉన్న) రోబోల కోసం అత్యంత శక్తివంతమైన మూడు ూ× మోడళ్లను పరిచయం చేసింది. సాధారణంగా ఇరుకైన ప్రదేశాలలో వంగడం, నడవడం, బ్యాలెన్స్ చేసుకోవడం వంటి శారీరక కదలికలు రోబోలకు చాలా క్లిష్టమైన ప్రక్రియలు. అయితే, ఈ 'జెమిని రోబోటిక్స్ 2' మోడళ్లు రోబోల పనితీరును సరికొత్త స్థాయికి తీసుకెళ్తాయని గూగుల్ పేర్కొంది.
గత వెర్షన్లతో పోలిస్తే, ఈ కొత్త ూ× మోడల్ రోబోల పైభాగంతో పాటు పూర్తి శరీర కదలికలను (ఔష్ట్రశీశ్రీవ-ఎశీఎఎ ఎశీఱశీఅం) అత్యంత కచ్చితత్వంతో నియంత్రించగలదని చెబుతోంది. దీనివల్ల రోబోలు కేవలం చిన్నపాటి పనులకే పరిమితం కాకుండా, వందలాది దశలతో కూడిన క్లిష్టమైన గృహ అవసరాలను సైతం స్వయంచాలకంగా (ూబశీఎఖవ) పూర్తి చేయగలవని సంస్థ వెల్లడించింది. ఇప్పుడు ఒక్కొక్క మోడల్? గురించి వివరంగా తెలుసుకుందాం రండి. 1. జెమిని రోబోటిక్స్ 2- పూర్తి శరీర కదలికలు: జెమిని రోబోటిక్స్ 2 అనేది ఒక వినూత్నమైన 'విజన్-లాంగ్వేజ్-యాక్షన్ మోడల్. ఇది చూసే దృశ్యాలను నం చెప్పే భాషను ) రోబోట్ కదలికలుగ మారుస్తుంది. పూర్తి నియంత్రణ: ఈ మోడల్ హ్యూమనాయిడ్ రోబోల కాళ్ల నుంచి వేలికొనల వరకు అత్యంత కచ్చితత్వంతో నియంత్రించగలదు. ఉదాహరణకు: 'అప్ట్రానిక్' సంస్థకు చెందిన 'అపోలో 2' రోబోను నియంత్రిస్తున్నప్పుడు.. దానికి "కింది అరలో ఉన్న పచ్చటి డబ్బాలో వాటరింగ్ కాన్ పెట్టు" అని ఆదేశిస్తే చాలు. అది ఆ మాటలను అర్థం చేసుకుని, ఆ పాత్రను చేతిలోకి తీసుకుని, షెల్ఫ్ వైపు నడుచుకుంటూ వెళ్లి, సరిగ్గా ఆ డబ్బాలో ఉంచుతుంది. చాకచక్యం (): అపోలో 2 రోబోకు ఉన్న 5 వేళ్లు, 22-డిగ్రీల ఫ్రీడమ్ కలిగిన చేతులను నియంత్రిస్తూ.. తాడు ముడి వేయడం లేదా జిప్‌లాక్ బ్యాగును సీల్ చేయడం వంటి పనులను కూడా ఇది చేయించగలదు. అలాగే సాధారణ రెండు వేళ్లు ఉన్న గ్రిప్పర్లను ఉపయోగించి వస్తువులను ఒకదాని పక్కన ఒకటి ఖాళీ లేకుండా గట్టిగా అమర్చడం వంటి పనులను కూడా చేయగలదు. 2. 'జెమిని రోబోటిక్స్ జు= 2'- ఆలోచించే శక్తి, భాగస్వామ్యం: ఇది ఒక 'ఎంబోడీడ్ రీజనింగ్' (జు=), 'విజన్ లాంగ్వేజ్ మోడల్' (ూవీ). ఇది ఒక స్వతంత్ర ఏజెంట్‌లా (సొంతంగా ఆలోచించి నిర్ణయాలు తీసుకునే శక్తితో) పనిచేస్తుంది. నిర్ణయాధికారం: దీని సహాయంతో రోబోలు మనుషులతో మాట్లాడగలవు, భౌతిక ప్రపంచాన్ని అర్థం చేసుకోగలవు, కొన్ని నిమిషాల పాటు సాగే వందలాది దశలతో కూడిన క్లిష్టమైన గృహ అవసరాలను సైతం స్వయంచాలకంగా ప్లాన్ చేసుకోగలవు. మల్టీ-రోబోట్ కొలాబరేషన్: రోబోలు ఒక టీమ్‌లా కలిసి పనిచేసే సరికొత్త సామర్థ్యాన్ని ఇది పరిచయం చేసింది. దీనివల్ల వేర్వేరు రకాల రోబోలు పరస్పరం మాట్లాడుకుంటూ, ఒకే రోబోట్ ఒంటరిగా చేయలేని అత్యంత సంక్లిష్టమైన పెద్ద పనులను సైతం కలిసికట్టుగా పూర్తి చేయగలవు. 3. 'జెమిని రోబోటిక్స్ ఆన్-డివైస్ 2'- లోకల్ రన్నింగ్: ఇది రోబోటిక్ పరికరాలపై నేరుగా () రన్ అవ్వడానికి ఆప్టిమైజ్ చేసిన గూగుల్ అత్యంత సమర్థవంతమైన మోడల్. ఇంటర్నెట్ అవసరం లేదు: రోబోలు ఎటువంటి ఇంటర్నెట్ కనెక్టివిటీ లేదా నెట్‌వర్క్ ఆలస్యం లేకుండా వేగంగా పనిచేయాల్సిన పరిస్థితుల్లో ఇది ఎంతో సహాయపడుతుంది. త్వరగా అలవాటు పడటం: జెమిని రోబోటిక్స్ 1.5 లోని "మోషన్ ట్రాన్స్ఫర్" (కదలికలను బదిలీ చేసే) సాంకేతికత ఆధారంగా దీన్ని రూపొందించారు. దీని సహాయంతో, ఈ మోడల్ కేవలం కొన్ని గంటల వ్యవధిలోనే.. కేవలం 200 కంటే తక్కువ ఉదాహరణల డేటాతో సరికొత్త రోబోల శరీరాలకు సులభంగా అలవాటు పడిపోగలదు. రోబోట్ ఆకారం, దాని సెన్సార్లు, కదలికల పరిధుపరిధులు పూర్తిగా భిన్నంగా ఉన్నప్పటికీ ఇది అద్భుతంగా పనిచేస్తుందని గూగుల్ డీప్‌మైండ్ చెబుతోంది.
ప్రస్తుతానికి ఈ రోబోల కదలికల వేగం ఇంకా పెరగాల్సి ఉన్నప్పటికీ.. మనుషుల స్థాయి కచ్చితత్వాన్ని, వేగాన్ని అందుకోవడానికి తమ పరిశోధనలను మరింత ముందుకు తీసుకెళు_న్నట్లు సంస్థ వెల్లడించింది. ఇది భవిష్యత్తులో మన దైనందిన జీవితాలను, పారిశ్రామిక రంగాన్ని శాసించే సరికొత్త 'హ్యూమనాయిడ్ విప్లవానికి' నాంది పలకడమే కాకుండా.. రోబోల వాడకాన్ని పూర్తిగా మార్చగలదు.

# నా అటిట్యూడ్ వల్లే జట్టులో చోటు కోల్పోయా....

**ఎప్పుడూ కెప్టెన్సీ కోసం ఆడలేదు..**

**ఓ ఇంటర్వ్యూలో హార్దిక్ పాండ్యా ఆసక్తికర వ్యాఖ్యలు**

కెరీర్ ప్రారంభంలో తన ఆట కంటే అటిట్యూడ్ నచ్చకనే జట్టు నుంచి తప్పించేవారని హార్దిక్ పాండ్యా తెలిపాడు. అప్పుడు తనకు ఈ విషయం తెలిసేది కాదని చెప్పుకొచ్చాడు. గాయంతో భారత జట్టుకు దూరమైన హార్దిక్ పాండ్యా.. బెంగళూరులోని బీసీసీఐ సెంట్రల్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో రిహాబిలిటేషన్ తీసుకుంటున్నాడు. టీమిండియా తదుపరి వైట్ బాల్ సిరీస్‌లు ఆడేందుకు సిద్ధమవుతున్నాడు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న హార్దిక్ పాండ్యా తన కెరీర్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తాను ఎప్పుడూ కెప్టెన్సీ కోసం ఆడలేదని, జట్టు కోసమే ఆడానని తెలిపాడు. 'సారథ్యం విషయానికి వస్తే.. నాకు నేను ఎప్పుడూ సందేహించలేదు. ఎందుకంటే నేను ఎప్పుడు పదవులు కోసమో లేక నా మాట నెగ్గించుకోవడానికో ఆడను. నేను కెప్టెన్ కాకపోయినా జట్టులో నాయకుడిలాంటి వాడినని భావిస్తాను. జట్టులో నాది ఒక ప్రత్యేకమైన, ప్రభావవంతమైన పాత్ర అని నాకు తెలుసు. నేను చెప్పే మాటలను జట్టులో 11 మంది ఆటగాళ్లు వింటారు. నాయకుడిగా ఉండటానికి కెప్టెనే కానవసరం లేదనేది నా నమ్మకం. ఒక ఆటగాడిగా కూడా నాయకుడిగా ఉండవచ్చు. నేను చాలా అదృష్టవంతుడిని, కృతజ్ఞుడిని అని భావిస్తున్నా. నేను కెప్టెన్సీ కోసం ఎప్పుడూ ఆడలేదు. ప్రతి క్రికెటర్ కల దేశానికి ప్రాతినిధ్యం వహించడమే. కానీ కెప్టెన్సీ అనేది ఒక అదనపు గౌరవం. అయితే ఆ సంతోషం నాకు కొద్ది నిమిషాలు మాత్రమే నిలిచింది. ఆ తర్వాత జట్టును ఎలా మెరుగుపర్చగలననే ఆలోచించాను. ఆ సమయాన్ని నేను ఆస్వాదించాను. అయితే వాటిని నేను మనసుకు తీసుకోను. ఎందుకంటే అవి ఏ క్షణంలోనైనా మనల్ని విడిచివెళ్లిపోవచ్చు. ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పడం నాకు ముఖ్యం కాదు. ఎందుకంటే అది నాకు అనవసరం. నా పనితో నేను సంతోషంగా ఉన్నానా లేదా? అన్నదే నాకు ముఖ్యం. నేను క్రికెట్ నుంచి బ్రేక్ తీసుకోవడానికి ప్రధాన కారణం నా మనసును ఉత్తేజపరుచుకొని, ఆ పాత ఉత్సాహాన్ని తిరిగి పొందడమే. కేవలం ఆటను ఆస్వాదించడానికే ప్రయత్నిస్తాను. నేను కష్టపడేది కేవలం నా కోసమే. నా సంతోషం, మనశ్శాంతి కోసమే, ఇతరుల కోసం కాదు. అంతా సవ్యంగా సాగినప్పుడు నేను విమర్శకులపై ప్రతీకారం తీర్చుకున్నానని అందరూ అనవచ్చు. కానీ అది నా ఉద్దేశం ఏ మాత్రం కాదు. నాకు నేను సంతృప్తి చెందడమే నా ఏకైక లక్ష్యం. నేను వచ్చిన



నేపథ్యం. నా ప్రయాణం ఆధారంగా నేను ప్రత్యేకంగా నిలబడాల్సి వచ్చింది. నా వ్యక్తిత్వం మొదటి నుంచి పూర్తిగా భిన్నంగా ఉండేది. అందుకే నేను ఎదిగే క్రమంలో చాలా సమస్యలను ఎదుర్కొన్నాను. నాకు రంగురంగుల వస్తువులు అంటే ఇష్టం. నేను ఎప్పుడూ చురుకుగా.. హాస్య భరితంగా ఉండేవాడిని. నేను సాధారణ సాంప్రదాయ క్రికెటర్లలా కాకుండా.. కాస్త భిన్నమైన వ్యక్తిని. ఇప్పుడు అది నాకు అనుకూలంగా ఉండొచ్చు. కానీ తొలినాళ్లలో నన్ను చాలా జట్టు నుంచి తొలగించారు. పరుగులు చేయనందవల్ల కాదు.. నా అటిట్యూడ్ నచ్చకనే జట్టు నుంచి తప్పించేవారు. అప్పుడు అటిట్యూడ్ అంటే ఏంటో కూడా నాకు తెలియదు. దాని గురించి నాకేమీ అవగాహన కూడా లేదు.'అని హార్దిక్ పాండ్యా చెప్పుకొచ్చాడు.

# కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత బాక్సర్ల విశ్వరూపం



**• ఏడుకు పెరిగిన**

**భారత్ స్వర్ణ పతకాల సంఖ్య**

స్కాట్లాండ్‌లోని గ్లాస్గో వేదికగా జరుగుతున్న కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత బాక్సర్ల విజయ పరంపర కొనసాగుతోంది. శనివారం జరిగిన బాక్సింగ్ ఈవెంట్లలో ఇద్దరు బాక్సర్లు.. నిమిషాల వ్యవధిలో రెండు స్వర్ణ పతకాలను సొంతం చేసుకున్నారు. మొత్తంగా సుమారు గంట వ్యవధిలో భారత బాక్సర్లు మూడు పతకాలు సాధించి క్రీడాభిమానులను మురిపించారు. మహిళల విభాగంలో ప్రీతి పవార్ , జైస్మిన్‌లు పసిడి పతకాలతో మెరవగా, పురుషుల విభాగంలో జాదుమణి సింగ్ రజత పతకాన్ని ముద్దాడి భారత్ పతకాల పట్టికను మరింత ముందుకు తీసుకెళ్లారు. మహిళల విభాగంలో 22 ఏళ్ల యువ బాక్సర్ ప్రీతి పవార్ సరికొత్త చరిత్ర సృష్టించింది. ఫైనల్ పోరులో చురుకైన కదలికలు, శక్తివంతమైన పంచ్‌లతో ప్రత్యర్థిపై విరుచుకుపడి విజయాన్ని అందుకుంది. ఈ కామన్వెల్త్ గేమ్స్ 2026 బాక్సింగ్ విభాగంలో భారత్‌కు మొట్టమొదటి స్వర్ణ పతకాన్ని అందించిన బాక్సర్‌గా ప్రీతి పవార్ నిలిచింది. ఫైనల్‌లో కెనడాకు చెందిన స్కార్లెట్ సవన్నా డెల్గాడోను ప్రీతి 5-0 తేడాతో మట్టికరిపించింది. దీంతో ప్రీతి పవార్ ఫైనల్ మ్యాచ్‌ను వన్ సైడ్ చేసేసింది. ప్రీతి ఇచ్చిన జోష్‌తో బరిలోకి దిగిన ప్రపంచ ఛాంపియన్, ఆర్మీ బాక్సర్ జైస్మిన్ లంబోరియా తన అనుభవాన్నంతా ఉపయోగించి రింగ్‌లో ప్రత్యర్థికి చుక్కలు చూపించింది. పంచ్‌ల వర్షం కురిపిస్తూ ఏకపక్షంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో విజయం సాధించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. ఫైనల్‌లో నార్తర్న్ ఐర్లాండ్‌కు చెందిన మైఖేలా వాల్ష్‌పై జైస్మిన్ ఏకంగా 5-0 తేడాతో ఘన విజయం సాధించింది. దీంతో నిమిషాల వ్యవధిలోనే భారత్ ఖాతాలో రెండు స్వర్ణాలు చేరాయి. జైస్మిన్ సాధించిన ఈ విజయంతో కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారతదేశం సాధించిన మొత్తం స్వర్ణ పతకాల సంఖ్య 7కు చేరుకుంది. మరోవైపు పురుషుల ఫైనల్లో పోరాడిన భారత బాక్సర్ జాదుమణి సింగ్ అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకున్నాడు. అత్యంత ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ పోరులో చివరి వరకు పోరాడినప్పటికీ, స్వల్ప తేడాతో విజయాన్ని చేజార్చుకొని రజత పతకంతో సరిపెట్టుకున్నాడు. మొత్తంగా గంట వ్యవధిలోనే భారత్ రెండు స్వర్ణాలు, ఒక రజతం సాధించింది.

# విండీస్ టీమ్‌లో భగ్గుమన్న విభేదాలు!

వెస్టిండీస్ హెడ్ కోచ్ డారెన్ సామీపై ఆ జట్టు ఫాస్ట్ బౌలర్ అల్జారీ జోసెఫ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాడు. తానేం డారెన్ సామీ తొత్తును కాదని, వెస్టిండీస్ ఆటగాడినని స్పష్టం చేశాడు. వ్యక్తిగత కక్షతో తన గురించి అవాస్తవాలు మాట్లాడటం డారెన్ సామీకి తగదని హితవు పలికాడు. తన గురించి అన్నీ తెలిసి కూడా ఎందుకు అసత్యాలు మాట్లాడాడో అర్థం కావడం లేదన్నాడు. డబ్ల్యూటీసీ 2027 ఎడిషన్‌లో భాగంగా సొంతగడ్డపై పాకిస్థాన్‌తో వెస్టిండీస్ రెండు టెస్ట్‌ల సిరీస్ ఆడుతోంది. ఈ సిరీస్‌లో తొలి మ్యాచ్‌ను వెస్టిండీస్ గెలిచి 1-0తో ఆధిక్యంలో నిలిచింది. అయితే ఈ సిరీస్‌కు అల్జారీ జోసెఫ్ దూరమయ్యాడు. వ్యక్తిగత కారణాలతోనే అల్జారీ జోసెఫ్ ఈ సిరీస్ ఆడటం లేదని వెస్టిండీ క్రికెట్ బోర్డు ప్రకటించింది. కానీహెడ్ కోచ్ డారెన్ సామీ మాత్రం భిన్నమైన కారణాన్ని చెప్పాడు. అల్జారీ జోసెఫ్ ఉద్దేశపూర్వకంగానే జట్టు సెలెక్షన్‌కు దూరంగా ఉన్నాడని, పాకిస్థాన్‌తో ఆడటానికి అతను నిరాకరించాడని తెలిపాడు. ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. పాకిస్థాన్ మీడియాతో పాటు అభిమానులు అల్జారీ జోసెఫ్‌పై విమర్శలు గుప్పించారు. ఈ వ్యాఖ్యలపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో స్పందించిన అల్జారీ జోసెఫ్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. 'ఈ సిరీస్‌కు ముందు నేను



మా హెడ్ కోచ్‌తో మాట్లాడాను. విండీస్ బోర్డుతో కూడా చర్చించాను. ఆ సమయంలోనే బోర్డు నేను వ్యక్తిగత కారణాల వల్ల దూరమయ్యానని ప్రకటించింది. అన్ని విషయాలు తెలిసి కూడా సామీ అలా ఎందుకు చెప్పాడో నాకు అర్థం కావడం లేదు. అతని వ్యాఖ్యలు ఎక్కడికి దారితీస్తాయో నాకు తెలుసు. నా గురించి తెలిసి కూడా ఇలా మాట్లాడటం ఎందుకు? నిజానికి ఈ ఏడాది నేను ఆటకు దూరంగా ఉన్నా. కండరాల నొప్పి కారణంగా నా శరీరం సహకరించడం లేదు. టెస్ట్ ఫార్మాట్ ఆడేందుకు నేను ఏ మాత్రం సిద్ధంగా లేను. ఇవన్నీ తెలిసి కూడా సామీ నాకు వ్యతిరేకంగా మాట్లాడాడు. ఇలా సమయం, సందర్భం లేకుండా ఎలా మాట్లాడుతారు? నేను ప్రొఫెషనల్క్రికెట్‌ను. నా పనిని నేను చేసుకుంటా. నేను వెస్టిండీస్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నా. నేనేం డారెన్ సామీ తొత్తును కాదు. కాబట్టి ఈ వ్యాఖ్యలతో నాకు ఒరిగేదేం లేదు. అయినా నేనేం జట్టు సభ్యులను స్నేహితులుగా మార్చుకునేందుకు ఆడటం లేదు. వెస్టిండీస్ ప్రజలకు ప్రాతినిధ్యం వహిస్తున్నా. ఎవర్ని పట్టించుకోకుండా నా బాధ్యతనే నేను నిర్వర్తిస్తాను.'అని అల్జారీ జోసెఫ్ పేర్కొన్నాడు. ఈ ఇద్దరి వ్యాఖ్యలు వెస్టిండీస్ క్రికెట్‌లోని విభేదాలను బయటపెట్టాయి. వెస్టిండీస్, పాకిస్థాన్ మధ్య రెండో టెస్ట్ ఆదివారం నుంచి ప్రారంభం కానుంది.

# రుమేష్ తారంగ పతిరగె సంచలనం

**• రికార్డు త్రోతో పసిడి పట్టిన అథ్లెట్ రుమేష్**





స్కాట్లాండ్‌లోని గ్లాస్గో వేదికగా జరిగిన కామన్వెల్త్ గేమ్స్ 2026 పురుషుల జావెలెన్ త్రో ఫైనల్లో శ్రీలంకకు చెందిన 23 ఏళ్ల యంగ్ అథ్లెట్ రుమేష్ తారంగ పతిరగె సంచలనం సృష్టించాడు. ఏకంగా 89.75 మీటర్ల దూరం జావెలిన్ విసిరి, ఒలింపిక్ ఛాంపియన్లు నీరజ్ చోప్రా, అర్షద్ నదీమ్‌లను ఓడించి పసిడి పతకాన్ని కైవసం చేసుకున్నాడు. చిన్నతనంలో క్రికెట్ ఫాస్ట్ బౌలర్‌గా రాణించిన రుమేష్, తండ్రి ప్రోత్సాహంతో జావెలెన్ త్రో వైపు మళ్లి ఈ స్థాయికి ఎదిగాడు. జావెలెన్ త్రోలో నీరజ్ చోప్రాకు ప్రధాన పోటీదారుగా మారాడు. కామన్వెల్త్ గేమ్స్ 2026 పురుషుల జావెలెన్ త్రో అనగానే అందరి దృష్టి ఒలింపిక్ గోల్డ్ మెడలిస్ట్‌లు భారత స్టార్ నీరజ్ చోప్రా, పాకిస్థాన్‌కు చెందిన అర్షద్ నదీమ్‌లపైనే ఉంది. అయితే గ్లాస్గో వేదికగా శనివారం తెల్లవారుజామున జరిగిన ఫైనల్లో అందరి అంచనాలను తలకిందులు చేస్తూ శ్రీలంకకు చెందిన 23 ఏళ్ల రుమేష్ తరంగ పతిరగె సంచలన ప్రదర్శన చేశాడు. ఫైనల్లో ఏకంగా 89.75 మీటర్ల దూరం ఈటెను విసిరి పసిడి పతకాన్ని ముద్దాడాడు. దీని ద్వారా కామన్వెల్త్ గేమ్స్ అథ్లెటిక్స్ విభాగంలో శ్రీలంక తరఫున స్వర్ణ పతకం సాధించిన తొలి అథ్లెట్‌గా రుమేష్ రికార్డు క్రియేట్ చేశాడు. ఈ విభాగంలో నీరజ్ చోప్రా రజతం, భారత్‌కే చెందిన యశ్వీర్ సింగ్ కాంస్యం సాధించారు. దీంతో ఆసియా అథ్లెట్లు పోడియంను క్లీన్ స్వీప్ చేశారు. వాస్తవానికి 2026 సీజన్ ప్రారంభం నుంచే రుమేష్ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. పర్త్ ట్రాక్ క్లాసిక్ గెలవడంతో పాటు, మార్చిలో 89.37 మీటర్లతో జాతీయ రికార్డు నమోదు చేశాడు. ఆ తర్వాత కెన్యాలోని కిప్ కేనో క్లాసిక్ గెలిచిన అతడు, రోమ్ డైమండ్ లీగ్‌లో ఏకంగా 92.62 మీటర్ల కళ్ళు చెదిరే త్రో విసిరి ప్రపంచ దృష్టిని ఆకర్షించాడు. ఈ సీజన్‌లో 90 మీటర్ల మార్కును దాటిన ఏకైక అథ్లెట్‌గా నిలిచాడు. ఆ తర్వాత ఓస్ట్రావా గోల్డెన్ స్పైక్, దోహా డైమండ్ లీగ్‌లలో కూడా విజయం సాధించి గ్లాస్గోలో అడుగుపెట్టాడు. అయితే కెరీర్ ప్రారంభం నుంచి రుమేష్.. జావెలిన్ త్రోయర్ కాదు. రుమేష్, కాలేజీలో చదువుతున్న రోజుల్లో క్రికెట్‌లో ఫాస్ట్ బౌలర్‌గా మంచి వేగంతో బంతులు విసిరేవాడు. సుమారు 130 కి.మీ వేగంతో బ్యాటర్లకు బంతులు సంధించేవాడు. కానీ స్వతహాగా డిస్కస్ త్రోయర్ అయిన తన తండ్రి ప్రోత్సాహంతో 2017లో జావెలెన్ పట్టాడు. ఆ నిర్ణయం అతడి జీవితాన్ని మార్చివేసింది. 2022 ప్రపంచ అండర్-20 ఛాంపియన్‌షిప్‌లో 7వ స్థానంలో నిలిచిన రుమేష్, ఆస్ట్రేలియాలోని క్వీన్స్‌లాండ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్‌లో మైక్, కేల్సీ బార్బర్ అనే ప్రముఖ కోచ్‌ల శిక్షణలో తనను తాను మెరుగుపరుచుకున్నాడు. నిలకడగా 88 మీటర్లకు పైగా ఈటెను విసరడాన్ని అలవాటుగా చేసుకున్నాడు. ఇక గత కొన్నేళ్లుగా ఆసియాలో జావెలిన్ త్రోయర్లు అంటే.. నీరజ్ చోప్రా, అర్షద్ నదీమ్‌ల పేరే వినిపించేది. కానీ గ్లాస్గో విజయంతో రుమేష్.. ఆ కాంబినేషన్‌ను త్రిముఖ పోరుగా మార్చేశాడు. ఈ సీజన్ బెస్ట్ త్రో (92.62 మీటర్లు), కామన్వెల్త్ గోల్డ్ మెడల్‌తో ఉన్న రుమేష్, రాబోయే ఆసియా గేమ్స్‌లో నీరజ్ చోప్రాకు అతిపెద్ద సవాల్‌గా నిలవడం ఖాయంగా కనిపిస్తోంది. ఒకప్పుడు ఫాస్ట్ బౌలర్‌గా ఉన్న కుర్రాడు, ఇప్పుడు ప్రపంచ జావెలెన్ రంగాన్ని శాసించే స్థాయికి ఎదిగాడు.

# ఫైనల్‌కు తాన్వీ శర్మ

తైపీ: తైపీ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీ సూపర్-300లో భారత మహిళా యువ షట్లర్ తాన్వీ శర్మ సంచలనం నమోదు చేసింది. శనివారం జరిగిన సెమీఫైనల్లో తనకంటే మెరుగైన ర్యాంక్ క్రీడాకారిణి హు-సన్-హువాంగ్‌ను ఓడించింది. ఏకపక్షంగా సాగిన గేమ్‌లో తాన్వీ 21-17, 21-11తో 5వ ర్యాంక్ క్రీడాకారిణి, తైపీకి చెందిన హువాంగ్‌పై విజయం సాధించింది. ఈ మ్యాచ్ కేవలం 33 నిమిషాల్లోనే ముగిసింది. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో తాన్వీ శర్మ 34వ ర్యాంక్ క్రీడాకారిణి. ఆదివారం జరిగే ఫైనల్లో నుయెన్(వియత్నాం)తో తలపడనుంది. మరో సెమీస్‌లో నుయేన్ 15-21, 18-21తో 3వ ర్యాంకర్, భారత్‌కు చెందిన ఉన్నతి హుడాను ఓడించింది. ఇక పురుషుల సింగిల్స్‌లో కిరణ్ జార్జి ఓటమిపాలయ్యాడు. శనివారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో కిరణ్ జార్జి 12-21, 10-21తో జపాన్‌కు చెందిన 4వ ర్యాంక్ ఆటగాడు వుదాయ్ ఒకిమోటో చేతిలో ఓడాడు.



# కొరియన్ కనకరాజు ట్రైలర్ విడుదల

వరుణ్ తేజ్ కథానాయకుడిగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందిన తాజా చిత్రం 'కొరియన్ కనకరాజు'. రితిక నాయక్ కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఆగస్టు 7న విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్రబృందం మూవీ ట్రైలర్‌ను విడుదల చేసింది. థ్రిల్, హాస్యం, హారర్ అంశాలను మేళమించి మూవీని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. రాజీవ్ రెడ్డి, సాయిబాబు జాగర్లమూడి నిర్మించారు. సత్య కీలక పాత్ర పోషిస్తున్న ఈమూవీకి తమన్ మ్యూజిక్ అందిస్తున్నారు. కొరియన్ కనకరాజు పై రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. ఇప్పటికే విడుదలైన పోస్టర్లు, టీజర్, పాటలు ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని కలిగించగా.. తాజాగా విడుదలైన ట్రైలర్ సినిమాపై ఉన్న హైప్‌ను మరో స్థాయికి తీసుకెళ్లింది. తాజా ట్రైలర్‌ను బట్టి చూస్తే.. ఈ సినిమా పూర్తి స్థాయి కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందినట్లు తెలుస్తోంది. అనంతపురానికి చెందిన ఓ సాధారణ యువకుడు, కొరియన్ మాఫియా ప్రపంచం మధ్య జరిగే ఆసక్తికర పరిణామాలే కథకు ప్రధాన బలంగా కనిపిస్తున్నాయి. హారర్, కామెడీ, యాక్షన్ అంశాలను దర్శకుడు మేర్లపాక గాంధీ వినోదాత్మకంగా రూపొందించినట్టు ట్రైలర్ స్పష్టం చేస్తోంది. ఈ చిత్రంలో వరుణ్ తేజ్ రెండు విభిన్న షేడ్స్‌లో కనిపించనున్నట్లు ట్రైలర్ సూచిస్తోంది. ఒకవైపు అనంతపురం యువకుడిగా మాస్ బాడీ లాంగ్వేజ్‌తో అలరిస్తూనే, మరోవైపు కొరియన్ మాఫియా డాన్ పాత్రలో స్టైలిష్ లుక్, స్వాగ్‌తో ఆకట్టుకున్నారు. రెండు పాత్రలకు భిన్నమైన హావభావాలు, బాడీ లాంగ్వేజ్, మేకోవర్‌తో వరుణ్ తేజ్ చూపించిన వైవిధ్యం అభిమానులను ఆకట్టుకుంటోంది. ట్రైలర్‌లో నటుడు సత్య చెప్పిన పంచ్ డైలాగులు నవ్వులు పూయిస్తున్నాయి. ఆయన కామెడీ టైమింగ్ సినిమాకు ప్రధాన ఆకర్షణగా




నిలుస్తుందని ట్రైలర్‌ను చూసిన ప్రేక్షకులు అభిప్రాయపడుతున్నారు. హీరోయిన్ రిథికా నాయక్ తన గ్లామర్, స్క్రీన్ ప్రెజెన్స్‌తో ఆకట్టుకున్నారు. ఇప్పటికే విడుదలైన రెండు పాటలు మంచి ఆదరణ పొందగా, ట్రైలర్‌లో ఎస్. థమన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మరింత ఉత్సాహాన్ని కలిగిస్తోంది. ముఖ్యంగా యాక్షన్, హారర్ సన్నివేశాల్లో థమన్ సంగీతం సినిమాకు అదనపు బలంగా కనిపిస్తోంది. ఈ చిత్రాన్ని యూవీ క్రియేషన్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. ట్రైలర్‌లో కనిపించిన విజువల్స్, సెట్స్, సాంకేతిక నాణ్యత సినిమాను భారీ స్థాయిలో తెరకెక్కించినట్లు తెలియజేస్తున్నాయి. ఆగస్టు 7న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానున్న 'కొరియన్ కనకరాజు' ఇప్పటికే మంచి పాజిటివ్ బజ్‌ను సొంతం చేసుకుంది. ట్రైలర్ విడుదల తర్వాత సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు మరింత పెరిగాయి. హారర్, కామెడీ, యాక్షన్, ఎమోషన్‌లతో కూడిన పూర్తి స్థాయి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.

# జూలో రెండు జంతువులను దత్తత తీసుకున్న అన్నా కొణిదెల



ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ సతీమణి అన్నా కొణిదెల (అన్నా లెజినోవా) మరోసారి తన సేవా దృక్పథంతో ప్రశంసలు అందుకుంటున్నారు. గత కొంతకాలంగా సోషల్ మీడియాలో చురుకుగా ఉంటున్న ఆమె.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల తనకున్న గౌరవాన్ని తరచూ పంచుకుంటూ అభిమానులకు మరింత చేరువవుతున్నారు. రష్యాలో జన్మించినప్పటికీ భారతీయ ఆచారాలను పాటిస్తూ పూజలు, పండుగలు, కుటుంబ వేడుకల్లో సంప్రదాయ దుస్తులతో కనిపించే అన్నా కొణిదెలకు ఇప్పటికే సోషల్ మీడియాలో మంచి ఆదరణ ఉంది. ఇప్పుడు ఆమె తీసుకున్న మరో నిర్ణయం అందరి ప్రశంసలను అందుకుంటోంది. తాజాగా అన్నా కొణిదెల హైదరాబాద్ నెహ్రూ జూలాజికల్ పార్క్‌లోని రెండు జంతువులను దత్తత తీసుకున్నారు. అందులో ఒకటి ఆసియా ఏనుగు, మరొకటి రాయల్ బెంగాల్ టైగర్. ఈ జంతువుల ఆహారం, వైద్య సంరక్షణతో పాటు ఇతర నిర్వహణ ఖర్చులను ఇకపై ఆమె భరిస్తారని సమాచారం. జూ పార్క్‌లో ఆయా జంతువుల వద్ద అన్నా కొణిదెల దత్తత తీసుకున్నట్లు ప్రత్యేక బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. ఈ విషయాన్ని ఆమె తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీ ద్వారా అభిమానులతో పంచుకున్నారు. ఇంతకుముందు పవన్ కళ్యాణ్ కూడా విశాఖపట్నం జూలో జిరాఫీలను దత్తత తీసుకుని జంతు సంరక్షణకు తన వంతు సహకారం అందించారు. ఇప్పుడు అదే స్ఫూర్తితో అన్నా కొణిదెల కూడా ముందుకు రావడం అభిమానులను ఆకట్టుకుంటోంది.

# పెళ్ళి చుట్టూ సాగే కథతో క్రేజీ కళ్యాణం

అనుపమ పరమేశ్వరన్, తరుణ్ భాస్కర్, అఖిల్ రాజ్, నరేష్ వీకే కీలక పాత్రల్లో నటిస్తున్న ఎంటర్‌టైనర్ 'క్రేజీ కళ్యాణం'. బద్రప్ప గాజుల దర్శకుడు. బూసమ్ జగన్ మోహన్‌రెడ్డి నిర్మిస్తున్నారు. శనివారం ఈ చిత్ర టీజర్ విడుదలైంది. పెళ్లి చుట్టూ సాగే ఆసక్తికరమైన కథతో పూర్తి వినోదాత్మక చిత్రంగా దీన్ని తీర్చిదిద్దినట్లు ప్రచార చిత్రం చూస్తే అర్థమవుతోంది. సురేశ్ బొబ్బిలి ఈ సినిమాకు సంగీతం అందించారు.




# లవ్, బ్రేకప్ వార్తలపై అనుపమ పరమేశ్వరన్ స్పందన

ఇప్పుడు ప్రశాంతత వైపు అడుగులు వేస్తున్నానని వెల్లడి

ప్రముఖ హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో తమిళ్ యంగ్ హీరో ధ్రువ్ విక్రమ్‌తో తన లవ్ లైఫ్, బ్రేకప్ వార్తలపై వస్తున్న ఊహాగానాలపై ఎట్టకేలకు స్పందించింది. నెట్టింట వైరల్ అవుతున్న రూమర్లకు స్వస్తి పలుకుతూ ఆమె చేసిన ఎమోషనల్ కామెంట్స్ ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. గత ఏడాది కాలంగా తన జీవితంలో అనేక ఒడిదుడుకులు, మానసిక సంఘర్షణలు ఎదుర్కొన్నానని అనుపమ ఆవేదన వ్యక్తం చేసింది. ఆ సమయంలో అత్యంత కష్టమైన పరిస్థితులను దాటుకుని ముందుకు రావాల్సి వచ్చిందని తెలిపింది.

"గత ఏడాది నా జీవితంలో అత్యంత సంక్లిష్టమైన, కష్టతరమైన ఘట్టం నడిచింది. ఆ కష్టాలను దాటుకుని, ఇప్పుడు మళ్లీ నా జీవితంలో సంతోషం, ప్రశాంతత వైపు అడుగులు వేస్తున్నాను" అని అనుపమ పేర్కొంది. పరిస్థితులు ఎలా ఉన్నా మనల్ని మనం ప్రేమించుకోవడం, స్వీయ స్వేచ్ఛను ఎంచుకోవడం ఎంతో ముఖ్యమని చెబుతూ... అభిమానులు, శ్రేయోభిలాషులు అందించిన మద్దతుకు ధన్యవాదాలు తెలిపింది.



# కార్తీ 'సర్దార్ 2' టీజర్.. యాక్షన్ డోస్ నెక్స్ట్ లెవెల్!




కోలీవుడ్ హీరో కార్తీ కెరీర్‌లో బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన స్పై యాక్షన్ థ్రిల్లర్ 'సర్దార్' (2022) చిత్రానికి సీక్వెల్‌గా వస్తున్న 'సర్దార్ 2' టీజర్ విడుదలైంది. యాక్షన్ ప్రియులను ఉర్రూతలూగించేలా ఉన్న ఈ టీజర్‌తో పాటు, సినిమా విడుదల తేదీని కూడా మేకర్స్ ప్రకటించారు. ఈ చిత్రాన్ని పాన్ ఇండియా స్థాయిలో సెప్టెంబర్ 10న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు తెలిపారు.

టీజర్‌ను బట్టి చూస్తే, ఈసారి అంతర్జాతీయ కుట్రలను ఛేదించే సీక్రెట్ ఏజెంట్‌గా కార్తీ మరింత పవర్‌ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. మొదటి భాగంలో లాగే ఇందులో కూడా తండ్రీకొడుకులుగా ద్విపాత్రాభినయం చేస్తున్నారు. హాలీవుడ్ చిత్రాలను తలపించేలా హై-స్పీడ్ ఛేజ్ సీక్వెన్సులు, భారీ యాక్షన్ బ్లాక్స్‌తో టీజర్‌ను తీర్చిదిద్దారు. దీంతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగిపోయాయి.'సర్దార్' మొదటి భాగానికి దర్శకత్వం వహించిన పీఎస్ మిత్రన్ ఈ సీక్వెల్‌ను కూడా తెరకెక్కిస్తున్నారు. కార్తీ సరసన మాళవిక మోహనన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, విలక్షణ నటుడు ఎస్‌జే సూర్య ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నారు. ఆషికా రంగనాథ్, రాశీ ఖన్నా, రాజీషా విజయన్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. మొదటి భాగానికి అద్భుతమైన నేపథ్య సంగీతం అందించిన శామ్ సీఎస్ ఈ చిత్రానికి కూడా సంగీతం అందిస్తున్నారు.ప్రిన్స్ పిక్చర్స్ పతాకంపై ఎస్. లక్ష్మణ్ కుమార్ ఈ చిత్రాన్ని అత్యంత భారీ బడ్జెట్‌తో, ఉన్నత సాంకేతిక విలువలతో నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సినిమాను తెలుగు, తమిళం, హిందీతో పాటు పలు భారతీయ భాషల్లో ఏకకాలంలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. టీజర్ విడుదల తర్వాత 'సర్దార్' మొదటి భాగాన్ని మించి ఈ సీక్వెల్ బాక్సాఫీస్ వద్ద విజయం సాధిస్తుందని అభిమానులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# ఎన్టీఆర్ 'డ్రాగన్' సినిమా శ్రీలంక షెడ్యూల్ రద్దు!

యాక్షన్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ – మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ కాంబినేషన్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న 'డ్రాగన్' చిత్రం షూటింగ్ కు బ్రేక్ పడింది. ఇటీవల హై-వోల్టేజ్ యాక్షన్ సీక్వెన్స్ చిత్రీకరిస్తుండగా ఎన్టీఆర్ భుజానికి తీవ్ర గాయమవడంతో సినీ వర్గాల్లో, అభిమానుల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమైంది. అయితే, వైద్యుల సూచన మేరకు తారక్ ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నారని, కంగారు పడాల్సిన పనిలేదని ఆయన టీమ్ భరోసా ఇచ్చింది.వైద్యులు ఎన్టీఆర్‌ను సుమారు 6 నుంచి 8 వారాల పాటు పూర్తి విశ్రాంతి తీసుకోమని స్పష్టం చేయడంతో, 'డ్రాగన్' చిత్రీకరణను మేకర్స్ తాత్కాలికంగా నిలిపివేసినట్టు తెలుస్తోంది. ఈ గాయం కారణంగా చిత్ర యూనిట్ ప్లాన్ చేసిన భారీ శ్రీలంక షెడ్యూల్‌ను పూర్తిగా రద్దు చేసినట్టు టాక్ వినిపిస్తోంది. ఎన్టీఆర్ కోలుకుని మళ్లీ పూర్తి ఫిట్‌నెస్ సాధించిన తర్వాతే.. అంటే సెప్టెంబర్ చివరి వారంలో లేదా అక్టోబర్ ప్రారంభంలో ఈ కొత్త షెడ్యూల్‌ను తిరిగి పట్టాలెక్కించే అవకాశాలున్నాయి.ప్లానింగ్ ప్రకారం ఈ చిత్రాన్ని 2027 జూన్ 11 ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి తీసుకురావడమే లక్ష్యంగా నిర్మాతలు పనిచేస్తున్నారు. షూటింగ్‌కు తాత్కాలిక బ్రేక్ పడినా పోస్ట్ ప్రొడక్షన్, డెడ్‌లైన్లలో ఎలాంటి మార్పు ఉండదని స్పష్టం చేశారు.

ప్రమాద ఘటన తర్వాత సామాజిక మాధ్యమాల్లో #GetWellSoonNTR హ్యాష్‌ట్యాగ్ ట్రెండ్ అవుతోంది. తమ అభిమాన నటుడు త్వరగా కోలుకుని, మరింత శక్తివంతంగా కెమెరా ముందుకు రావాలని అభిమానులు, సినీ ప్రముఖులు ఆకాంక్షిస్తున్నారు



Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com